ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
16
మంగళవారం 29 ఆగస్టు 2017



మా..స్టార్లు





జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా లోకానందరెడ్డి, ధర్మరాజు

కేంద్ర ప్రభుత్వం అవార్డుతోపాటు ఇచ్చే రూ.50 వేలు నేను పనిచేస్తున్న పాఠశాల అభివృద్ధికే ఇచ్చేస్తాను. జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది నాపై బాధ్యతను మరింత పెంచింది.

33 ఏళ్ల ఉపాధ్యాయ జీవితంలో నేను చేసిన సేవకు దక్కిన గౌరవం ఇది. ఈ రోజు నాకు మరిచిపోలేని రోజు. ఈ అవార్డు వచ్చిన ఉత్సాహంతో మరింత కష్టపడి పనిచేసి విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తాను.

■16లో..

దేశంలో జోష్

నంద్యాల గెలుపుతో అంబరాన్నంటిన సంబరం



ఏలూరులో విజయ తాండవం




- కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీలు.. బాణసంచా పేలుళ్లు
- జోరు వర్షంలోనూ సాగిన ప్రదర్శనలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):
నంద్యాలలో తెలుగుదేశం ఘన విజయం.. జిల్లా అంతటా అంబరాన్నితాకిన సంబరాలు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు టీవీలకు అతుక్కుపోయారు. ఆది నుంచి చివరి వరకు తెలుగుదేశం అప్రహత విజయం దిశగా దూసుకుపోతుండగా కార్యకర్తల్లో ఆనందం వెల్లువిరిసింది. ఊరూవాడా తెలుగుదేశం శ్రేణులన్నీ వీధుల్లోకి వచ్చాయి. బైక్ ర్యాలీలు చేశాయి. భారీ ప్రదర్శనలు

కొవ్వూరులో కేక్ కట్ చేస్తున్న మంత్రి జవహర్ / ఏలూరులో మేయర్ నూర్జహాన్, పెదబాబు దంపతుల ఆనందోత్సాహం



అనర్హులెవరు ?



పునరావాస పరిహారంపై జరిగిన గ్రామసభలో భూసేకరణాధికారి షన్మోహన్ (ఫైల్)

- నేడు ఆర్‌అండ్‌ఆర్ జాబితా వెల్లడి
- నిర్వాసితుల్లో టెన్షన్.. టెన్షన్
- కుక్కునూరు, వేలేరుపాడు తహసిల్దార్ కార్యాలయాలకు చేరిన లబ్ధిదారుల జాబితా
- నేడు 24 పంచాయతీ కార్యాలయాలకు ..
- నాలుగు వేల 200కుపైగా అనర్హుల ఏరివేత
- రెండు నెలల ఎదురుచూపులకు నేటితో తెర
- నిర్వాసిత కుటుంబానికి రూ.6.36 లక్షలు, రూ.2.84 లక్షలతో ఇంటి నిర్మాణం

■15లో..

పోలవరం నిర్వాసితులకు కరెంట్ బిల్లుల షాక్

■7లో..



ఆ వ్యర్థాలతో ఎరువులు



నరసాపురంలో ప్లాంట్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అమెరికా నిపుణుల బృందం

- నరసాపురంలో దేశంలోనే తొలి మల వ్యర్థ శుద్ధి పార్కు
- అంచనా వ్యయం రూ.1.25 కోట్లు
- బిల్‌గేట్స్ ఫౌండేషన్ ఆర్థిక సాయంతో నిర్మాణం
- పర్యావరణ పరిరక్షణ కోసం స్వచ్ఛ భారత్ చేపట్టిన ప్రాజెక్టు
- సెప్టెంబర్ 21న ట్రయిల్ రన్.. ప్రారంభానికి సీఎం వచ్చే అవకాశం

■15లో..

మద్యంపై మగువల తెగువ

- ఊరూరా కొనసాగుతున్న ఆందోళనలు
- మహిళల దెబ్బకు మారుతున్న మద్యం షాపులు

■2లో..

లింగపాలెం పీహెచ్‌సీ వైద్యుడు మోజెస్ పరార్

- గాలిస్తున్న పోలీసులు
- నర్సుల వైద్యం.. గర్భిణి మృతి ఘటనలో డీఎంహెచ్‌వోకు చార్జిమెమో..!

■6లో..

నీటి విడుదల

ఉభయ గోదావరి జిల్లాల్లోని మూడు డెల్టాలకు

సోమవారం నాటి వివరాలు..	క్యూసెక్కుల్లో..
పశ్చిమ డెల్టాకు	5000
సెంట్రల్ డెల్టాకు	2300
తూర్పు డెల్టాకు	4100

సముద్రంలోకి విడుదల చేసిన నీరు : లక్షా 48వేల 624 క్యూసెక్కులు

పశ్చిమ డెల్టాలోని ప్రధాన కాల్వలు

	క్యూసెక్కుల్లో..
జీఎన్వీ కెనాల్‌కు	653
నరసాపురం కెనాల్‌కు	1563
ఉండి కెనాల్‌కు	1408
ఏలూరు కెనాల్‌కు	820
అత్తిలి కెనాల్‌కు	239

ప్రాజెక్టు సమాచారం



- నిడదవోలు

8,150 క్యూసెక్కుల విడుదల

పోలవరం : పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి సోమ వారం 8,150క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తం 24 పంపుల ద్వారా నీరు విడుదల చేయాల్సి ఉన్నా సాంకేతిక సమస్య కారణంగా ఒక పంపు నిలిచిపోయింది. దాంతో 23 పంపుల ద్వారా గోదావరి నీటిని కుడికాల్వలోకి ఎత్తిపోస్తున్నారు.



వడ్డిగూడెంలో మద్యం దుకాణం వద్ద మహిళల ఆందోళన(ఫైల్)





ఏలూరులో మద్యం షాపు వద్దంటూ ఆందోళన చేస్తున్న మహిళలు(ఫైల్)

మద్యంపై యుద్ధం..

సారా మహమ్మారికి చిక్కి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం చూసి ఒక మహిళ చలించింది. తన కుటుంబంలో జరిగిన సంఘటన, గ్రామంలో నెల కొన్న సమస్య సారాకు వ్యతిరేకంగా ఉద్యమించేలా చేసింది.. రాష్ట్రాన్ని సంపూర్ణ మద్యపాన నిషేధం దిశగా నడిపింది. ఆ మహిళ చైతన్యం పేదల బతుకల్లో వెలుగును నింపింది. ఆ గ్రామం నెల్లూరు జిల్లాలోని దూబ గుంట.. ఆ మహిళ రోశమ్మ అక్టోబరు 2, 1993 గాంధీ జయంతి రోజున సంపూర్ణ మద్యపాన నిషేధానికి నాంది పలికింది.. ఆ మహిళ చైతన్యం రాష్ట్రాన్ని మద్యపాన నిషేధం దిశగా నడిపిన స్ఫూర్తి పశ్చిమలో ఇంకా కొనసాగుతూనే ఉంది.. ఇటీవల జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్యమాలే దీనికి నిదర్శనంగా నిలుస్తున్నాయి..

20 ఏళ్లుగా ఒకే మాటపై మహిళలు..

వీరవాసరం మండలం వడ్డిగూడెంలో 20 ఏళ్లుగా మద్యం దుకాణం అనేదే ఏర్పాటు చేయలేదు.. ఇటీవల ఆ గ్రామ శివారుల్లో మద్యం దుకాణం ఏర్పా చేయాలని చూస్తే పెద్దఎత్తున మహిళలు ఉద్యమించారు. ఈ సంఘటన జిల్లా అంతటా సంచలనమైంది.. దీనికి కారణం ఊళ్లోని మహిళలంతా కదిలి రావడమే.. అంతగా వడ్డిగూడెంలో మహిళలు అంతగా కలిసికట్టుగా ఉన్నారు. ఎవరైనా మద్యం తాగాలంటే ఊరి బయటే ఆపని కానిచ్చేయాలి.. అంతగా వడ్డిగూడెం ప్రజలు ఆదర్శ జీవనం సాగిస్తున్నారు.. చేపలవేట గ్రామ స్థుల ప్రధాన జీవనాధారం. పాడిపంటలు కూడా ఉన్నాయి... చదువు విలువ తెలియదు.. అక్షరాస్యత లేదు. అయినా మద్యంను గ్రామ సరిహద్దుల్లోకి కూడా రానివ్వకుండా చేశారు. నేడు వడ్డిగూడెం అక్షరాస్యతలో ఈ గ్రామం ముందుంది. ప్రభుత్వ కొలువులు సాధించేలా ఈ గ్రామ మహిళలు యువతకు ఆదర్శంగా నిలిచారు. అన్ని గ్రామాల్లో మహిళలకు వీరు ఆదర్శంగా నిలిచారు..

- వీరవాసరం / భీమవరం / ఏలూరు రూరల్

ఐద్వా సాధించిన విజయాల్లో కొన్ని..

మద్యానికి బానిసై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఆ బానిసత్వాన్ని పోగొట్టాలంటే బెల్టు షాపుల నిర్మూలనతోనే సాధ్యమని నమ్మి..అదే బాటలో పయనించి విజయవంతమయ్యారు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నాయకులు.. జిల్లాలో పలు చోట్ల మద్యం దుకాణాల నిర్మూలనకు పోరాటాలు చేసి విజయం సాధించారు. నరసాపురం 22వ వార్డులో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం ఇళ్ల మధ్యలో లేకుండా చేయాలని పోరాడి సాధించారు. పెరవలి వద్ద కొత్తపల్లిలో, ఇరగవరం మండలం తూర్పువిప్పర్రు దుకాణాలను మార్పు చేయించారు. సిద్ధాంతం వద్ద మద్యం దుకాణం మార్పుకోసం 25రోజుల పాటు పోరాడి సఫలీకృతులయ్యారు. కాకరపర్రులో మద్యం దుకాణం ఏర్పాటును నిరసిస్తూ ఉద్యమించి విజయవంతమ య్యారు. ఆచంట వద్ద, ఏలూరు నగరంలోని హనుమాన్ నగర్ వద్ద, తాడేపలిగూడెం మండలం ఇటుకుల గుంట వద్ద బెల్ట్‌షాపును నిర్మూలించగలిగారు.

- తాడేపల్లిగూడెం రూరల్

డెల్టాలో ఉద్యమానికి కారణం..

డెల్టాలో ముఖ్యంగా ఆకివీడు నుంచి పాలకొల్లు, చించినాడ వరకు 165వ జాతీయ రహదారి ఉంది.. నిబంధనల ప్రకారం జాతీయ రహదారులకు సమీపంలో ఎక్కడా మద్యం షాపు ఏర్పాటు చేయకూడదు.. ఈ నేపథ్యంలో వీటిని గ్రామాల్లోకి తరలించాల్సి వచ్చింది. ఈ కారణంగానే ఉద్యమం మొదలైంది. తొలిసారిగా వడ్డిగూడెంలో సమీపానికి మద్యం దుకాణం రావడంతో ఊరంతా ఏకమై తీవ్ర ఆందోళనకు దిగింది. దీనితో అధికారులు పక్షం రోజుల పాటు యజమానికి గడువిస్తూ షాపులకు సీల్ వేశారు. ఇక భీమవరంలో కూడా ఇలా పలు ప్రాంతాల్లో ఈ దుకాణాలకు వ్యతిరేక ఆందోళనలు సాగాయి. ఐదు రోజుల కిందట గునుపూడిలో పంచారామక్షేత్రం సమీపాన వరుసగా ఏర్పాటు చేసిన దుకాణాలు మూడింటిని తొలగించాలంటూ ఉద్యమం జరిగింది. ఆలయ పవిత్రత కాపాడాలన్న డిమాండ్‌తో అధికారులు దిగి రాక తప్పలేదు. ఏలూరులోనూ పలు ప్రాంతాల్లో ఆందోళనలు మిన్నంటాయి.. ఎక్సైజ్ అధికారులు, కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సైతం స్వయంగా షాపును బుల్డోజర్‌తో పడగొట్టిండని చెప్పడం అనేకసార్లు షాపు యజమాని తిరిగి షాపు పెట్టడం, మహిళలు వ్యతిరేకించడం ఇలా ఆందోళనలు కొనసాగుతున్నాయి.

భీమవరం, వడ్డిగూడెం గ్రామాల్లో స్ఫూర్తిదాయక ఉద్యమాలు..

అలనాటి దూబగుంట రోశమ్మ బాటలో జిల్లా మహిళలు

మద్యం దుకాణాలను గ్రామాలకు దరిచేరనీయకుండా పోరాటాలు..

జనావాసాల్లో పెడితే వ్యతిరేకిస్తాం

జి.విజయలక్ష్మి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు



జనావాసాల్లో మద్యం షాపులు పెడితే వ్యతిరేకిస్తాం. ఇప్పటికే జనావాసాల మధ్య పెట్టిన షాపులను ఎత్తివేయాలంటూ ఆందోళన చేస్తున్నాం. అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకోవడంలేదు. మహిళలు ఆందోళన చేసినప్పుడల్లా ఎక్సైజ్ అధికారులు రావడం, తాత్కాలికంగా మూయించడం చేస్తున్నారు. గ్రామాల్లో ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, మహిళలకు మద్దతుగా వచ్చిన క్రమంగా సైలెంట్ అయిపోయారు. జనావాసాల్లో మద్యం దుకాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోము.

మద్యంపై మా యుద్ధం ఆగదు..

డి.కళ్యాణి, ఐద్వా జిల్లా కార్యదర్శి



మద్యంపై మా యుద్ధం ఆగదు.. ఎక్కడైనా జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయాలని చూస్తూ ఊరుకోము.. మద్యం రక్కసి కాటుకు ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. మద్యానికి బానిసైన భర్తలతో మహిళలు నరక యాతన అనుభవిస్తున్నారు. ఇది ప్రభుత్వాలకు తెలిసినా ఆదాయానికి ఆడపడుచులను మనో వేదనకు గురిచేస్తున్నారు. మద్యం దుకాణాలు లేకుండా నిర్మూలించాలన్నదే మా లక్ష్యం. ఆ దిశగా మా యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది.. మద్యం షాపులు ఏర్పాటు చేసిన వైపు మహిళలు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి.. విద్యార్థులు, దేవాలయాలకు వెళ్లాలంటే మద్యం బాబుల ఆగడాలు మితిమీరుతున్నాయి.. నివాసాల మధ్య అస్తమానం ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి..

కళాశాలకు వెళ్లాలంటేనే ఇబ్బందే..

సైదు ఏసుమణి, బీకాం



కళాశాలకు వెళ్ళే మార్గంలో మద్యం దుకాణం ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నాం. వెళ్ళే సమయంలో షాపు తీయకపోయినా తాగేవారికి కొదవలేదు. కాలేజీ నుంచి తిరిగి రావాలంటే ఎవరో ఒకరి సాయం అవసరమవుతోంది. ఈ కారణంతోనే మద్యం దుకాణం తొలగించాలని ఉద్యమంలో పాల్గొన్నాను.

కుటుంబాలలో చిచ్చు పెడుతున్నారు..

జి.వీర్లవెంకమ్మ, గృహిణి, వడ్డిగూడెం



గ్రామానికి దూరంగా ఉండాల్సిన మద్యం దుకాణం ఊరికి సమీపంలో ఏర్పాటు చేయడం వల్లే సమస్య వస్తోంది. మద్యం మత్తులో మహిళలను చాలామంది హింసకు గురిచేస్తున్నారు. మద్యానికి బానిసలై చాలా మంది తమ కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు.. కలహాలు ఏర్పడుతున్నాయి. అందుకే వీటిపై పోరాడుతున్నాం..

తీవ్రస్థాయిలో ప్రతిఘటించాం..

నేపాళ రూతమ్మ, వడ్డిగూడెం



20ఏళ్ల కిందట ఊరులోకి రాకుండా కట్టడిచేసినా మద్యం మహమ్మారిని తిరిగి గ్రామంలోకి తీసుకొచ్చేలా పలువురు ప్రయత్నిస్తున్నారు. మద్యం వల్ల ఊరంతా ఇబ్బంది పడుతుంది. ఈ దారివెంట వెళ్లే వారికి రక్షణ లేకుండా పోతోంది.. చూస్తూ ఊరుకుంటే మరోసారి ఊరి లోనే షాపు పెడతారు. అందుకే షాపును అడ్డుకున్నాం.

బడికెళ్లే పిల్లలకు చాలా ఇబ్బంది..

నేపాళ గంగమ్మ, వడ్డిగూడెం



20 ఏళ్లపాటు మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా వడ్డిగూడెంలో కట్టడి చేశాం. నిబంధనల పేరుతో ఊరికి దగ్గరగా ఏర్పాటు చేసిన షాపు వల్ల కట్డడి, కట్టుబాట్లు దెబ్బ తినే పరిస్థితి వచ్చింది. బడికివెళ్ళే పిల్లల నుంచి పనికి వెళ్ళే ఆడవారి వరకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. దీనితో మొత్తం షాపునే ఇక్కడి నుంచి మార్చమంటున్నాం.

మద్యం షాపులపై పోరాటం ఆగదు..

సి.హెచ్.రాజ్యలక్ష్మి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు



జనావాసాల మధ్య మహిళలకు ఇబ్బందికరంగా మద్యం దుకాణాలు ఎక్కడ ఏర్పాటు చేయాలని చూస్తే మా పోరాటం ఆగదు.. ఇప్పటికే అనేక చోట్ల ఆందోళనలు చేపట్టి షాపులు మూయించివేసినా షరామామూలుగా తిరిగి తెరుస్తున్నారు. ఊరికి దూరంగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలి. జనావాసాల మధ్య ఏర్పాటు చేస్తే కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తాగుబోతులు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. ఏలూరు హనుమాన్‌నగర్‌లో షాపు యజమానులు కొందరు తమపై కొందరిని ఉసిగొల్పుతున్నారు. పోలీసులు కూడా అడ్డుకోవడంలేదు. పోలీసులు ఉండగానే గొడవలు జరుగుతున్నాయి. షాపు యజమానులపై చర్యలు తీసుకోవడం లేదు.

ఆఫీస్ సబార్డినేట్లకు
ఉద్యోగోన్నతి కల్పించాలి
నాలుగో తరగతి ఉద్యోగుల డిమాండ్

ఏలూరు రూరల్: విద్యార్హత కలిగిన ఆఫీసు సబార్డినేటర్లకు జూనియర్ అసిస్టెంట్లుగా వెంటనే పదోన్నతి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ విద్యాసంక్షేమ మౌలిక సదుపాయ అభివృద్ధి సంస్థ రాష్ట్ర నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు శాఖమూడి సుబ్బారావు, కె.వెంకట్రావు కోరారు. సంఘ సమావేశం సోమవారం ఏలూరులో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్ఎంఆర్లకు టైమ్ స్కేలు, పెండింగ్లో ఉన్నజీతాలు ఇవ్వాలన్నారు. వారిని పర్మినెంట్ చేయాలన్నారు. రిటైర్ అయిన ఉద్యోగికి రిటైర్అయిన రోజునే రావాల్సిన అన్ని బెనిఫిట్లు ఇవ్వాలన్నారు. ఉద్యోగులు అకాల మరణం పొందితే వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఆఫీసు సబార్డినేటర్లకు స్పెషల్ఇంక్రిమెంట్లు తక్షణమే మంజూరు చేయాలన్నారు. నాల్గవ తరగతి ఉద్యోగులకు మెడికల్ లీవ్, ఎరండ్లీవ్ నెల రోజులైతే ఇఇ, మూడు నెలలోపు ఎస్ఇ, మూడు నెలలు దాటితే ఎండి అనుమతి జరగకపోవడం వలన కాల పరిమితితో నిమిత్తం లేకుండా ఎస్ఇ పరిధిలోనే సెలవులకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.రత్నరాజు, డి.రామచంద్రరావు, వెంకట శివయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కొత్త పోస్టుల్లో పాతవారినే తీసుకోవాలి

ఏలూరు టూటౌన్: మునిసిపాలిటీలలో ఖాళీ పోస్టుల భర్తీలో పాతవారికి అవకాశం కల్పించాలని ఏపీ మునిసిపల్వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని 110 మునిసిపాలిటీలలో 852 పోస్టుల భర్తీకి ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. అవుట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పోస్టులు భర్తీ చేస్తున్నట్టు తెలిపిందన్నారు. ఇప్పటికే 40 వేల మంది కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. వీరిలో డిగ్రీలు, పీజీలు చదివినవారు వేలాది మంది ఉన్నారన్నారు. గత 15, 20 ఏళ్లుగా మునిసిపాలిటీల్లో కాం ట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారినే కొత్త పోస్టుల్లోకి పర్మినెంట్గా తీసుకోవాలన్నారు. పాతవారిని పర్మినెంట్ చేసి న తరువాతే కొత్త నియామకాలు చేపట్టాలన్నారు.

రేపు వైద్యనిపుణుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఏలూరు అర్బన్: జిల్లాలోని ఐటీడీఏ ఏరియాలో ఏడాదిపాటు కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేసేందుకు అర్హతలుగల గైనకాలజిస్టు, ఎనస్తీషియన్ పోస్టులు భర్తీ చేయనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఏలూరు జిల్లా వైద్యాశాఖాధికారి కార్యాలయంలో నిర్వహించనున్న వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని డాక్టర్ కె.కోటేశ్వరి తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు బయోడేటా, అర్హతా సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. బుట్టాయిగూడెం, పోలవరంలలోని సామాజిక ఆరోగ్యకేంద్రాల్లో ఉద్యోగ విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.


మీకోసంలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ భాస్కర్

విధి నిర్వహణలో అలసత్వం వద్దు : కలెక్టర్

ఏలూరు అర్బన్: విధి నిర్వహణలో జిల్లా వైద్యాధికారి, ఇమ్యునైజేషన్ అధికారి అలసత్వం వహిస్తున్నారని కలెక్టర్ కె.భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్లో జిల్లా టాస్క్ఫోర్స్ సమావేశం సోమవారం జరిగింది. పొంగు, తట్టు వ్యాధి నిరోధక టీకాలు జిల్లాలో నూరు శాతం వేయించాలని వైద్యాధికారి, డీఐవోలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో డిఫ్తీరియా లేదా తట్టు టీకాతో ఏ బాలుడైనా చనిపోతే బాధ్యత తీసుకుంటారా అని కలెక్టర్ ప్రశ్నించారు. అన్ని ప్రభుత్వశాఖలు, ప్రైవేటు ఆసుపత్రులను సమన్వయం చేసుకుని సెప్టెంబరు 8 లోగా పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఆదేశించారు. ఎక్కడైనా టీకాలు వేయలేదని తన దృష్టికి వస్తే వైద్యాధికారులు, సంబంధితశాఖ అధికారులపైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. జిల్లాలో పాఠశాలల సంఖ్య డీఈవో ఆర్వీఎస్ గంగాభవాని చెప్పలేకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులకు వ్యాక్సిన్ వేసి సంబంధిత హాస్టల్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమశాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో జేసీ పి. కోటేశ్వరరావు, అదనపు జేసీ ఎంహెచ్.షరీఫ్, డీఆర్వో కె. హైమావతి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా దాటి వెళ్లొద్దు

జిల్లాలోని ప్రతీశాఖాధిపతి సాధారణ సెలవులు, ప్రభుత్వ సెలవుదినాల్లో తన అనుమతి తీసుకుని జిల్లా దాటి వెళ్ళాలని కలెక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. జిల్లా అధికారులతో సోమవారం కలెక్టరేట్లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కొందరు అధికారులు పనిచేసే ప్రాంతంలో నివాసం ఉండకుండా విజయవాడ, తదితర ప్రాంతాల నుంచి వస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. జిల్లాలో ఏదైనా అనుకోని ప్రమాద సంఘటన జరిగితే సంబంధితశాఖాధికారులు అందుబాటులో లేకుంటే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సెలవులు ఇ-ఆఫీస్లో పెట్టి తన అనుమతి లేకుండా జిల్లా దాటి వెళ్లకూడదని, ఇకమీదట ఏ అధికారి అయినా అలా వెళ్తే వారిపై చట్టపరంగా చర్యలు చేపడతానని హెచ్చరించారు.

అంగన్వాడీ కేంద్రాలు మెరుగుకావాలి

ఏలూరు టూటౌన్: జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు సక్రమంగా నిర్వహించేందుకు స్త్రీ, శిశు సంక్షేమ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్లో సోమవారం స్త్రీశిశు సంక్షేమశాఖ సీడీపీవోలతో సమావేశం నిర్వహించారు. సూపర్వైజర్లు, సీడీపీవోలు, ఏసీడీపీవోలు, అంగన్వాడీ కార్యకర్తలు వారు పనిచేసేచోటే నివాసం ఉండి అంగన్వాడీ కేంద్రాల పనితీరును సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణులు ప్రసవ సమయంలో హైరిస్క్ కేసులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చే పట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతీనెలాఖరునాటికి ఖాళీ అయిన అంగన్వాడీ హెల్పర్లు, వర్కర్ల పోస్టుల్లో వేరొకరిని వెంటనే నియమించుకోవాలని కలెక్టర్ భా స్కర్ ఆదేశించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ విద్యావతి, ఏపీడీ విజయకుమారి, సీడీపీవోలు పాల్గొన్నారు.

ఎంపీడీవోలపై కలెక్టర్ ఆగ్రహం

ఏలూరు ఫైర్స్టేషన్: బహిరంగ మల విసర్జన లేని జిల్లాగా గుర్తించేందుకు ప్రతీ గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించాలని ఎంపీడీవోలను ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు నివేదిక సమర్పించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో వీడియోకాన్ఫరెన్స్లో కలెక్టర్ సమీక్షించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి స్థాయిలో నిర్మాణాలు చేపట్టిన గ్రామాల్లో ఇంటింటికీ వెళ్ళి సర్వే నిర్వహించి వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగిస్తున్నదీ, లేనిదీ నివేదిక సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకూ 98.9 శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, పల్స్ సర్వే ద్వారా జిల్లాలో 8.1 లక్షల కుటుంబాలు ఉండగా పది లక్షలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నట్టు నివేదిక ఇచ్చారన్నారు. దీనివలన పది లక్షలకుపైగా నివేదిక రికార్డు అయ్యిందని, కచ్చితమైన నివేదికను త్వరితగతిన సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎం హెచ్.షరీఫ్, ఆర్డబ్ల్యుఎస్ పీడీ అమరేశ్వరరావు, డ్వామా పీడీ ముళ్ళపూడి వెంకటరమణ, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో సత్యనారాయణ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాలి

ఏలూరు రూరల్: ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులదేనని కలెక్టర్ కె.భాస్కర్ అన్నారు. కలెక్టరేట్లో సోమవారం మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి విజ్ఞప్తులను తీసుకుని వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. పెనుమంట్ర మండలం పొలమూరు గ్రామానికి చెందిన పితాని సత్యనారాయణ పొలమూరు-మాముదూరు మధ్యలోని తమ పొలం వద్ద ఆర్అండ్బీ స్థలాన్ని ఆక్రమించి పాత ఇనుము సామాన్లు నిల్వచేసే గోడౌన్ను నిర్మించారని, పొలాలకు వెళ్ళే రైతులు అసౌకర్యానికి గురవుతున్నారని ఫిర్యాదు చేశారు. ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన కర్రి సత్యనారాయణరెడ్డి, గ్రామస్తులు కాకరపర్రు-పేకేరు మధ్య 50 ఎకరాలు పొలాలకు నీరు అందకుండా బోదెలు ఆక్రమించి భవనాలు నిర్మిస్తున్నారని, దీంతో తమ పొలాలకు సాగునీరు అందక బీడువారుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నల్లజర్ల మండలం పోతవరం గ్రామస్తులు సీతమ్మ ఆవచెరువుకు గండిపడి దిగువ చేలు ముంపు బారిన పడుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. జేసీ పి.కోటేశ్వరరావు, అదనపు జేసీ షరీఫ్, డీఆర్వో కట్టా హైమావతి, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసులు, ట్రాన్స్కో ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఎస్ఈ ఆన్లైన్ దరఖాస్తు

ఏలూరు అర్బన్: నవంబరు 5న జరగనున్న నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్టిఎస్ఇ-ఫస్ట్ లెవెల్)కు జిల్లాలో పదో తరగతి విద్యార్థుల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఆర్వీఎస్ గంగాభవాని తెలిపారు. గుర్తింపు పొందిన అన్ని విద్యాసంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈల నుంచి గుర్తింపు పొందిన విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని వివరించారు. పరీక్ష రుసుం రూ.200 చలానా చెల్లించాల్సి ఉంటుందన్నారు. www.bseap.org వెబ్సైట్ నుంచి వివరాలు పొందవచ్చన్నారు. ఆన్లైన్ దరఖాస్తులను సెప్టెంబరు 18వ తేదీలోగా చేసుకోవాలని కోరారు.

మిలీనియం మార్చ్ విజయవంతం చేయండి

ఏలూరు అర్బన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దుచేసి పాత పద్ధతిలోనే పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సెప్టెంబరు 1న మిలీనియం మార్చ్ నిర్వహించనున్నారు. విజయవాడలో జరిగే నిరసన కార్యక్రమంలో జిల్లా నుంచి అధిక సంఖ్యలో టీచర్లు పాల్గొనాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్ పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానం వల్ల ఫ్యామిలి పెన్షన్, పదవీవిరమణ అనంతరం పెన్షన్ లేకపోవడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు వీధిన పడతారని ఆరోపించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మొక్కలు నాటిన జనసేన

ఏలూరు రూరల్: ప్రకృతిని ప్రతీ ఒక్కరూ కాపాడుకోవాలని జనసేన సేవాదళ్ నాయకులు కొప్పిశెట్టి వీరబాబు అన్నారు. సెప్టెంబర్ 2న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సేవాదళ్ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. పత్తేబాదలోని నిశ్చింత నిరాశ్రయుల వసతిగృహం ఆవరణలో, మినీ బైపాస్, స్టేడియం, ఏలూరు రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో సోమవారం 200 మొక్కలు నాటారు. వారోత్సవాలు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు నారా శేషు, జిల్లా హరికృష్ణ, శానం శ్రీరామకృష్ణ, సాగర్‌బాబు, దేవేంద్రనాయుడు, సింహాద్రి బాలు, మత్తేబాబీ, దేవిప్రసాద్, నిర్మల జ్యోతికుమార్, కట్టా ఆది పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపులో కాసుల కక్కుర్తి

◆ శనివారపుపేటలో రోడ్డు విస్తరణ, డ్రెయినేజ పనులు ◆ ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల తీరుపై ఆగ్రహం


తొలగింపులో వివక్షను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న స్థానికులు

ఏలూరు రూరల్: శనివారపుపేటలో ఆర్‌అండ్‌బి రహదారి నిర్మాణానికి, అండర్ గ్రౌండ్ డ్రెయిన్ నిర్మాణానికి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణల తొలగింపు ఆర్‌అండ్‌బి, విద్యుత్ ఉద్యోగులకు కాసులు కురిపిస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సెయింట్ ఆన్స్ కళాశాల నుంచి శనివారపుపేట మార్కెట్ స్ట్రీట్ వరకు రహదారి విస్తరణకు గత ఏడాది శ్రీకారం చుట్టారు. రోడ్డుకు ఇరువైపులా 30-30 అడుగులు చొప్పున నివాసాలు, షాపులు తొలగించారు. ఆర్‌అండ్‌బి అధికారులు కొన్నిచోట్ల తక్కువ అడుగులు కొడుతున్నారని, మరోపక్క ఎక్కువగా తొలగిస్తున్నారంటూ స్థానికులు ఆందోళన చేపట్టారు. ఈ విషయం ఎమ్మెల్యే బడేటి బుజ్జి దృష్టికి స్థానిక నాయకులు తీసుకువెళ్లారు. దీంతో ఆయన వివక్ష లేకుండా తొలగింపు కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. తాజాగా శనివారపుపేట నుంచి సెయింట్ ఆన్స్ కళాశాల వరకు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాన్ని ప్రారంభించారు. దీనికి కూడా రోడ్డుకిరువైపులా స్థలం కావాల్సి ఉండడంతో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ప్రతీ ఇంటికి ఆర్‌అండ్‌బి అధికారులు మార్కింగ్ వేసి ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగింపు చేపట్టారు. ఒకవైపు 40 అడుగులు, మరోవైపు 30 అడుగులు తీయించడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కింగ్ పెట్టి ఉన్న కొన్ని ఇళ్లను ఆర్‌అండ్‌బి అధికారులు సొమ్ములు తీసుకుని కొట్టకుండా వదిలివేశారని ఆరోపిస్తున్నారు. మార్కింగ్ వేసిన ఇంటిపక్కన సైతం 40 అడుగులు తొలగించారని, మార్కింగ్ వేసిన ఇళ్లను ఎందుకు వదిలివేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. కొందరు ఆర్‌అండ్‌బి అధికారులకు డబ్బు ఆశ చూపిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ అధికారులు సైతం ఇష్టానుసారం విద్యుత్ స్తంభాలు పాతుతున్నారని, మార్కింగ్ వేసిన ఇళ్లను వదిలివేసి ముందుకు వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నారు.

తొలగింపును అడ్డుకున్న స్థానికులు

తివాచీ సెంటర్‌లో గత ఏడాది రోడ్డుకు ఇరువైపులా 30-30 మొత్తం 60 అడుగులు ఆక్రమణలను తొలగించగా సోమవారం సాయంత్రం మరోసారి ఆర్‌అండ్‌బి అధికారులు మరో ఆరు అడుగులు తొలగించాల్సి ఉందని ఎక్స్‌కవేటర్ సాయంతో కూల్చివేతకు సిద్ధపడ్డారు. అక్కడున్న వ్యాపారులు, స్థానికులు కూల్చివేతను అడ్డుకున్నారు. తాము కూల్చివేతకు వ్యతిరేకం కాదని, సమానంగా తొలగించాల్సి ఉండగా ఎడమవైపు వదిలివేసి కుడివైపు ఎక్కువగా ఆరు అడుగులు కొలతలు కొలవడంపై మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యే బడేటి బుజ్జి సైతం రోడ్డుకు ఇరువైపులా సమానంగా తొలగించాలని చెప్పినా ఆర్ అండ్‌బి అధికారులు పట్టించుకోకుండా మరోసారి తొలగింపు కార్యక్రమం చేపట్టడం సరికాదంటూ తొలగింపును అడ్డుకున్నారు. దీంతో కొంత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

పబ్లిక్ సర్వెంట్



దూడలకు నట్టల నివారణ మందు వేయాలి

సత్యగోవింద్, డీడీ, పశుసంవర్ధక శాఖ

దూడలకు 7, 28, 60, 90, 120 రోజుల వయస్సులో, తదుపరి ప్రతీ మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు తాగించాలి. ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో గాలికుంటువ్యాధి, దొమ్మవ్యాధి నిరోధక టీకాలు వేస్తాం. వర్షాకాలంలో గొంతువాపు వ్యాధి, జబ్బవాపు వ్యాధి, వచ్చే అవకాశాలున్నాయి. వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నాం. అన్ని వెటర్నరీ క్లినిక్‌ల్లో సిబ్బంది టీకాలు వేస్తారు. వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలి. లేనిపక్షంలో పశువులు మృత్యువాత పడే అవకాశం ఉంది. అవసరమైతే సిబ్బంది వచ్చి వైద్యం చేస్తారు.

● ఏలూరు టూ టౌన్

నిత్యావసరాల విక్రయ దుకాణాలు తనిఖీ చేస్తాం : ఆర్డీవో


మీ-కోసంలో వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో చక్రధరరావు

ఏలూరు రూరల్: నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు అందించే దిశగా ఆయా దుకాణాలన ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తానని ఆర్డీవో చక్రధరరావు అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ-కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులను ఆయన స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి డివిజన్‌లోని పలు మండలాల్లో ఆహార సలహా కమిటీ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రతీనెలా క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ముఖ్యంగా ఉల్లిపాయలు, కూరగాయలు బహిరంగ మార్కెట్‌లో తరచూ ధరలు హెచ్చుతగ్గులు ఉంటున్నాయని, కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దీనిని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వంట గ్యాస్ డెలివరీ విషయంలో రవాణా చార్జీలు అధికంగా వసూలన్నాయని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. చిరు వ్యాపారులు ఆహార పదార్థాల్లో కల్తీ నూనె వినియోగిస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారన్నారు. సినిమా థియేటర్లలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను మరుసటి రోజు విక్రయిస్తున్నారని అనేక ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. వీటన్నింటిపై ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తామని చెప్పారు.

నగరంలో భారీ వర్షం

ఏలూరు రూరల్: నగరంలో సోమవారం రాత్రి ఉరుములతో కూడిన భారీ వర్షం ముంచెత్తింది. ఒక్కసారిగా వాతావరణం మారి భారీ వర్షం కురిసింది. గడచిన 24 గంటలుగా ఎడతెరపి లేకుండా వర్షం పడుతూనే ఉంది. ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములతో కూడిన జల్లులు పడి భారీ వర్షం కురిసింది. ఏకధాటిగా వర్షం కురుస్తూనే ఉంది. అకస్మాత్తుగా భారీ వర్షానికి జన జీవనం పూర్తిగా స్తంభించింది. పాదచారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డ్రెయిన్‌లో మురుగు, వర్షం నీరు కలిసి రోడ్లపై ప్రవహించింది. రహదారులన్నీ కాల్వల్లా తలపించాయి.

మునిసిపల్ స్థలం ఆక్రమణ

ఏలూరు రూరల్: రాణినగర్‌లో మునిసిపల్ స్థలం ఆక్రమణకు గురవుతుందని, మునిసిపాలిటీ స్వాధీనం చేసుకుని కమ్యూనిటీ హాలు, ప్రైమరీ స్కూలు, డ్రెయినేజీ, చుట్టూ ప్రహరీగోడ కట్టాలని నగర ప్రజల సంక్షేమ సంఘం కార్యదర్శి మావూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం సమస్యలపై పర్యటనలతో భాగంగా రాణినగర్ ప్రజలు ఖాళీగా ఉన్న మునిసిపల్ స్థలం గురించి వివరించారని ఆయన చెప్పారు. అధికారులు స్పందించి ఖాళీ స్థలం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలి

ఏలూరు టూటౌన్: విద్యుత్ శాఖలో కాంట్రాక్టు కార్మికులకు క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.రాజారామ్మోహన్‌రాయ్ డిమాండ్ చేశారు. జిల్లా విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద కాంట్రాక్టు కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. రాయ్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కిషోర్, పి.సత్యనారాయణ, ఓ.శ్రీనివాసరావు, పెద్దిరాజు, ఆదినారాయణ, నారాయణస్వామి పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలని ధర్నా


కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న మాదేపల్లి కాలనీవాసులు

ఏలూరు రూరల్: మాదేపల్లి కాలనీలో రోడ్లు, డ్రెయిన్లు, మంచినీరు తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద స్థానికులు ధర్నా నిర్వహించారు. కాలనీ ఏర్పడి ఆరేళ్లు కావస్తున్నా ఇంతవరకు మౌలిక వసతులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికే రోడ్డు నీటితో నిండిపోయి ఇంటిలో నుంచి అడుగు బయటకు పెట్టడానికి వీలులేకుండా పోయిందని వాపోయారు. మంచినీటి వసతి లేకపోవడం వలన కిలోమీటరు దూరం వెళ్లి తాగునీరు కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. పిల్లల చదువుకు పాఠశాలగాని, శవాలు దహనం చేయడానికి శ్మశానం కూడా లేదన్నారు. సమస్యల పరిష్కారానికై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జి.రమణమూర్తి, సీహెచ్.చలమేశ్వరరావు, కె.శ్రీను, తెలగా శ్రీనివాస్, కె.శంకర్, ముచ్చెర్ల పద్మ, టి.వెంకటరమణ, వాసాది బేబి, జాలమ్మ, సుబ్బారావు, నూకరత్నం పాల్గొన్నారు.

1న మిలీనియం మార్చ్

ఏలూరు రూరల్: విజయవాడలో సెప్టెంబర్ 1న తలపెట్టిన చలో మిలీనియం మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. పీఆర్‌టీయూ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకటేశ్వరరావు, కేవీ.సుబ్బారావు మాట్లాడుతూ సీపీఎస్ అంతానికి శాశ్వత పరిష్కారం దిశగా జరుగుతున్న పోరాటంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంఘీభావం తెలియచేశారు. అసోసియేట్ అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు, నెరుసు రాంబాబు, ఎ.వి.కాంతారావు, మండల అధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ, ఎస్.శ్రీనివాస్, నాగేంద్రసింగ్ పాల్గొన్నారు.

నాలుగో రోజు వినాయక ఉత్సవాలు

ఏలూరు రూరల్: నగరంలో వినాయకచవితి ఉత్సవాలు నాలుగో రోజు వైభవంగా నిర్వహించారు. పవరుపేటలోని విఘ్నేశ్వరాలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. పెద్ద పోస్టాఫీసు వద్ద కుండీ సెంటర్‌లో 24 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహంకు విశేష పూజలు నిర్వహించారు. తూర్పువీధి, పేరయ్య కోనేరు, చేపల మార్కెట్, ఏటిగట్టు సెంటర్, రామచంద్రరావుపేటలో స్వామికి అభిషేకాలు, లక్ష్మీగణపతి పూజ తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పవరుపేట, రామచంద్రరావుపేట, వన్‌టౌన్ ప్రాంతాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని శనివారపుపేట శ్రీరామ్‌నగర్ ఏడవ లైను వద్ద గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గణపతిని వివిధ కూరగాయలతో శాకాంబరిగా అలంకరించి పూజలు నిర్వహించారు. శాంతినగర్‌లోని లక్ష్మీగణపతి స్వామివారి దేవస్థానంలో స్వామికి గరికతో, మారేడు, కాకడ మల్లెలతో విశేష అర్చనలు నిర్వహించారు. సత్రంపాడులోని లక్ష్మీగణపతి స్వామి కోవెలలో ఉదయం విశేష పూజలు, జ్యోతిర్లింగార్చన, పుష్పార్చన నిర్వహించారు.

సంస్కృతిని కాపాడాలి

ఏలూరు ఫైర్‌స్టేషన్: యువత దేశ సంస్కృతిని, ధర్మాన్ని కాపాడాలని స్వామి వివేకానంద ప్రజా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కోలా భాస్కరరావు అన్నారు. కొత్తపేట సబ్బవరపు వీధిలో గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకునికి వీహెచ్‌పీ నాయకులు పూజలు చేశారు. వీహెచ్‌పీ ప్రాంతీయ ప్రముఖ్ సీతారాజు చక్రధర్, జిల్లా కార్యదర్శి వీబీఎస్ఎస్.శాస్త్రి, ఎం.రవి, బి.లీలాసాయి, హేమంత్, కోలా రామకృష్ణకుమారి పాల్గొన్నారు.


శాకాంబరి అలంకారంలో గణపతి, ఆకట్టుకుంటున్న విగ్రహాలు





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
సోమవారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	40-00
వంగ	24-00
బెండ	18-00
మిర్చి	22-00
కాకర	14-00
బీర	18-00
క్యాబేజి	20-00
క్యారెట్	36-00
దొండ	24-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	21-00
దోస	16-00
ఆనప	12-00
పొట్లకాయ	10-00
అరటి	4-00
చిక్కుడు	30-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	32-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	32-00
కీరదోస	24-00
ఫ్రెంచ్‌బీన్స్	72-00
రైస్	32-00
కందిపప్పు	70-00
మినపప్పు	74-00
పెసరపప్పు	76-00
చింతపండు	110-00
ఆయిల్	62-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ	: 99854 01668
ఏలూరు అర్బన్	: 9848220735
ఏలూరు క్రైం	: 9848238482
ఏలూరు రూరల్	: 9441556656
ఏలూరు టూటౌన్	: 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	అన్ బెల్
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	అర్జున్‌రెడ్డి
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	అర్జున్‌రెడ్డి
క్రాంతి	వివిపి - 2



టీడీపీ విజయోత్సవంలో డప్పు వాయిస్తున్న పెదబాబు



జగన్‌బాబా పేరుతో టీడీపీ నేతల ప్లకార్డుల ప్రదర్శన



సింగపూర్‌లో టీడీపీ ఫోరం సంబరాలు

నంద్యాల ఉప ఎన్నికలో విజయంపై

టీడీపీ సంబరం

ఏలూరు రూరల్: అభివృద్ధికి, సంక్షేమానికి నంద్యాల ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని నగర మేయర్ షేక్ నూర్జహాన్, పలువురు పార్టీ నేతలు పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలు, శ్రేణులు సీఎం జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. బాణసంచా కాల్చి ఆనందోత్సాహాలను పంచుకున్నారు. నంద్యాల ఉప ఎన్నిక విజయంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. పార్టీ నేతలు, కార్యకర్తలు నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. మేయర్ నూర్జహాన్‌తోపాటు కార్పొరేటర్లు, కార్యకర్తలు నృత్యాలు చేశారు. మేయర్ నూర్జహాన్, కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు, పలువురు నేతలు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరించారన్నారు. నంద్యాల విజయం అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఈ ఫలితం రాబోయే ఎన్నికలకు నిదర్శనమన్నారు. చంద్రబాబు పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ఆయన కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. జగన్ వాడిన భాష, రోజా వంటి నేతలను చూస్తే వైసీపీ సంస్కృతి తెలుస్తుందన్నారు. మూడేళ్ల తెలుగుదేశం పాలనపై నమ్మకంతోనే నంద్యాల ప్రజలు పట్టంకట్టారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. జగన్ ఇంటింటికి తిరిగినా ప్రజలు తిరస్కరించారని, జగన్ ఇప్పటికైనా తన ధోరణిని మార్చుకోవాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఒక్క సీటు కూడా గెలవదన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణాలపై ప్రజలు పెట్టుకున్న ఆశలకు ఈ తీర్పు బలాన్ని చేకూర్చిందన్నారు.

జగన్ బాబా బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడి భావితరాన్ని రక్షించాలంటూ పార్టీ కార్యకర్తలు ప్లకార్డుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ విప్ గూడవల్లి శ్రీనివాస్, పార్టీ నగర అధ్యక్షుడు కొల్లేపల్లి రాజు, పలువురు కార్పొరేటర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ లింగిశెట్టి శశికుమార్, వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, తెలుగు యువత అధ్యక్షుడు జిల్లా మాగంటి రాంజీ, ఎస్‌వి.రంగారావు, దాసరి ఆంజనేయులు, అశేష సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సింగపూర్‌లో టీడీపీ ఫోరం..

నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడం పట్ల సింగపూర్‌లో టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. కేక్‌కట్‌చేసి పంపిణీ చేశారు. నంద్యాల ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వర్కింగ్ అధ్యక్షులు నాగ్ నంబూరి, సెక్రటరీ సతీష్ పారేపల్లి, సింగపూర్ టీడీపీ ఫోరం కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల పరిరక్షణకు విద్యార్థుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ఏలూరు అర్బన్: ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల పరిరక్షణకు సోమవారం సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ మాట్లాడుతూ అత్యాచారం, హత్య కేసుల్లో వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు, డేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్‌సింగ్‌ను కోర్టు దోషిగా తేల్చిన నేపథ్యంలో జరిగిన అల్లర్లు, హింసాయుత సంఘటనల వల్ల ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు తీరని నష్టం జరిగిందన్నారు. సమస్యకు పరిష్కారం హింసాయుత సంఘటనలు కాదని, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవడం సమాజానికి మంచిదన్నారు. ఎంతటివారికైనా నేరం చేస్తే శిక్ష తప్పదని, చట్టానికి అందరూ లోబడాల్సిందేనని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే ఈ ర్యాలీ నిర్వహించినట్లు వివరించారు. సేవ్ పబ్లిక్ ప్రోపర్టీ-సేవ్ ఇండియన్ ఎకానమి అంటూ ర్యాలీలో విద్యార్థులు నినాదాలు చేశారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ ఎన్.దీపక్‌రెడ్డి, డైరెక్టర్ ఎన్‌వి రాఘవరెడ్డి, కోఆర్డినేటర్ బిఇవిఎల్ నాయుడు, ఏవో ఆర్‌వివి రాజా, తదితరులు పాల్గొన్నారు.

'శక్తివంతమైన భారతదేశం'

శక్తివంతమైన భారతదేశం అనే అంశంపై శాంతినగర్ శ్రీచైతన్య టెక్నోస్కూలు విద్యార్థులు సోమవారం ప్లకార్డులు చేబూని నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. విదేశీ వస్తువులను బహిష్కరించి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని నినాదాలు చేశారు. ప్రతిభ ఉన్న యువత స్వదేశాన్ని వదిలి విదేశాలకు వెళ్ళడాన్ని వ్యతిరేకిస్తూ మత్తు పదార్థాలను విడనాడాలని, ధుమపానం చేయకూడదని, రసాయన ఎరువులకు బదులుగా సేంద్రీయ ఎరువులు వాడాలని, విదేశీ శీతల పానీయాలను వాడరాదని నినాదాలు చేశారు. క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా అంటూ ఫైర్‌స్టేషన్ మీదుగా కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ కార్యాలయానికి చేరుకుని పీడీ కె.శ్రీనివాసులకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ మాధవ్, అకడమిక్ డీన్ సీహెచ్ ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

'ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం'

ఏలూరు ఫైర్‌స్టేషన్: ప్రజా ఉద్యమాలపై తెలుగుదేశం ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూనే ఉందని సీపీఎం జిల్లా సెక్రటేరియేట్ సభ్యుడు కె.రాజారామ్మోహన్‌రాయ్ విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో సోమవారం అమరవీరుల వర్ధంతి సభ జరిగింది. 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో విద్యుత్‌రంగాన్ని ప్రైవేటీకరించిందన్నారు. విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగాయన్నారు. చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఆనాడు వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద పెట్టున సుదీర్ఘ పోరాటం నిర్వహించారన్నారు. అదే సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో ఉద్యమ కారులపై చంద్రబాబు ప్రభుత్వం పోలీసు కాల్పులు జరిపించారన్నారు. వందలాది మంది గాయపడగా ముగ్గురు మృతి చెందారన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో చంద్రబాబు నేను మారానంటూ అధికారాన్ని చేపట్టినా పాత విధానాలు మారలేదని విమర్శించారు. మూడేళ్లుగా తుందుర్రులో మెగా ఫుడ్ పార్కుకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిని ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థల పరిరక్షణకై అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని నగర కన్వీనర్ గుడిపాటి నరసింహారావు అన్నారు. సోమయ్య, శ్రీనివాస్, సాయిబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

దంత సంరక్షణపై అవగాహన

ఏలూరు అర్బన్: దంత సంరక్షణ-సమస్యలు- నివారణ చర్యలు అనే అంశంపై సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ వై.అఖిలాదేవి మాట్లాడుతూ ఆహారంలోని రసాయనాల ప్రభావం దంతాలపై ఉంటుందని, తగినంత కాల్షియం లేకపోవడం వల్ల దంత సమస్యలు ఎదురవుతాయన్నారు. దంతాలు ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సిస్టర్ సునీలారాణి, కెమిస్ట్రీ హెచ్‌వోడి డాక్టర్ జి.జ్యోతి పాల్గొన్నారు.

5న ఉత్తమ టీచర్లకు సన్మానం

ఏలూరు అర్బన్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశేష సేవలు అందించిన టీచర్లకు సెప్టెంబరు 5న వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనుంది. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నాని, కోటగిరి శ్రీధర్, డి.నవీన్‌బాబు, ఘంటా మురళీ, వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జాలిరెడ్డి, ఓబులపతి, తదితరులు హాజరవుతారని సంఘ జిల్లా నాయకులు జి.సుధీర్, పి.సాంబశివరావు తెలిపారు.

తూడు తొలగించరే..



కాజ్‌వే వద్ద అడ్డు పడి ఉన్న తూడు

తమ్మిలేరులో తూతూ మంత్రంగా తూడు తొలగించి తిరిగి అక్కడే గుట్టలుగా పెట్టారు. ప్రస్తుతం వస్తున్న కాల్వ నిండుగా రావడంతో తూడు మళ్ళీ పచ్చదనాన్ని పుంజుకుని ప్రవాహానికి అడ్డుపడుతోంది. ఇటీవల తమ్మిలేరులో తూడు తొలగించే కార్యక్రమాన్ని ఇరిగేషన్ శాఖ అధికారులు చేపట్టారు. వేలాది రూపాయలను ఖర్చుపెట్టారు. కాల్వలోని గుర్రపు డెక్కను తీసుకువచ్చి అక్కడే గుట్టలుగా పోగు చేసి పెట్టారు. ప్రస్తుతం వర్షాల వలన ఆ గుర్రపు డెక్కంతా నీటిలో కలిసి తిరిగి పచ్చదనాన్ని పుంజుకుని ఏలూరు-శనివారపుపేట మార్గ మధ్యలో ఉన్న తమ్మిలేరు కాజ్‌వే వద్ద అడ్డుపడి యధావిధిగానే ఉంది.

- ఏలూరుక్రైం

అకౌంట్ నుంచి సొమ్ము మాయం

బాధితురాలు లబోదిబో

దేవరపల్లి: దేవరపల్లికి చెందిన ఎ.వెంకట లక్ష్మీనరసింహం అనే మహిళ ఇటీవల దేవరపల్లి స్టేట్‌బ్యాంక్‌లో ఖాతా ప్రారంభించింది. తనకు ఏటీఎం కార్డు కావాలని దరఖాస్తు పెట్టుకోగా ఇటీవల ఏటీఎం కార్డు పోస్టులో వచ్చిందని, అయితే పిన్‌నెంబర్ రాకపోవడంతో బ్యాంక్ అధికారులను సంప్రదించిందని తెలిపారు. ఈ లోగా ఒక వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చిందని అతను ఆధార్ నెంబరు, ఏటీఎం కార్డుపై ఉన్న నెంబర్లు చెబితే పిన్ కార్డు నెంబరు మెసేజ్ వస్తుందని చెప్పడంతో ఆమె ఆ వివరాలను అపరిచిత వ్యక్తికి చెప్పింది. దాంతో ఆమె అకౌంట్ నుంచి సుమారు రూ.22వేలు డ్రా అయినట్లుగా మెసేజ్ రావడంతో కంగుతిని దేవరపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	29	25
భీమవరం	30	25
తణుకు	30	25
తాడేపల్లిగూడెం	30	25
నరసాపురం	29	26
పాలకొల్లు	29	25
నిడదవోలు	30	25
కొవ్వూరు	31	25
జంగారెడ్డిగూడెం	30	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	14
రాణి చిన్నయ్యమ్మారావు సదనం	28
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	6
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పారాయ సదనం	108
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	88.00
లైవ్ రిటైల్	103.00
విత్ స్కిన్	144.00
స్కిన్ లెస్	170.00
గుడ్డు ధర ఒక్కింటికి	రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,700
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,320
వెండి (కేజీ)	: 30,870

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటాం

పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి

చాగల్లు: జైపూర్ సుగర్ కంపెనీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. సుగర్ ఫ్యాక్టరీ వద్ద కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 13వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని రఘువీరారెడ్డి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఈప్రాంత అభివృద్ధికి కారణమైన ఫ్యాక్టరీని కాపాడుకోవాలని అన్నారు. పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు ప్రోత్సాహకాలు అందించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు, రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ.40 కోట్ల బకాయిలు చెల్లించడం పెద్ద కష్టం కాదని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. శాంతియుత మార్గంలో ఆవేశాలకు లోనుకాకుండా సాగిస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. లేబర్ కమిషనర్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఐఎన్‌టీయూసీ జిల్లాకార్యదర్శి ఎన్‌వీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల వేతన బకాయిలు చెల్లించేలా పోరాడతామన్నారు. కార్మికుల కుటుంబాల మహిళలు రఘువీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లా బేగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిడుగు రుద్రరాజు, గుర్నాథరావు, వరప్రసాద్, పాలకుర్తి ప్రభాకర చౌదరి, కార్మిక సంఘ నాయకులు ఎన్‌వీ కృష్ణారావు, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కార్మిక కుటుంబాల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న రఘువీరా

సకాలంలో స్టడీ మెటీరియల్ అందించలేదు..

పరీక్షను బహిష్కరించిన దూరవిద్యా విద్యార్థులు

పెంటపాడు డీఆర్ గోయెంకా కళాశాల ప్రాంగణంలో నిరసన



పరీక్షను బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు

పెంటపాడు : పరీక్షలు రాసేందుకు కావాల్సిన స్టడీ మెటీరియల్ సకాలంలో అందించకపోతే తాము పరీక్షలు ఎలా రాస్తామంటూ దూరవిద్యావిధానం (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) విద్యార్థులు ప్రశ్నించారు. ఈ మేరకు సుమారు 30 మంది విద్యార్థులు పరీక్షలను బహిష్కరించి సోమవారం పెంటపాడు డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రాంగణంలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పరీక్షలను బహిష్కరించిన విద్యార్థులు మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వర యూనివర్శిటీలో దూరవిద్యావిధానం ద్వారా తామందరం డిగ్రీ, పీజీ, ఎంఎల్ఐఎస్‌సీ వంటి సర్టిఫికెట్ కోర్సులు చేశామన్నారు. 2016-17 సంవత్సరానికి నిర్వహించాల్సిన పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయన్నారు. తమకు పెంటపాడు డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కేంద్రంగా నిర్ణయించారని తెలిపారు. అయితే యూనివర్శిటీ నిర్లక్ష్యం కారణంగా పరీక్షలు రాసేందుకు తాము అందాల్సిన స్టడీ మెటీరియల్ ఐదు రోజుల క్రితమే తమ చేతికి అందించారన్నారు. దీనివల్ల తాము పరీక్షలకు సంసిద్ధం కాలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్శిటీ తప్పిదం కారణంగా పదోన్నతులు, ఉన్నత చదువులు సంబంధించిన వారికి సంవత్సరకాలం వృథా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలను బహిష్కరించిన వారిలో ఉన్నత చదువుల కోసం పరీక్షలు రాసే విద్యార్థులతో పాటు ఉద్యోగాలు చేసే వాళ్ళు 15 మంది వరకు ఉన్నామని తెలిపారు. పరీక్షను రాయలేని విద్యార్థులకు చదువుకునేందుకు కొంత సమయం ఇచ్చి మరలా పరీక్షలను రాసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

ఎస్ఏ-1 పరీక్షలు, దసరా సెలవుల షెడ్యూల్ ఖరారు

ఏలూరుఅర్బన్ : సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 (త్రైమాసిక) పరీక్షల షెడ్యూల్, దసరా సెలవులకు సంబంధించి తేదీలను ఖరారు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ఆర్‌సినెంబరు-3 ఉత్తర్వులను విడుదల చేశారని రాష్ట్ర సహ అధ్యక్షులు పి.ఆంజనేయులు, యూటిఎఫ్ నాయకులు షేక్ సాబ్జి, పి.జయకర్, బి.గోపీమూర్తిలు తెలిపారు. దసరా సెలవులు సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు 2వ తేదీవరకు (గాంధీ జయంతి సెలవుతోసహా) 14 రోజులపాటు ఉంటాయి. సెలవులు అనంతరం పాఠశాలలు అక్టోబరు 3న ప్రారంభిస్తారు. ఎస్ఏ-1 పరీక్షల షెడ్యూల్, మార్గదర్శకాలు ఇలా ఉన్నాయి.

- సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు సెప్టెంబరు 11 నుంచి 18వ తేదీ వరకు జరుగుతాయి. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 10 గంటల నుంచి 12.45 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పేపర్-2 పరీక్ష జరుగుతుంది. 11న ఒకేషనల్ కోర్సుల పరీక్ష, 12న తెలుగు, 13న హిందీ, 14న ఇంగ్లీషు, 15న గణితం, 16న సైన్సు, 18న సోషల్ స్టడీస్ పరీక్షలు జరుగుతాయి.
- ప్రాథమిక పాఠశాలలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబరు 14న తెలుగు, 15న ఇంగ్లీషు, 16న గణితం, 18న పరిసరాల విజ్ఞానం పరీక్షలు జరుగుతాయి.
- 6, 7, 8 తరగతులకు ఒక్కో సబ్జెక్టుకు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. అయితే 8వ తరగతి సైన్సు పరీక్షకు మాత్రం రెండుపేపర్లు ఉంటాయి. 9, 10 తరగతులకు గణితం సబ్జెక్టుమినహా మిగతా అన్ని సబ్జెక్టుల్లో రెండేసి పేపర్లు ఉంటాయి.

ఆక్వా సాగులో ఆధునిక టెక్నాలజీ వాడాలి

మత్స్యశాఖ జేడీ డాక్టర్ ఎ.అంజలి

నరసాపురం రూరల్: ఆక్వా, పీతల సాగులో రైతులు ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తే అధిక దిగుబడితో పాటు వ్యాధులు సోకే అవకాశం ఉండదని మత్స్యశాఖ జేడీ డాక్టర్ ఎ.అంజలి అన్నారు. సోమవారం మండలంలోని తూర్పుతాళ్ళులో పీతలు, పండుగొప్ప సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి అతిథిగా విచ్చేసిన అంజలి మాట్లాడుతూ పీతల సాగులో ఆధునిక పద్ధతి వచ్చిందన్నారు. ఇప్పటికే తమిళనాడు, కృష్ణా జిల్లాల్లో ఈ తరహా సాగుతో అధిక దిగుబడి సాధిస్తున్నారన్నారు. బాక్స్‌ల్లో పీతలు పెట్టి సాగు చేయడం వల్ల వాటికి వ్యాధులు సోకే అవకాశం ఉండదన్నారు మూడు నెలల్లో కేజీ గుడ్డ పీత తయారవుతుందన్నారు. ప్రస్తుతం విదేశీ మార్కెట్‌లో ఈ పీతకు అధిక రేటు పలుకుతుందన్నారు. మత్స్యశాఖ సాగు చేసే రైతులకు సబ్సిడీపై బాక్స్‌లను అందిస్తుందన్నారు. తీర ప్రాంతంలో ఈసాగుకు వాతావరణం, నీరు, భూమి అనుకూలంగా ఉంటుందన్నారు. రైతులు ఈ సాగుపై దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో మత్స్యశాఖ డీడీ ఫణిప్రసాద్, ఏడీలు అప్పలరాజు, రమణ, ఎఫ్‌డీవోలు ఏడుకొండలు, వి.సత్యనారాయణ, ఎల్ఎల్ ప్రసాద్, సర్పంచ్ చామకూరి సుబ్బాలక్ష్మి, ఎంపీటీసీ తిరుపతమ్మ, రైతులు బాబీ, సుబ్బారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

15 నిమిషాల్లో పట్టాదారు పాస్‌పుస్తకాలు

ఏలూరుకైర్టేషన్ : రైతులందరికీ మీ-సేవా కేంద్రాల ద్వారా పట్టాదార్ పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్‌ను 15 నిమిషాల్లో పొందే విధంగా మీ-సేవా పోర్టల్‌నందు ప్రింటింగ్‌ఆఫ్ పట్టాదారుపాస్‌బుక్ కం టైటిల్‌డీడ్ అనే సర్వీసును ప్రారంభించినట్లు జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పాస్‌బుక్, టైటిల్ డీడ్ కావాల్సిన వారు వారి పేరుతో 1బిలో మ్యూటేషన్ జరిగి ఉంటే దగ్గరలోని మీ-సేవా కేంద్రంలో తగిన రుసుము చెల్లించి 15 నిమిషాల్లో పొందవచ్చునన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వమిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త.



మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతారు. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నకిలీ మందుల తయారీదారులకు జైలు

ఏలూరుక్రైం : మందుల తయారీ కంపెనీలో నకిలీ మందులు తయారు చేశారనే నేరం రుజువు కావడంతో మూడు కేసుల్లో ఇద్దరికి జైలుశిక్ష విధిస్తూ ఏలూరులోని సెకండ్ ఏజే ఎఫ్‌సీఎం కోర్టు మెజిస్ట్రేట్ డి.ఉమాదేవి సోమవారం సాయంత్రం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం విజయవాడ మారుతీనగర్‌లోని ఆంధ్రా కెమికల్స్ అండ్ కాస్మోటిక్స్ కంపెనీలో పేరాసెట్మల్, సినమల్ సిరప్‌లను నాణ్యత లేకుండా తయారు చేసి పసి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని డ్రగ్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందింది. 1998 జూలై 22న ఏకకాలంలో అప్పటి ఉమ్మడి రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రాంతాల్లో మెడికల్ షాపులు, డ్రగ్స్ ఏజన్సీలపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు దాడులు నిర్వహించి పేరాసెట్మల్, సినమల్ సిరప్‌లను స్వాధీనం చేసుకున్నారు. వాటి నాణ్యతను పరిశీలించే నిమిత్తం ఉన్నత ల్యాబ్‌లకు పంపించారు. నాణ్యతలేని మందులను విక్రయిస్తూ ప్రజలను మోసగించడమే కాకుండా పసి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడారని గుర్తించి అప్పట్లో ఆ కంపెనీ యాజమాన్యం, తయారీదారులు, నాణ్యత పరిశీలనదారులపై కేసులు నమోదు చేశారు. రాష్ట్రం మొత్తం మీద పది ప్రాంతాల్లో ఆ కంపెనీనకు చెందిన ప్రతినిధులైన విజయవాడ సూర్యారావుపేటకు చెందిన కుర్రే వెంకటరెడ్డి, కుర్రే మల్లారెడ్డి, జంగా కనకశారద, విజయవాడలోని మారుతీనగర్‌కు చెందిన కుర్రే శేషయ్యరెడ్డి, నాణ్యత పరిశీలకుడు ఎం.నరసింహారావు, విజయవాడలోని డోర్నకల్ రోడ్డుకు చెందిన తయారీ పరిశీలన కెమిస్ట్ మావూరి యుగంధర్‌లతోపాటు విజయవాడలోని మారుతీనగర్‌లో ఉన్న ఆంధ్రా కెమికల్ అండ్ కాస్మోటిక్స్ కంపెనీపై కేసు నమోదు చేశారు. ఈ నిందితులలో కుర్రే వెంకటరెడ్డి, కుర్రే శేషయ్యరెడ్డి, జంగా కనకశారద మరణించారు. ఈ కేసులో మరో నిందితుడైన ఎం.నరసింహారావు బెయిల్ తీసుకున్న తరువాత కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా పరారీ అయ్యాడు. దీంతో అతని కేసు విచారణను పక్కనపెట్టి మిగిలిన ఇద్దరు నిందితులైన కురేళ్ళ మల్లారెడ్డి, మావూరి యుగంధర్‌ల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రాల్లో వారిపై ఉన్న పది కేసులను ఏలూరు కోర్టులో విచారించడానికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో వీరిపై ఉన్న పది కేసులు ఏలూరులోని సెకండ్ ఏజే ఎఫ్‌సీఎం కోర్టులో విచారణ సాగుతోంది. ఈ కేసులలో నల్గొండ, కడప, వరంగల్‌లలో నమోదైన మూడు కేసులను సోమవారం మెజిస్ట్రేట్ డి.ఉమాదేవి విచారించారు. నిందితులైన మల్లారెడ్డి, మావూరి యుగంధర్‌లపై నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి ఏడాది జైలుశిక్ష, 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇంకా ఏడు కేసులు విచారణలో ఉన్నాయి. ప్రాసిక్యూషన్ తరపున ఎపీపీ జి.వెంకటరత్నంబాబు వాదించగా ప్రాసిక్యూషన్‌కు సంబంధిత ప్రాంతాల డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సహకరించారు.

● పోలవరం కాల్వలో మృతదేహం లభ్యం

దెందులూరు : పోలవరం కాల్వలో సోమవారం మేదినరావుపాలెం గ్రామానికి చెందిన కలిదింది సాయికుమార్ (23) మృతదేహం లభ్యమైంది. చౌకడిపో రేషన్ డీలర్ అయిన సాయికుమార్ శనివారం రాత్రి నుంచి కనిపించకపోవంతో ఆయన కుటుంబ సభ్యులు దెందులూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని మోటార్‌సైకిలు పోలవరం కుడికాల్వ ఆదివారం కన్పించడంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది కలిసి మేదినరావుపాలెం నుంచి ముండూరు వరకు గాలించారు. అయినప్పటికీ ఆచూకీ తెలియరాలేదు. సోమవారం ఉదయం వంగూరు వద్ద మృతదేహం కొట్టుకురాగా స్థానికులు బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ మృతదేహం సాయికుమార్‌దిగా గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సైకిల్ అడ్డురావడంతో అదుపు తప్పి..

● రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి... మరొకరికి తీవ్ర గాయాలు

యలమంచిలి : కట్టుపాలెం వద్ద ఆదివారం అర్ధరాత్రి పాలకొల్లు నుంచి దొడ్డిపట్లకు మోటారు సైకిల్‌పై వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. దొడ్డిపట్లకు చెందిన బోడపాటి సురేష్ (35), వర్ధినీడి పెద్దిరాజు పాలకొల్లు నుంచి దొడ్డిపట్లకు వస్తుండగా కట్టుపాలెం వద్ద సైకిల్ అడ్డురావడంతో అదుపు తప్పి పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సురేష్ సంఘటన స్థలంలోనే మృతి చెందగా పెద్దిరాజుకు తలకు తీవ్రగాయం కావడంతో మెరుగైన చికిత్స కోసం భీమవరం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్టు చెబుతున్నారు. సురేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ సురేంద్రకుమార్ తెలిపారు. మృతుడు సురేష్ గల్ఫ్ వెళ్ళి ఇటీవలే దొడ్డిపట్లకు తిరిగి వచ్చాడు. సురేష్‌కు భార్య, కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో

వ్యవసాయ కూలీ మృతి

మరొకరికి గాయాలు... ఆస్పత్రికి తరలింపు



మృతుడు వీరాస్వామి

దేవరపల్లి/ నల్లజర్ల : దేవరపల్లి మండలంలోని సూర్యనారాయణపురం సమీపంలోని పొలాల్లో సోమవారం విద్యుదా ఘాతానికి గురై వ్యవసాయ కూలీ మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డాడు. నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన రైతు తోకల నర్సింహారావు యర్నగూడెం రెవెన్యూ పరిధిలోని మదనగోపాలస్వామి ఆలయ భూములను కౌలు చేస్తున్నాడు. వరిపంటకు పురుగుమందు పిచికారీ చేసేందుకు అనంతపల్లికి చెందిన తాడిపల్లి వీరాస్వామి (30), బోడపాటి నారాయణ కూలి నిమిత్తం వెళ్ళారు. అయితే వర్షం కారణంగా చెరకు తోటలో కలుపు తీయమని చెప్పడంతో కలుపు తీస్తున్నారు. తోటలో తెగిపడి ఉన్న విద్యుత్ వైరను వీరాస్వామి తాకడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. నారాయణ కూడా విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడడంతో కొవ్వూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు దేవరపల్లి ఎస్‌ఐ పి.వాసు తెలిపారు. వీరాస్వామికి ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు.

అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

భీమవరంక్రైం : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి భీమవరం రెల్లి కాలనీ వద్ద అపస్మారకస్థితిలోకి వెళ్ళ గా స్థానికులు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఆ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసు లు దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాన్ని భీమవరం ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ రూమ్‌లో ఉంచారు. ఆ వ్యక్తిని తొలుత యాచకుడిగా భావించినా అతను వేసుకున్న దుస్తులు, మనిషిని బట్టి యాచకుడు కాదని తేల్చి దర్యాప్తు ప్రారంభించారు. వివరాలు తెలిసిన వారు భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ 08816- 234333 నెంబర్‌కు గాని, సీఐ డి వెంకటేశ్వరరావు 94407 96632 నెంబర్‌కు గాని సమాచారం అందించాలని సీఐ వెంకటేశ్వరరావు కోరారు.

మోటారు సైకిల్ టైరు పేలి..

ముగ్గురికి గాయాలు

తాడేపల్లిగూడెం రూరల్ : మోటారు సైకిల్ టైరు పేలడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలైన ఘటన పెదతాడేపల్లి బెస్ట్ కళాశాల సమీపంలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆపరేటర్‌గా పని చేస్తున్న రెడ్డి బుల్లిరాజు తన భార్య కల్పన నిట్‌లో ఉద్యోగం చేస్తుండగా ఆమెను దింపేందుకు మోటారుసైకిల్‌పై వెళ్తుండగా మోటారుసైకిల్ వెనకాల టైరు పేలింది. దీంతో మోటారుసైకిల్‌పై ఉన్న అతనికి, భార్య, కుమారుడు సాయిహర్షలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారిని తాడేపల్లిగూడెంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

నిర్వాసితులకు కరెంట్ షాక్

వందలు కట్టే గిరిజనులకు వేలల్లో కరెంటు బిల్లులు



తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన చేగొండపల్లి నిర్వాసితులు



రూ.20,456 వచ్చిన కరెంటు బిల్లు

పోలవరం : పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురయ్యే నిర్వాసితులకు విద్యుత్ శాఖ కరెంటు బిల్లుల షాక్ ఇస్తున్నారు. ముంపునకు గురవుతున్న చేగొండపల్లి గిరిజనులు గ్రామాన్ని ఖాళీ చేసి 250 కుటుంబాలు పోలవరం మండలం గుంజవరం సమీపంలోని పునరావాస గ్రామానికి వచ్చారు. వారంతా ప్రభుత్వం నిర్మించిన చిన్నపాటి గృహాల్లోనే జీవిస్తున్నారు. కూలీనాలీ చేసుకునే వీరు ప్రతినెలా రూ.100లకు మించి కరెంటు బిల్లు కట్టి ఎరుగరు. ఈ గ్రామానికి వచ్చిన తర్వాత ఆ బిల్లులు ఒక్కసారిగా వేల రూపాయలు దాటుతున్నాయి. ఏడాది కాలంగా ఆ గ్రామస్తులంతా రూ.500, 1000, రూ.2000 చొప్పున బిల్లు లు చెల్లిస్తున్నారు. ఆ బిల్లులతో లబోదిబోమంటున్న వీరు అనేక పర్యాయాలు విద్యుత్, రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుతం జూలై విద్యుత్ బిల్లుల్లో సుమారు 40 మంది వరకూ ఒక్కొక్కరి బిల్లు రూ.20 వేలు దాటింది. ఆ గిరిజన కుటుంబాలు ఎవరికి ఫ్రిజ్‌లు లేవు. కేవలం టీవీ, రెండు బల్బులు, ఫ్యాన్ మాత్రమే ఉంది. వేలల్లో బిల్లులు చూసి వారంతా హడలెత్తిపోయారు. దీంతో వీరంతా సోమవారం పోలవరంలోని తహసీల్దార్ వద్దకు వచ్చి తమ గోడు చెప్పుకున్నారు. పాతకోట రామారావుకు రూ.20,456, సక్కుబాయ్‌కి రూ.24 వేలు, మచ్చిక సత్యనారాయణకు రూ.18 వేలు, మడకం అరుణకు రూ.12 వేలు, ఇలా ప్రతీ కుటుంబానికి రూ.10 వేలపైన బిల్లులు వచ్చాయని తెలిపారు. తహసీల్దార్ ముక్కంటి మాట్లాడుతూ ఈ విషయాన్ని విద్యుత్‌శాఖాధికారులకు తెలిపి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. 'బిల్లు రూ.200 వస్తేనే కట్టలేని మా కుటుంబాల్లో ఒక్కసారిగా రూ.24 వేలకుపైగా బిల్లు వచ్చింది. కుటుంబం మొత్తం కూలి పనికి వెళ్ళినా నెలకు రూ.12 వేలు రావు. అటువంటిది విద్యుత్ బిల్లు రూ.24 వేలు రావడంతో ఏం చేయాలో పాలుపోక పనికి సెలవిచ్చి ఇలా రావాల్సి వచ్చింది.' అని ముచ్చిక సక్కుబాయ్ వాపోయింది. 'ముంపు గ్రామంలో ఉన్నప్పుడు ఆనందంగా జీవించేవాళ్ళం. పునారావాస గ్రామాల్లో ఉపాధి లేదు. దానికితోడు విద్యుత్ బిల్లుల మోత ఎక్కువైంది. పునారావాస గ్రామాల్లో జీవనం సాగించలేని పరిస్థితుల్లో వేల రూపాయలు విద్యుత్ బిల్లులు ఏవిధంగా చెల్లించగలం. జూలైలో మా ఇంటికి రూ.20,400 బిల్లు వచ్చింది. నేను అసలే వికలాంగుడిని, సంవత్సరం కష్టపడినా ఇంత సంపాదించలేను' అని పి.రామారావు అంటున్నారు. 'పెద్దఎత్తున విద్యుత్ బిల్లులు వచ్చిన విషయం మా దృష్టికి రాలేదు. వినియోగించిన దాని కంటే అదనంగా బిల్లులు వచ్చినట్లు మాకు తెలియజేస్తే వాటిని సరిదిద్దుతాం' అని విద్యుత్ శాఖ ఏఈ రమేష్‌బాబు చెప్పారు.



కొడితే.. కొట్టాలిరా..ట

ఆయన పేరు చెబితే క్రీడాకారులు రోమాలు నిలుచుంటాయి.. క్రీడాలోకంలో ఆయనో కీర్తిపతాక.. క్రీడలున్నంత వరకు ఆయన చరిత్ర పదిలం. ఆయన భారతీయ క్రీడల్లో సుస్థిరస్థానం సంపాదించి 125 కోట్ల భారతీయుల హృదయాల్లో చెరగని ముద్రవేసి వెళ్లిపోయారు. కొందరిని మాటల మాంత్రికుడు అంటాం.. మరికొందరిని తాత్విక మాంత్రికుడు అంటాం. క్రీడల్లో ఆయన మ్యాజిక్ మాంత్రికుడిగా నిలుస్తారు. భారత్‌ను ఒలింపిక్స్‌లో గర్వపడేలా చేశారు. ప్రపంచ పటంలో భారతదేశ చరిత్రను హాకీలో సువర్ణాక్షరాలతో రాయించారు.. ఆయనే హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్. ఆయన గురించి ఇప్పుడు చెప్పాల్సిన అవసరం వచ్చింది..ఈ నెల 29న మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి. ఆయన జయంతి పురస్కరించుకుని భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించింది. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో భారతకీర్తిని గర్వించేలా మన క్రీడాకారులు దూసుకెళ్లాలి.. క్రీడల్లోనూ సత్తా చాటాలి.. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

హాకీ లెజెండ్ ధ్యాన్‌చంద్ జయంతి రోజే..



తాడేపల్లిగూడెం అర్బన్ : హాకీలో ధ్యాన్‌చంద్ గోల్ వేయడానికి ప్రయత్నిస్తే ఎదుట వారు అడ్డుకోవడం సాధ్యం కాదు. కనురెప్పపాటులో గోల్‌వేయడంలో ఆయన సిద్ధహస్తుడు. భారత్ తరపున ఒలింపిక్స్‌లో పాల్గొని ఆరు స్వర్ణాలు సాధించిన ఘనత ఆయనకే దక్కుతుంది.ఆయన చేసిన 86 గోల్స్ రికార్డు ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఈ రికార్డును బద్దలు కొట్టలేరని అంటుంటున్నారు. జ్ఞాన్‌చంద్ కెరీర్‌లో 400 గోల్స్ చేశారు. అది కూడా నేటికి రికార్డుగానే నిలిచి ఉంది. తాను ఎంచుకున్న హాకీ కోసం జీవితాంతం శ్రమించి ఆడారు. ధ్యాన్‌చంద్ పూర్తి పేరు ధ్యాన్‌చంద్ సింగ్. చిన్నప్పటి నుంచి క్రీడలపట్ల ఎంతో ఆసక్తి కనబరిచారు. దీని దృష్టిలో ఉంచుకుని ధ్యాన్‌చంద్ తల్లిదండ్రులు క్రీడల్లో మంచి తర్ఫీదు ఇప్పించారు. కోచ్ పంకజ్‌గుప్త వద్ద ధ్యాన్‌చంద్ శిక్షణ పొందారు. దేశంలోనే అత్యున్నత కోచ్‌లో పంకజ్‌గుప్త ఒకరు.లక్ష్యాలను ఎలా చేధించాలో మెలకువలను నేర్పారు. చిన్న వయసులోనే ఆర్మీలో చేరారు. ఆర్మీ తరుపున కూడా పోటీలో పాల్గొనేవారు. ఆర్మీలో మేజర్ ర్యాంక్ సాధించిన ధ్యాన్‌చంద్ ఇక తన పూర్తి సమయాన్ని హాకీకి కేటాయించాలని నిర్ణయించుకున్నారు. అప్పటి నుంచి భారత్ తరుపున ప్రాతినిధ్యం వహించి ప్రతి హాకీ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ధ్యాన్ చంద్ కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ఇచ్చి గౌరవించింది. హాకీకి ప్రాణప్రతిష్ట చేసిన ధ్యాన్‌చంద్ 1979 డిసెంబర్ 3న మృతిచెందారు. జ్ఞాన్‌చంద్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని క్రీడాభిమానులు కోరుతున్నారు.

స్నేహపూర్వక పోటీలు

జయంతి పురస్కరించుకుని దేశవ్యాప్తంగా హాకీ విభాగంలో పోటీలు నిర్వహిస్తుంటారు. స్నేహపూర్వకంగా కొన్ని ప్రాంతాల్లో హాకీ మ్యాచ్‌లు నిర్వహించడం సంప్రదాయంలో ఒక భాగంగా ఈ రోజు నిలుస్తోంది. క్రీడలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంది.

క్రీడాకారులకు అవార్డులు

క్రీడారంగంలో విశిష్ట సేవలు అందించిన క్రీడాకారులను, క్రీడా కోచ్‌లను రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందిస్తారు. అర్జున, ద్రోణాచార్య, ధ్యాన్‌చంద్ అవార్డులతో సత్కరిస్తారు.యువ క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వాలు కృషిచేయాలి..

బాస్కెట్‌బాల్ కేరాఫ్..మార్టేరు

భీమవరంటౌన్ : బాస్కెట్ బాల్ అంటే టక్కున గుర్తుకు వచ్చేది పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామం. ఆ ప్రాంతానికి చెందిన క్రీడాకారులకు ఎస్‌వీజీ హైస్కూల్ గ్రౌండ్‌లో బాస్కెట్ బాల్ ఆడుతున్న సంఘటన కంటి ముందు ఇప్పటికీ కనిపిస్తుంది జాతీయ ఉత్తమ వ్యాయమ ఉపాధ్యాయుడు పడాల ప్రహ్లదరెడ్డి దీనికి ఆద్యుడు. క్రీడల పట్ల ఆయనకు ఉన్న మక్కువను విద్యార్థులకు నేర్పి ఎందరో క్రీడాకారులను జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. ప్రహ్లదరెడ్డి 50 ఏళ్లక్రితం బాస్కెట్ బాల్‌ను మార్టేరుకు పరిచయం చేశారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులను గుర్తించి వారికి వారి దేహధార్యునికి ఏ క్రీడ అయితే బాగా ఆడగలరో ఆయా క్రీడలల్లో విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చేవారు. ఎందరో జాతీయస్థాయి క్రీడాకారులు ఈ కోర్టు నుంచి తయారయ్యారు..బాస్కెట్ బాల్ జాతీయ క్రీడాకారుడు సత్తిసుబ్బన్న రెడ్డి, పరుగల రాణి సత్తి గీత, చిలుకూరి దత్తాత్రేయ వర్మ, నగేష్ రెడ్డి, కోనాల కోదండ చంద్ర శేఖరెడ్డి, (ఆచారి),కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామారావు, ఉషారాణి, తదితరులు ప్రహ్లద రెడ్డి శిష్యులే. క్రీడలు పది కాలాల పాటు బతికేలా ప్రోత్సహించిన ప్రహ్లదరెడ్డి విగ్రహాన్ని ఈ ప్రాంగణంలో నెలకొల్పి ఆయనను దైవంగా కొలవడం క్రీడాస్ఫూర్తికి నిదర్శనం..



రూ.206 కోట్లతో ఆటస్థలాల అభివృద్ధి

ఏలూరురూరల్ : జిల్లాలో 412 ప్రభుత్వ పాఠశాలల్లో ఆట స్థలాలు అభివృద్ధికి 206 కోట్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను ప్రభుత్వం వెచ్చిస్తున్నది. ప్రతీ పంచాయతీ పరిధిలోని ఆటస్థలాలు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఆదేశాల మేరకు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 412 పాఠశాలలను జిల్లా విద్యాశాఖ గుర్తించింది. ఒక్కొక్క పాఠశాలకు రూ.5లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు వెచ్చించనున్నారు. దీనిలో 400 లేదా 200 పొడవుగల వాకింగ్ ట్రాక్‌తో పాటు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ కోర్టులు రూపొందించనున్నారు. ఇప్పటికే జడ్పీ ఇంజ నీరింగ్ శాఖ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు పనులు ప్రారంభించారు. క్రీడా మైదానాలు పూర్తయిన తరువాత ఒక్కొక్క పంచాయతీకి రూ. లక్ష విలువ చేసే క్రీడా పరికరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.


నియోజకవర్గానికి ఒక క్రీడా వికాస కేంద్రం

జిల్లా గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి ఒక క్రీడా వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీనిలో భాగంగా మొదటి దఫా తణుకు, భీమడోలు, దేవరపల్లి, తాడేపల్లిగూడెం, మొగల్తూరు, కొవ్వూరులలో రూ. 12 కోట్లతో క్రీడా వికాస కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఉడెన్ ఫ్లోర్ ఏర్పాటుతోపాటు వాలీ బాల్, స్విమ్మింగ్, కబడ్డీ కోర్టులను ఏర్పాటు చేస్తారు. భీమడోలు, మొగల్తూరుకు అనుమతులు ఇప్పటికే మంజూ రయ్యాయి. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. ఆటస్థలాలు ఉన్న పాఠశాలలకు మాత్రమే క్రీడా వికాస కేంద్రాల ఏర్పాటు చేస్తున్నారు.

పరుగుల రాణి సత్తిగీత

భీమవరం టౌన్ : పరుగుల రాణి సత్తి గీత కుటుంబం క్రీడా కుటుంబం. తల్లితండ్రులు, ముగ్గురు అక్కాచెళ్ళల్లు క్రీడాకారులే. మార్టేరులో సత్తి సత్తిరెడ్డి, కమల దంపతులకు పుట్టిన సత్తి గీత మార్టేరులో పుట్టి అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించి ప్రపంచపటంలో మార్టేరుకు స్థానం కల్పించింది. రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ్య స్థాయిలో పరుగుల పోటీల్లో పాల్గొని 25కు పైగా బంగారు,125 వెండి, 200లకు పైగా కాంస్య పతకాలను సాధించి, అథ్లెటిక్, ఒలింపిక్, పోటీల్లో విజేత నిలచిన సత్తిగీత ఈ ప్రాంత క్రీడాకారులకు స్ఫూర్తి. గుంటూరు డివిజన్ రైల్వేశాఖలో సూపరిండెంట్‌గా పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాణి రుద్రమదేవి అవార్డు, జాతీయ స్థాయిలో ధ్యాన్‌చంద్ అవార్డు అందుకున్నారు.

పీఈటీల అడ్డా..గోపన్నపాలెం వ్యాయామ కళాశాల..



దెందులూరు : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎక్కువమంది పీఈటీ ఉపాధ్యాయులు దెందులూరు మండలం గోపన్నపాలెం శ్రీసీతా రామ వ్యాయామ విద్య కళాశాలలో పూర్వ విద్యార్థులుగా చదివినవారే. ఈ కళాశాల 1965లో విజయవాడలో ఉండేది. దీనిని అక్కడ ఆంధ్రా కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అని పిలిచేవారు. ప్రస్తుత ఏలూరు ఎంపీ మాగంటి బాబు తాతగారైన మాగంటి సీతారామదాసు మనిషికి ఆటలు, క్రీడలు అవసరమని ఆరోగ్యవంతమైన సమాజం కోసం క్రీడాకళాశాలను ఏలూరుకు తరలించారు. అప్పుడు ప్రైవేటు యాజమాన్యమైన మూర్తిరాజు విద్యాసంస్థల ఆధ్వర్యంలో గోపన్నపాలెంలో రైతు శిక్షణా కేంద్ర భవనాన్ని అద్దెకు తీసుకుని నిర్వహణ సాగించారు. దీనిని ప్రభుత్వం కాలక్రమేణా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వ్యాయామ కళాశాల ఒక్కటే ఉండడం, 13 జిల్లాల్లోని ఎవరైనా వ్యాయామ విద్య చదవాలంటే ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేసి డిప్లమో, ఫిజికల్ ఎడ్యుకేషన్, బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అనే రెండు సంవత్సరాలు కోర్సు ఉంది.

తణుకులో బ్యాడ్మింటన్ అకాడమీ



తణుకు: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు బ్యాడ్మింటన్‌పై మంచి శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో చిట్టూరి సుబ్బారావు, సత్యఉషారాణి ఇండోర్ స్టేడియం కళాశాల కార్యదర్శి చిట్టూరి సుబ్బారావు 2012వ సంవత్సరంలో నిర్మించారు. 2013లో చిట్టూరిసుబ్బారావు, పుల్లెల గోపీచంద్ అకాడమీగా నిర్వహిస్తున్నారు. అకాడమి ద్వారా 30 మంది విద్యార్థులు శిక్షన పొందుతున్నారు.యూజీసీ వారు స్పోర్ట్స్ హాస్టల్‌ను కూడా ఏర్పాటు చేశారు. కోచ్‌లు సతీష్‌బాబు ఆధ్వర్యంలో నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయిలోమంచి ర్యాంకింగ్‌లో ఉన్నారు.బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఇక్కడ నిర్మించిన ఇండోర్ స్టేడియం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

తెలుగు అతి ప్రాచీన మైన భాష..తెలుగు బాష కమ్మనైన భాష....అమ్మభాష అమృతం వంటిది.. అయితే అచ్చమైన తెలుగు భాషలో మాట్లాడితే దాని అర్థం వెతుక్కునేందుకు తలలు పట్టుకునే పరిస్థితి తలెత్తుతోంది.. అందమైన లిపితో కూడిన మధురమైన తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగువారందరిపైనా ఉంది. అనేక సంవత్సరాల నుంచి పోరాటం చేసి ప్రాచీన భాష హోదాను సంపాపదించుకొన్నప్పటికి దీనితో తృప్తి పడకుండా ఆ భాషను మననోటికి అందించే కమ్మదనం కావాలి. ప్రజల కోసం రాసే రచనలన్నీ వ్యవహారిక బాషలోనే రాయాలంటూ గిడుగు వెంకట రామమూర్తి పంతులు వ్యవహారిక భాషా ఉద్యమం నడిపారు.. ఆయన జయంతి రోజున తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం.. ఆయన స్ఫూర్తిగా తెలుగును బతికించుకుంటూ ముందు తరాలకు తరగని భాషా సంపదను అందించాలి...

నన్నయ, తిక్కన, ఎర్రన కాలంలో తెలుగు భాష మొగ్గలు తొడిగి పరిమళాలు దశదిశలుగా వ్యాపించింది.. నన్నెచోడుని కాలంలో తెలుగు ఛందస్సు గానరూపంలో పెల్లుబికింది. శ్రీనాథుడు, పోతనలు ఆంధ్ర పదములు వాడి తెలుగు మాధుర్యమును, రుచిని తెలిపారు. సాహితీ భోజుడైన శ్రీ కృష్ణదేవరాయుల కాలంలో తేట తెనుగు నుడికారపు సొంపులు తామర తంప రులై విరిశాయి. తెలుగుభాష సంగీతానికి అనువైన అజంతా భాష..అందువల్లనే రామదాసు, అన్నమయ్య, త్యాగరాజు, క్షేత్రయ్య కీర్తనలు దేశమంతటా వ్యాపించాయి. అందుకే తెలుగు దేశభాషలందు తెలుగు లెస్స అయింది. ఆధునిక కవులైన కందుకూరి, గురజాడ, శ్రీశ్రీ మొదలైన వారు దేశభాషలందు తెలుగు లెస్స అనే కీర్తిని తెలుగు భాషకు తెచ్చిపెట్టారు. **- నంబూరి జానకి, ఉండ్రాజవరం**

అమ్మభాష అమృతం..





వ్యవహారిక భాషకు ప్రాణం పోసిన గిడుగు రామ్మూర్తి పంతులు

బ్రిటీష్ పాలకులు పరిపాలిస్తున్న రోజులు.. దేశంలోనే కాదు ప్రాంతీయంగా కూడా ఆంగ్లభాష ప్రభావం కొనసాగుతున్న సమయంలోనే ఎంతోమంది సాహితీవేత్తలు మాతృభాష అభివృద్ధి కోసం కృషి చేశారు. ఆంగ్లంతో ఆధునికతకు లోనైనా.. భాషాపరంగా అది సామాన్యులకు దూరమైంది. చిన్నయ సూరి బాల వ్యాకరణం, నీతిచంద్రిక, గురజాడ, పానుగంటి, కందుకూరి వీరేశలింగం లాంటి వారి సాహిత్యం ప్రజల్లోకి వచ్చింది. ఈ సాహిత్యం పండితులకే పరిమితమైంది. ఈ తరుణంలో తెలుగును పామరులకు చేర్చాలన్న గిడుగు రామమూర్తి పంతులు చేపట్టిన వ్యవహారిక భాషా ఉద్యమమే నేడు సరళమైన తెలుగుభాషకు ప్రాణం పోసింది...

ఎవరి భాషలో వారు రాయడం కాదు... రచనా భాష మాట్లాడే భాషకు వీలైనంత చేరువగా ఉండాలని ఉద్యమించిన భాషావేత్త గిడుగు రామమూర్తి పంతులు.. ఆయన 1863 ఆగస్టు 29న శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేటలో జన్మించారు. గిడుగు బాల్యంలోనే సంస్కృతం, తెలుగు, గణితంలో పట్టు సాధించారు. 1880లో మెట్రిక్‌పాసై 1887లో గంజాం జిల్లా (నేడు ఒడిషాలో ఉంది) పర్లాకిమిడిలో ఉపాధ్యాయుడిగా చేరారు. విజయనగరంలో ఉంటూ ఆయన పట్టుదలతోనే గిరిజనులు అధికంగా ఉన్న ఆ వూరిలో చేశారు. అలా సవర జాతిలో విద్యాభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. వారి కోసం ప్రత్యేక నివేదిక ఒకటి అప్పటి ప్రభుత్వానికి నివేదించారు. అలా సవరలు, తెలుగుభాష అభివృద్ధి కోసం ఉద్యమం ప్రారంభించారు. తెలుగు వ్యవహారక భాష ఏమిటంటూ ఆనాటి గ్రాంధిక భాషావేత్తలు తెలుగుభాషను భ్రష్టు పట్టిస్తున్నాడంటూ దుమ్మెత్తిపోశారు. అయినా గిడుగు ముందడుగు వేసి 1919లో వర్తమాన భాష ప్రవర్తక సమాజం స్థాపించి, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు లాంటి మహోన్నతులతో కలిసి ఉద్య మించారు.

వ్యవహారిక భాషా వాదాన్ని కొవ్వూరు పండిత సదస్సులో వినిపించిన గిడుగు

గోదావరి తీరంలోని మన జిల్లా కొవ్వూరులో తెలుగు పండిత సదస్సు జరిగింది. అందులో గిడుగు తన వాదాన్ని వినిపించారు. కందుకూరిని ఒప్పించారు.ఊరూరా తిరిగారు. రచనా భాష మాట్లాడే భాషకు చేరువగా ఉండాలని వ్యవహారిక భాషా సిద్దాంతం రూపకల్పన చేయగలిగారు.

మాతృభాషపై పెరుగుతున్న మమకారం

తెలుగు వినియోగంలో ముందడుగు

ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్ట్రాగ్రామ్ వంటి సమాచారం తెలుగులో ..

(భీమవరం) : మాతృభాషను ఇప్పటి తరానికి సంపూర్ణంగా పరిచయం చేస్తూ మాట్లాడే విధంగా జరుగుతున్న కృషి ఇటీవల కాలంలో పెరిగింది. భాష పట్ల మమకారాన్ని నాటి పెద్దతరం అధ్యాపకులు, సాహితీప్రియులు ఆకళింపు చేసుకుని నిరంతరం భాషను మాట్లాడేలా కార్యరూపం దాల్చుతున్నారు. ప్రత్యేకంగా భాషా దినోత్సవాలు, తెలుగు వ్యాసరచన పోటీలు, తెలుగులో కవిత పోటీలు వంటివి నిర్వహిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు,సాహితీప్రియులు ఈ విషయంలో మరింత ముందడుగు వేస్తూ భాష మాధుర్యాన్ని వివరించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవైపు పట్టణాలు, గ్రామాల్లో ఉన్నత పాఠశాలల స్థాయిలో ఆంగ్ల భాష ప్రాముఖ్యతను పెంచుకున్నప్పటికీ అదే స్థాయిలో తెలుగు భాష అవసరాన్ని కూడా విద్యార్థులకు తెలియచెప్పే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇందు లోనే ఇప్పుడు విద్యాబోధనలో భాష నైపుణ్యాన్ని పెంచేందుకు గట్టి కృషి జరుగుతోంది. పాఠ్యాంశాల్లో ఉన్న వాచికాలు, అందులో విద్యార్థులకు అవసరమైన విధంగా భాషా బోధన, ఇటీవల వచ్చిన మార్పులు ఇందులో ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయులు కూడా నిత్యం మాట్లాడుకునే తెలుగులో అందమైన భావాన్ని స్ఫురించే విధంగా కూడా శిక్షణ ఇస్తున్నారు.

స్వచ్ఛంద, సాహితీ సంస్థల కృషి

తెలుగుభాషను మరింతగా జనరంజకం చేసేందుకు తెలుగులోనే మాట్లాడే విధంగా ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థ, సాహితీ సంస్థలు విశేష కృషి చేస్తున్నాయి. ఇవి ప్రతీ సందర్భంలోను సాహితీవేత్తలతో సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. భాష పట్ల ప్రేమ ఉన్న సాహితీవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమ కృషిలో భాగంగా భాషాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. కొన్ని సంస్థలు అచ్చతెలుగులో ప్రభుత్వ విధులను తెలియచేసే నిబంధనలను గోడలపై తెలుగులోనే రాయిస్తున్నారు. సంక్రాంతి, ఉగాది వంటి సందర్భాల్లో తెలుగు సాహితీసదస్సులు నిర్వహిస్తున్నారు. భీమవరం లాంటి ప్రాంతంలో రెండు, మూడు సంస్థలు ఏటా ఉగాదికి కవి సమ్మేళనాలను నిర్వహించి తెలుగు భాష గొప్పతనాన్ని, అందులో ఉన్న సాహితీప్రముఖుల గురించి తెలియచేస్తున్నారు.

తెలుగులో వాట్సప్, ఫేస్‌బుక్ మెసేజ్‌లు..

ఆధునిక టెక్నాలజీలో ఆంగ్లభాష వాడకమే కీలకం. ఇప్పుడు సామాజిక మాధ్యమాలు ప్రజలకు అరచేతిలో ఆయుధంగా మారాయి. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్ వంటి వాటిని వాడుతున్న వారు తెలుగులో కూడా సమాచారాన్ని పంపించడం గమనార్హం.

ఓ గిడుగు రావాలి .. తెలుగుకు గొడుగు పట్టాలి..

తెలుగుజాతికి గొప్ప సంస్కృతి ఉన్నది
తెలుగు భాషకు గొప్ప చరిత్ర ఉన్నది
తెలుగుతనానికి గొప్ప చమక్కు ఉన్నది
కానీ .. తెలుగు వాడికి లేనిదొక్కటే
వీటన్నింటినీ నిలబెట్టుకోవాలనే తపన..
కండువాల కలంవీరులు కవాతులు చేస్తారు
కమ్మని కబుర్లు - బోల్డు కతలు చెప్తారు..
భావోద్వేగాల పుప్పొడులు పులకిస్తాయ్
చప్పట్లు జడివానలు వర్షిస్తాయ్
పొగడ్తల మత్తులో మేనులు మైమరుస్తాయ్
మళ్లీ ..ఏ భాషా పురస్కారాల ఉత్సవాలకో
పసందుగా వాలిపోతారు..
పదవులిస్తే ప్రభుత్వ "ప్రవర" చెప్తారు
ఊడిపోతే పూనకంతో ఊగిపోతారు
కార్యాచరణకు మాత్రం పూనుకోరు
సాధనకై శ్రమించరు...
భాషా సంఘాలు వస్తూనే ఉన్నాయ్..
భాషా నిధులు ప్రవహిస్తూనే ఉన్నాయ్..
భాషకు భరోసా ఇవ్వలేకపోతున్నాయ్..
భాషకు బతుకునివ్వలేకపోతున్నాయ్..
ఈ ఆగస్టు ఇరువది తొమ్మిదికైనా
తెలుగు పాలనా దినోత్సవానికి
నాంది కావాలి
ఓ "గిడుగు" రావాలి
తెలుగు భాషకు గొడుగు పట్టాలి...

డి.రాములు, సెల్: 94403 76688

తెలుగు మాట్లాడటం నామోషీ ఫీలవుతున్నారు

శాంతిశ్రీ, తెలుగు ఉపాధ్యాయురాలు



ఆధునిక పోకడలకు పోయి నేటి విద్యార్థులు తెలుగు భాషపై పట్టు కోల్పోతున్నారు. టీవీ, సినిమాల్లో చూసి తెలుగు మాట్లాడటం నామోషీగా భావిస్తున్నారు. ఆ భావన పోయి తెలుగు భాషపై పట్టు సాధించాలంటే ప్రభుత్వ పాఠశాలలతోపాటు, ప్రైవేటు పాఠశాలల్లో కూడా తెలుగు భాషా ప్రాధాన్యతను తెలియజేసే విధంగా ప్రణాళిక రూపొందించాలి.

తెలుగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

నాగమణి, తెలుగు ఉపాధ్యాయురాలు జగన్నాథపురం



మేం చదువుకునే రోజుల్లో తెలుగుబాష అంటే మాతృభాష అనే భావన ఉండేది. దానికి తగ్గట్టే చదువులో తెలుగుభాషపై పట్టు సాధించగలిగే వారం. నేటి విద్యార్థుల్లో ఆ భావన కొరవడుతోంది. నా మాతృభాష అనే భావన రావాలంటే ప్రభుత్వ పాఠశాలలతో పాటు, ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు పాఠ్యాంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించి దానికి ప్రాధాన్యం ఇస్తే తెలుగుపై దృష్టి సారిస్తారు.

- తాడేపల్లిగూడెం రూరల్

తెలుగును బతికించుకోవాలి

తాడికొండ నరసింహరావు, తెలుగు భాషా పండితుడు



మూడవ శతాబ్ద కాలం నుంచే తెలుగు భాష రూపాంతరం చెందుతూ వస్తున్నది. అష్టా వధాన ప్రక్రియ కేవలం తెలుగుభాషలో మాత్రమే గల అద్భుతమైన భాష. అయితే నేటి కాలంలో తల్లిదండ్రులు పిల్లలు తెలుగు మాట్లాడితే అవమానకరంగా భావించడం బాధాకరం. తెలుగు భాష కంటి వంటిది. పరభాష కళ్ళ జోడు వంటిది. కళ్ళు ఉంటేనే కళ్ళజోడు అవసరం అనే విషయం గమనించాల్సి ఉంది. తెలుగు సంప్రదాయాలను,తెలుగు భాషను బతికించుకోవాల్సిన అవసరం విద్యార్థులపై ఉంది.

తెలుగుపై చిన్నచూపు

గెడ్డం రామారావు, తెలుగు పండితుడు




అగ్రదేశాల్లో తెలుగు భాష దినోత్సవాలు జరిపి మాతృభాషను ప్రోత్సహిస్తుంటే, స్వదేశంలో తెలుగుకు చిన్నచూపు లభించడం అత్యంత శోచనీయం. రానున్న రోజుల్లో తెలుగు నేర్చుకోవాలంటే ఇతర దేశాలకి వెళ్ళాలేమో.. ప్రభుత్వాలు తెలుగు భాషపై తక్కువ మక్కువతో ఉన్నాయి. నీతి శతక పద్యాలు పిల్లలకు బోధించే అవకాశం నేటి పాఠ్యాంశాల్లో ఉండటం లేదు.

- జంగారెడ్డిగూడెం టౌన్

అక్షరాలపై పరిజ్ఞానం ఏదీ

ప్రభాకర్‌శాస్త్రి, ఎస్‌టీవీఎన్ స్కూల్, పెంటపాడు



విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే తెలుగు అక్షరాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించాలి. కొంత మంది పిల్లలు 6వ తరగతి వరుకూ వచ్చినా కనీసం తెలుగులో రాయలేని పరిస్థితి నెలకొంది. వర్ణక్రమాన్ని సరిగా చెప్పకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు రాయడంలో దోషాలు వస్తున్నాయి. ఉచ్చారణలో శ,ష,సల తేడాలను కచ్చితంగా వివరించాలి. దీర్ఘాతుల గురించి తేడాలు, హ్రస్వము, గుణింతములు, ఒత్తులను సరిగ్గా వివరిస్తే విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించగల్గుతారు.

తెలుగును అభివృద్ధి చేయాలి

జె.విశ్వనాథ్ కుమార్,డీఆర్‌గోయింకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, పెంటపాడు



తెలుగుభాష పట్ల అంకిత భావం,మమకారం ఉండాలి. విద్యార్థులకు చిన్ననాటి నుంచే తెలుగు భాష ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని తల్లిదండ్రులతో పాటూ పాఠశాలలో గురువులు కూడా బోధించాలి. తెలుగు భాషను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలి. తెలుగును భోధనా భాషగా చదివిన వారికి సదుపాయాలు కల్పించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల తీర్పులు పూర్తిగా తెలుగులోనే ఉండాలి.

- పెంటపాడు

తెలుగును రక్షించుకోవడానికి అందరూ ఏకం కావాలి

కేవీ వర్మ, కవి, సాహితీవేత్త



ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు తెలుగు ప్రజలలో ఎన్నో ప్రతిభాపాఠవాలు వెల్లడవుతున్నాయి. చక్కటి ప్రతిభ చూపిస్తున్నారు. భాషను గౌరవిస్తున్నారు.అయితే తెలుగు ప్రాంతాల్లో ఈ అంశాలపై మరింత సమిష్టి కృషి జరగాలి. తెలుగు సంఘాలన్నీ ఏకం కావాలి. అమెరికా వంటి దేశాల్లో ఐక్యంగా ఉంటే మరి తెలుగు రాష్ట్రాల్లో కూడా అటువంటి ఐక్యత పెరగాలి. సాహిత్యం, బాలసాహిత్యం వంటివి విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళాలి. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి. అప్పుడే తెలుగు భాష పరిరక్షణ మరింత పటిష్టమవుతుంది.

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B+M]$ బి) $M = \mu_0[B+H]$
సి) $B = \mu_0[H+M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్ల అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్థ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^7 బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20
సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178
సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832
ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

110 మందికి కంటి పరీక్షలు

చింతలపూడి : స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాలకొల్లుకు చెందిన లయన్స్ రాజారమణి కంటి ఆసుపత్రి వైద్యులు కె.వెంకటేశ్వరరావు వైద్య పరీక్షలు చేశారు. మొత్తం 110 మందికి వైద్య పరీక్షలు చేసి వీరిలో 32 మందికి కంటి ఆపరేషన్‌లు చేయాలని గుర్తించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గాంధీ మాట్లాడుతూ పాలకొల్లులోని లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోలి చంద్రశేఖర్‌రెడ్డి, చిక్కాల సుధాకర్‌రావు, పులిపాటి చక్రధరరావు, కేశవరావు, టెక్నీషియన్లు గణేష్, సుబ్బారావు, అనంతకుమారి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ సర్వెంట్



నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసమే
స్వయం ఉపాధి రుణాలు

ఎం.రాజశేఖర్, ఎంపీడీవో, చింతలపూడి

" నిరుద్యోగ యువత కోసమే స్వయం ఉపాధి సోపానం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నాం. వీటితో యూనిట్లు స్థాపించి ఆర్థికాభివృద్ధి సాధించాలి. ప్రభుత్వం సబ్సిడీతో కూడా కొంత వెసులుబాటు కల్పిస్తోంది. యూనిట్లు స్థాపించకుండా కేవలం సబ్సిడీ కోసం దుర్వినియోగం చేసి ఇతరులు రుణాలు పొందే అవకాశం లేకుండా చేయొద్దు. మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా వచ్చే సబ్సిడీతో సుమారు 62 యూనిట్లకు ప్రస్తుతం మంజూరయ్యే అవకాశం ఉంది. దీనికోసం 500లకు పైగా దరఖాస్తులు వచ్చాయి. యూనిట్లు స్థాపించిన వారికే రుణాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులు సూచిస్తున్నారు. "

● చింతలపూడి



ఇంకెన్నాళ్లు ?

- బస్టాండ్‌లో నిలిచిపోతోన్న వర్షపు నీరు
- పట్టించుకోని అధికారులు
- ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

చింతలపూడి : బస్టాండ్‌లను ఆధునికీకరిస్తున్నామని ప్రయాణికులకు హైటెక్ సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పే ఆర్టీసీ అధికారులు నియోజకవర్గ కేంద్రాల్లోని బస్టాండ్‌ల పరిస్థితి పట్టించుకోని పరిస్థితి నెలకొంది. చింతలపూడి బస్‌స్టేషన్ నిర్మించి 30 ఏళ్ల దాటినప్పటికీ బస్టాండ్ ఆవరణలో సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వర్షం కురిసినప్పుడల్లా ప్రాంగణం మొత్తం చెరువులా మారుతోంది. బస్‌ల రాకపోకలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. దీనిని పలుమార్లు అధికారులు పరిశీలించారు. గత ఏడాది ఎమ్మెల్యే సుజాత బస్టాండ్ ఆవరణలో స్థానికులతో సమావేశం నిర్వహించి, త్వరలో బస్టాండ్ సమస్యను పరిష్కరిస్తామని హామీ కూడా ఇచ్చారు. కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేశారని, అసలు సమస్య పరిష్కారం కాలేదు. వర్షాకాలం నాలుగునెలలు కూడా వర్షపు నీటి వల్ల ఆవరణ అంతా దుర్గంధంగా మారి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఇంకా ఎన్నాళ్లకు ఈ సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాక బస్టాండ్ బయట రోడ్డుపై డ్రెయినేజీలో సిల్ట్ తీయకపోవడం వల్ల ఏ కొద్దిపాటి వర్షం పడినా నీరు నిలిచిపోతుంది. పక్కనే ఉన్న రోడ్డు ద్వారా వెళ్లే ఎస్‌బీఐ నగర వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇక్కడే వ్యవసాయశాఖ కార్యాలయం, పంచాయతీ కార్యదర్శులను నియంత్రించే ఎంపీడీవో కార్యాలయం ఉన్నప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదు. పంచాయతీ అధికారులు ఇప్పటికైనా డ్రెయినేజీలో సిల్ట్ తొలగించి వర్షపునీరు పోయే మార్గం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలి..



వర్షం పడినప్పుడు బస్టాండ్‌లోకి వెళ్లాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో కళాశాలలు, పాఠశాలలు వదిలిన వెంటనే బస్టాండ్‌లోకి వెళ్లాలంటే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- నరం ముత్యాలరావు, చింతలపూడి

నీతివంతమైన పాలనకే ఓటు వేశారు : ఎమ్మెల్యే సుజాత

ఏలూరు టూటౌన్ : రాష్ట్రంలో గత మూడేళ్లలో సీఎం చంద్రబాబునాయుడు నీతివంతమైన పాలనకు నంద్యాల ప్రజలు ఓట్లు వేసి టీడీపీని గెలిపించారని ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సామాన్య ప్రజలు, పేద ప్రజలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి పనులే టీడీపీని గెలిపించాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి జరగబోయేది కురుక్షేత్ర యుద్ధమని అన్నాడని, ఈ యుద్ధంలో ధర్మమే గెలిచిందని అన్నారు. లక్ష కోట్ల అవినీతితో జైలుకు వెళ్లి వచ్చిన జగన్‌ను ప్రజలు తిరస్కరించారన్నారు. రేపు కాకినాడలో, ఎల్లుండి రాష్ట్రంలో వైసీపీ జెండాను పీకేయడం ఖాయమని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే రోజా ఓ మహిళ మాట్లాడిన తీరుగా మాట్లాడడం లేదని, ఆమె హావభావాలను చూసి ప్రజలు విస్తుపోయారన్నారు. అధికార దాహంతో ఉన్న జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేడని ఆమె జోస్యం చెప్పారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుజాత

తమ్మిలేరు నీటిమట్టం 341 అడుగులు

చింతలపూడి : చింతలపూడి సమీపంలోని నాగిరెడ్డిగూడెం వద్ద ఉన్న తమ్మిలేరు రిజర్వాయర్‌కు ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరదనీరు చేరి 341 అడుగులకు చేరుకుందని ప్రాజెక్టు ఏఈ పరమానందం తెలిపారు. ఇటీవల తెలంగాణ ప్రాంతంలోనూ వర్షాలు పడడంతో ఎగువ నుంచి వరదనీరు అధికంగా వచ్చి చేరిందన్నారు. ప్రస్తుతం సుమారు 200 క్యూసెక్కులు రిజర్వాయరులోకి వస్తోందని తెలిపారు.


మానవత నూతన కార్యవర్గం సభ్యుల ప్రమాణ స్వీకారం

తడికలపూడి 'మానవత' కార్యవర్గం

కామవరపుకోట : తడికలపూడిలో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నూతన కార్యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మానవత ప్రెసిడెంట్ ఉమ్మడిసింగ్ పార్వతీశంకర్ అధ్యక్షతన జరిగింది. మానవత జిల్లా అధ్యక్షుడు ఎ.వి.రమణమూర్తి ఆధ్వర్యంలో జిల్లా విద్యాకమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో గంగాధరప్రసాద్, నల్లూరి కాంతారావు, కర్రి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


చింతలపూడిలో టీడీపీ కార్యకర్తల ర్యాలీ


రామన్నపాలెంలో నాయకుల వేడుకలు


లింగపాలెంలో టీడీపీ నాయకుల ఆనందం

నంద్యాల గెలుపు పట్ల టీడీపీ సంబరాలు

చింతలపూడి : కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం పట్ల చింతలపూడిలో కార్యకర్తలు, నాయకులు ఆనందోత్సాహాల మధ్య మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. ఇది రాబోయే ఎన్నికలకు వైసీపీకి చెంపపెట్టుగా వ్యాఖ్యానించారు. తమ నాయకుడు సీఎం చంద్రబాబుపై లేనిపోని ప్రచారాలు చేయడం ప్రజలు సహించలేకపోయారన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలని కోరుతున్న ప్రజలకు చంద్రబాబు వల్లే సాధ్యమని, ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయని టీడీపీ మండలాధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు, చిన్నంశెట్టి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం కొత్తబస్టాండ్ నుంచి మారుతీనగర్ వరకు నినాదాలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బందెల ఆశీర్వాదం, సుందరమ్మ, దారం వీరేంద్ర, తాళ్ళూరి చంద్రశేఖర్‌రెడ్డి, మెహబూబ్ బాషా, కొత్తపూడి శేషగిరి, బోడా నాగభూషణం, మోరం ఈశ్వర్‌కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ పాల్గొన్నారు.

కామవరపుకోట మండలంలో...

కామవరపుకోట : ప్రజలకు సేవలు అందించే తెలుగుదేశంపార్టీకి నంద్యాల ఓటర్లు విజయం చేకూర్చారని టీడీపీ సీనియర్ నాయకులు కోనేరు వెంకట సుబ్బారావు అన్నారు. సోమవారం రామన్నపాలెంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు జరిపారు. కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం జడ్పీటీసీ సుధీర్‌బాబు, మద్దిపోటి నాగేశ్వరరావు మాట్లాడారు. ఎంపీటీసీ ఘంటా మాధరావు, టీడీపీ నాయకులు పసుమర్తి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

లింగపాలెం మండలంలో...

లింగపాలెం : నంద్యాల ఉప ఎన్నికల్లో సమర్థవంతమైన పాలనకే పట్టం కట్టారని ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, జడ్పీటీసీ గుత్తా పెదబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు ముసునూరి రాము అన్నారు. లింగపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తీన్‌మార్ డప్పు వాయిద్యాల మధ్య బాణసంచా కాల్చుతూ సోమవారం సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ టీడీపీ యువ నాయకుడు నందిగం సీతారాం తిలక్(బాబి), టీడీపీ నాయకులు చళ్ళగుల్ల సత్యనారాయణ చౌదరి, గరిమళ్ళ చలపతి తదితరులు పూలమాలలు వేశారు. టీడీపీ ఉపాధ్యక్షుడు అసిలేటి జయరాజు, ప్రధాన కార్యదర్శి గజ్జా వెంకటేశ్వరరావు, పామర్తి వెంకటేశ్వరరావు, చెన్ను శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


పీహెచ్‌సీలో రోగులకు పండ్లు అందజేస్తున్న జనసేన సభ్యులు

పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ

లింగపాలెం : లింగపాలెం పీహెచ్‌సీలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసేనా కార్యకర్తలు సోమవారం రోగులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జనసేనా సేవాదళ్ కమిటీ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం మండల జనసేన సేవాదళ్ కమిటీ సభ్యులుగా దాసరి వెంకటేశ్వరరావు, తాళం మల్లి, మాదాసు కృష్ణ, చల్లా నాగబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు.



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ మంగళవారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

టి.నరసాపురం, వేపుకుంట, గుర్వాయిగూడెం, తిరుమలదేవుపేట, శ్రీరామవరం, మధ్యాహ్నపువారిగూడెం, బొర్రంపాలెం, మక్కినవారిగూడెం, కొల్లువారిగూడెం, రావికంపాడు, బంధంచర్ల, జగ్గవరం, రాజుపోతేపల్లి, కామవరపుకోట, కొత్తూరు ద్వారకాతిరుమల

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు 08823 - 222340,223655,223440

ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	వీఐపీ-2
శ్రీరత్న	వివేకం
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

మీ-కోసంకు స్పందన నిల్

పెదపాడు : మీ కోసంలో అందే ప్రతి సమస్యను ఆన్ లైన్‌లో పొందుపర్చి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని పెదపాడు తహసీల్దారు జీజేఎస్‌కుమార్ తెలిపారు. పెదపాడు తహసీల్దారు కార్యాలయంలో మీ కోసం కార్యక్రమం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జీజేఎస్‌కుమార్, ఎంపీడీవో ఆశీర్వాదంతో పాటుగా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ సోమవారం జరిగిన మీ కోసంలో ఎటువంటి ఆర్జీలు రాలేదని, గ్రామాల్లో ఉండే సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తే వాటిని పరిష్కరించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



గోపన్నపాలెంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు



అప్పనవీడులో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



విజయరాయిలో నాయకుల విజయోత్సవాలు

నంద్యాల ఫలితంతో టీడీపీ శ్రేణుల జోష్...

● పలుగ్రామాల్లో టీటీపీ నాయకుల విజయోత్సవ ర్యాలీలు

దెందులూరు : తెలుగుదేశం ప్రభుత్వం పాలన, అభివృద్ధి చూసి నంద్యాల ప్రజలు ఘన విజయం చేకూర్చారని, జగన్ ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని హుందాగా ప్రవర్తించాలని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్ (మిల్లుబాబు) అన్నారు. సోమవారం దెందులూరులో మండలపార్టీ కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ధూళిపాల నాగేంద్రవరప్రసాద్, టీడీపీ నాయకులతో కలిసి అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. ఇది చంద్రబాబు ఆదర్శవంతమైన నాయకత్వానికి, పాలనకు ప్రజలు ఇచ్చిన మద్దతు అని పలువురు నేతలు అన్నారు. గోపన్నపాలెంలో పార్టీ నేత మారగాని సత్యనారాయణ, మిల్లుబాబు ఆధ్వర్యంలో, పోతునూరులో గ్రామపార్టీ అధ్యక్షుడు కోనేరు సురేష్‌బాబు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు నున్న లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీలు నిర్వహించారు.

అభివృద్ధికి, సంక్షేమానికి ఓటు

అప్పనవీడు, కలపర్రు (పెదపాడు) : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ విజయం.. రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ప్రజల తీర్పుగా గుర్తించాలని, ఈ ఉపఎన్నికలో టీడీపీ విజయం విపక్షాలకు ఒక చెంపపెట్టు లాంటిదని అప్పనవీడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వేమూరి శ్రీనివాసరావు అన్నారు. నంద్యాలలో టీడీపీ గెలుపును సాధించడంతో మండలంలోని పలుచోట్ల టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీలు సోమవారం జరిగాయి. అప్పనవీడు, కలపర్రు, వేంపాడులలో విజయోత్సవ ర్యాలీలను నిర్వహించి బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. కలపర్రులో సర్పంచి నూకల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే అది టీడీపీ వల్లనేనని, నంద్యాల ప్రజలు దీనిని గుర్తించి భారీ మెజార్టీని కట్టాబెట్టారన్నారు. వేంపాడులో సర్పంచి పామర్తి రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమని, ప్రజలంతా టీడీపీ వైపే ఉన్నారని తెలిపారు. అప్పన వీడులో సర్పంచి కొత్తూరి రంగమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు బెక్కం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విజయరాయిలో విజయోత్సవాలు

పెదవేగి : పెదవేగి మండలం విజయరాయిలో టీడీపీ శ్రేణులు సోమవారం సాయంత్రం విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి విజయంపై నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రదర్శన చేశారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీ.రామారావు విగ్రహానికి పూలమాలవేసిన నాయకులు ఆపై గ్రామంలో విజయోత్సవ నినాదాలు చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రావి పాటి పిచ్చియ్యచౌదరి, ఈడ్పుగంటి నాగభూషణం, బిర్లంగి పెద్దులు, రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ వాయిస్



సురక్షితమైన నీటిని అందించేందుకు చర్యలు

కేవీ సత్యప్రసాద్,
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పెదవేగి

" వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా పటిష్టచర్యలు తీసుకున్నాం. తాగు నీటి సరఫరా పైపులు లీకేజీలు ఉంటే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి, లీకేజీలను అరికడుతున్నాం. గడచిన వేసవిలో మండలంలో 9 గ్రామాల్లో తాగునీటి గొట్టపుబావులు అడుగంటాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆ బావుల సమీపంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తున్నాం. దీంతో వర్షపునీరు భూమిలోకి ఇంకి, వట్టిపోయిన బావులు తిరిగి పునరుజ్జీవనం జరిగే అవకాశం ఉంది. "

● దెందులూరు

పీవీ సింధు గెలుపునకు పూజలు

పెదవేగి: బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ. సింధు రజత పతకం అందుకున్న సందర్భంగా పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మవారి ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ రాయల విజయవెంకట భాస్కరరావు, ఈవో ఎం.అరుణ్‌కుమార్, కమిటీ సభ్యులు ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ రాయల విజయవెంకట భాస్కరరావు మాట్లాడుతూ తెలుగు తేజం పీవీ.సింధు అంతర్జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు సాధిస్తుండటం గొప్ప విషయమన్నారు. పతకాన్ని అందుకున్న సింధు మన తెలుగమ్మాయి కావడం మనందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.



ఉపాధి సోపానం ఇంటర్వ్యూలో పాల్గొన్న ఎంపీపీ బక్కయ్య

యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

పెదవేగి : నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య చెప్పారు. స్వయం ఉపాధి సోపానంలో భాగంగా పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన అభ్యర్థుల ముఖాముఖిలో ఎంపీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి మార్గాలను చూపించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. యువత ఉపాధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా అభివృద్ధిని అందుకోవాలని ఆయన సూచించారు. యువత చేతుల్లోనే సామాజిక అభివృద్ధి ఆధారపడి ఉందని ఆయన పేర్కొన్నారు. స్వయం ఉపాధిలో తీసుకున్న రుణాలు సద్వినియోగమైనప్పుడే ఆర్థికాభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకుడు ఎస్.రవిప్రసాద్, కవ్వగుంట, జగన్నాధపురం, బి.సింగవరం, భోగాపురం గ్రామాలకు చెందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

మీ-కోసంలో దరఖాస్తుల స్వీకరణ



మీకోసంలో దరఖాస్తులు అందుకుంటున్న తహసీల్దార్ సత్యనారాయణ

దెందులూరు : మీకోసంలో ఎక్కువగా ఇళ్ళు, ఇళ్ళస్థలాలకు సంబంధించిన దరఖాస్తులు వస్తున్నాయని, ప్రతీ దానిని ఆన్ లైన్ చేసి అర్హులో కాదో తేల్చేందుకు ప్రభుత్వం సంబంధిత శాఖలకు బదిలీ చేస్తుందని దెందులూరు సత్యనారాయణ, ఎంపీడీవో వేణుగోపాల్ అన్నారు. సోమవారం మీ-కోసం కార్యక్రమంలో భాగంగా పలువురు ఇళ్ళు, ఇళ్ళస్థలాల కోసం ఎంపీ డీవో, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం మండలంలోని పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై మండలస్థాయి అధికారులతో సమీక్షించారు.

హుండీ ఆదాయం రూ. 12.73 లక్షలు

పెదవేగి : పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మవారి ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ ఏలూరు డివిజన్ ఇనస్పెక్టర్ కోటిపల్లి అనూరాధ పర్యవేక్షణలో ఆలయ కమిటీ ఛైర్మన్ రాయల విజయవెంకట భాస్కరరావు, కార్యనిర్వహణాధికారి ఎం.అరుణ్‌కుమార్‌ల సమక్షంలో హుండీలను లెక్కించారు. 3 నెలలకు సంబంధించి మొత్తం ఆదాయం రూ.12,73,768 వచ్చిందని ఈవో అరుణ్‌కుమార్ తెలిపారు. ఇందులో నోట్ల రూపంలో రూ.11,87,730 , కాగా నాణేలు రూపంలో రూ.86,038లు వచ్చాయని ఆయన చెప్పారు.

వైభవంగా సాగుతున్న ఉత్సవాలు



ముండూరు సాయిబాబా ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పెదవేగి : గణేష్ నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని పెదవేగి మండలంలో వాడవాడలా గణపతి నవరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ వీధి వీధినా ఏర్పాటు చేసిన గణనాధుడ్ని భక్తిశ్రద్ధలతో పూజించారు. ముండూరు శ్రీసాయిబాబా ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన 11 అడుగుల వినాయకుడికి సోమవారం ఉదయం భక్తులు ప్రత్యేకపూజలు జరిపి, ప్రసాదాలను సమర్పించారు. అలాగే ప్రతిచోట ఏర్పాటు చేసిన వినాయకునికి భక్తులు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు సమర్పించారు.

ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

దెందులూరు : ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి సంక్షేమంతోపాటు పేద, మధ్యతరగతి, యువత, చేతివృత్తుల వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం పెద్ద సంఖ్యలో రుణాలు అందించి ఆర్థికంగా చేయూతను అందిస్తోందని దెందులూరు ఎంపీపీ పప్పుల సుశీల, జడ్పీటీసీ ముమ్మడి సక్కుకుమారి అన్నారు. సోమవారం దెందులూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, కాపు, మైనార్టీలకు సంబంధించి సహకార సంఘాల పరిధిలోని లబ్ధిదారులకు ముఖాముఖి ఇంటర్వ్యూలు రాత్రి 8 గంటల వరకు నిర్వహించారు. దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యలో ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

ప్రజలకు సత్వర సేవలు అందించాలి

పెదపాడు : రెవెన్యూ పరంగా ఉండే అన్నిరకాల సేవలను సత్వరం అందించాలని జాయింట్ కలెక్టర్ పి.కోటేశ్వరరావు సూచించినట్లు పెదపాడు తహసీల్దారు జీజేఎస్ కుమార్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు కుమార్ మాట్లాడుతూ మీకోసం వినతులు, వాటిని ఆన్‌లైన్ చేయడం, మీ సేవల ద్వారా అందే సర్వీసులు, ఈ-పాస్ పుస్తకాలు, ఈ-పోస్, భూమిశిస్తు తదితర అంశాలపై సమీక్షించారని చెప్పారు. రెవెన్యూ అధికారులు ఎల్లప్పుడూ గ్రామాల్లో అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారన్నారు.

పంట బోదెలోకి దూసుకుపోయిన లారీ

అందేఖాన్‌చెరువు (పెదపాడు) : చేపల చెరువులకు మేత లోడుతో ఏలూరు నుంచి పెదపాడు వైపు వస్తున్న లారీ సోమవారం ఉదయం అదుపు తప్పి అందేఖాన్‌చెరువు వద్ద రోడ్డు మార్జిన్‌లో పంటబోదెలోకి ఒరిగిపోయింది. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. దీంతో ఏలూరు, పెదపాడు వైపు రాకపోకలు నిలిచిపోయాయి. పాఠశాల, కళాశాలలకు వెళ్లే సమయం కావడంతో విద్యార్థులతో పలువురు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.




రామారావుగూడెంలో రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

చిన్నారులకు వ్యాక్సిన్‌తో రక్షణ

దెందులూరు : చిన్నారులకు తట్టు-పొంగు రాకుండా ముందు జాగ్రత్తగా ప్రతీ ఒక్కరూ రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని పోతునూరు ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు డాక్టర్ జ్యోతి, దెందులూరు వైద్యుడు డాక్టర్ స్వరూప్ అన్నారు. సోమవారం మేదినరావుపాలెం, రామారావుగూడెం గ్రామపరిధిలో ప్రభుత్వపాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పొంగు, తట్టు రాకుండా రుబెల్లా వ్యాక్సిన్‌ను అందజేశారు. చల్లచింతలపూడి, తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్ల ఆధ్వర్యంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు రుబెల్లా వ్యాక్సిన్‌ను అందించారు.

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపొడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!




కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది..



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:
1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:
1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



'దేశం'లో జోష్



భీమవరం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, తోట భోగయ్య, కోళ్ళ నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు

(మొదటి పేజీ తరువాయి)

సాగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కీర్తిస్తూ నినాదాలు చేశారు. వైసీపీ ఖాళీ అంటూ నాయకులు వ్యాఖ్యలు చేశారు. వైసీపీ గెలుపు ఖాయమని పందా లు కట్టిన వారంతా నిలువునా మునగ్గా.. గెలిచిన వారి ఆనందానికి హద్దే లేకుండా పోయింది. తెలుగు దేశంకు 30 వేల ఆధిక్యం ఖాయమని ఎన్నికల ఓటింగ్ సరళిని అంచ నా కట్టి అప్పటికప్పుడు పందాలు కాసిన వారు ఉన్నారు. భీమవరం రెండో పట్టణంలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారికి పందెంలో రూ.2 కోట్లు లభించినట్లు సమాచారం. హోటల్ వ్యాపారులు, పార్టీ నాయకులు, రియల్ వ్యాపారులు ఇలా వివిధ రంగాలకు చెందిన వారు నంద్యాలపై భారీగానే బెట్టింగులు కాశారు. ముఖ్యపట్టణాలతో పాటు మండలాల్లోనూ తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి. నంద్యాల లో గెలుపు ఎవరిదనే టెన్షన్ తీరిపోయిన దరిమిలా వీరంతా వయస్సుతో సంబంధం లేకుండా వీధుల్లో నృత్యాలు చేశారు. తెలుగుదేశం పతాకాలను చేపట్టి కుర్రకారు బైక్‌ల మీద చెలరేగిపోయారు. ఒకవైపు వర్షం పడుతున్నా ఖాతరు చేయకుండా ప్రదర్శనలు సాగాయి.

నంద్యాలలో అత్యధిక మెజార్టీ సాధించడం ఒక ఎత్తయితే.. వైసీపీ మట్టి కరవడం పట్ల కామెంట్లు వెలువడ్డాయి.

ఏలూరు నగరంలో మేయర్ నూర్జహాన్ పెదబాబు నాయకత్వంలో పాతబస్టాండ్ నుంచి ఫైర్‌స్టేషన్‌లోని ఎన్‌టీఆర్ విగ్రహం వరకు పెద్దఎత్తున ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. అభివృద్ధి, సంక్షేమంవైపు ప్రజలు అనుకూలంగా స్పందించారు. తెలుగుదేశంకు ఎదురులేదని నిరూపించారని మేయర్ నూర్జహాన్ వ్యాఖ్యానించారు. వివిధ డివిజన్లలోనూ సంబరాలు జరిగాయి. పాలకొల్లులో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు నాయ కత్వంలో గాంధీ విగ్రహాల సెంటర్‌లో సంబరాలు నిర్వహించారు. వీటిలో పెద్దసంఖ్యలో కార్యకర్తలు ఉత్సాహంతో పాల్గొన్నారు. 'పార్టీ కోసం ఒకవైపు ప్రభుత్వ పరంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కంటి మీద కునుకు లేకుండా పనిచేస్తున్నారు. నంద్యాలలో వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడారు. ఓటు రూపంలో వీటిని తిప్పికొట్టడమే కాకుండా తెలుగుదేశంకు భారీ మెజార్టీ ఇచ్చారు' ఎమ్మెల్యే రామా నాయుడు వ్యాఖ్యానించారు. అవినీతి ఊబిలో కూరుకుపోయినవారే ఎడాపెడా మాట్లాడారు. ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనితీరుకు నిదర్శనంగా నంద్యాల వాసులు సరైన తీర్పునిచ్చారు.. ఏలూరులో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పీతల సుజాత వ్యాఖ్యానించారు. తణుకు, చింతలపూడి, గోపాలపురం, నరసాపురం, కొవ్వూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో టీడీపీ శ్రేణులన్నీ ఉత్సా హంతో సంబరాలు చేసుకున్నాయి. భీమవరంలో కార్యకర్తలు ఉత్సాహానికి హద్దే లేకుండా పోయింది. భారీ ప్రదర్శన చేసి.. తెలుగుదేశం సత్తా ఏపాటిదో తెలిసిందా అంటూ కార్యకర్తలు నినదించారు. దాదాపు అన్ని నియోజక వర్గాల్లోనూ కార్యకర్తలంతా బైక్ ర్యాలీలతో అదరగొట్టారు. ఇప్పటికే కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల పర్యవేక్షణలో ఉన్న ఎమ్మెల్యేలు ఆరిమిల్లి రాధాకృష్ణ, గన్ని వీరాంజనేయులు, శివ రామరాజు, బడేటి బుజ్జి నంద్యాల ఫలితంపై హర్షం వ్యక్తం చేశారు.



పాలకొల్లులో విజయోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల



ద్వారకాతిరుమల మండలం రాళ్ళకుంటలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి విజయసంకేతం చూపిస్తున్న ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి, నాయకులు

మంత్రులు పితాని సత్యనారాయణ, కె.,ఎస్.జవహర్ సైతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమానికి నంద్యాల వాసులు మద్దతు ప్రకటించారంటూ వ్యాఖ్యానించారు. నంద్యాలలో పార్టీ గెలుపు వైసీపీకి గుణపాఠం కావాలి. కాకినాడలోనూ ఇదే సత్తా చూపిస్తామంటూ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్ అన్నారు. పేదల పక్షాన నిత్యం నిలబడి ఉండే తెలుగుదేశంకు నంద్యాల తీర్పు మరింత ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో 27 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం 2019 ఎన్నికలకు శుభారంభమని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్, గోపాలపురం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి కలియుగ భస్మాసురుడిలా ప్రవర్తిస్తున్నారని, అతను వాడిన పదజాలమే అతని పతనానికి నాంది అని అన్నారు. రాళ్ళకుంటలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి, పెద్ద కేక్‌ను కట్ చేసి ఆనందోత్సాహాలు పంచు కున్నారు.

ఆ.. వ్యర్థాలతో ఎరువు

నరసాపురం : ఇళ్లల్లో నిండిన సెప్టిక్ ట్యాంకు మల వ్యర్థాలను సేకరించే ట్యాంకులు వాటిని నదులు, మురుగు కాల్వలు, ఖాళీ ప్రదేశాల్లో విడిచి పెడు తున్నాయి. దీనివల్ల భూగర్భ జలాలు, నదులు, నీరు కలుషితం అవుతున్నాయి. ప్రజలు టైఫాయిడ్, లివర్ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. దేశవ్యాప్తంగా నెలకొన్న ఈ సమస్యకు చెక్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన మలవ్యర్థ శుద్ధి పార్కును ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ బాధ్యతను స్వీకరించిన స్వచ్ఛాంధ్ర మిషన్ నరసాపురం పట్టణాన్ని ఎంపిక చేసింది. పురపాలక సంఘం ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు స్మృతివనం వద్ద స్థలాన్ని కేటాయించింది. అమెరికాకు చెందిన బిల్‌గేట్స్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులను అస్కి సంస్థ చేపట్టింది. సుమారు రూ.1.25 కోట్లతో ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారు.

దేశంలోనే తొలి పైలెట్ ప్రాజెక్టు ఇదే...

స్వచ్ఛాంధ్ర మిషన్ వీసీ డాక్టర్ వెంకట్రావు

ఇక్కడ జరుగుతున్న పనులను సోమవారం రాష్ట్ర స్వచ్ఛాంధ్ర మిషన్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ తరహా ప్లాంట్ ప్రస్తుతం అమెరికాలోని స్లీయాటాలో ఉందన్నారు. థర్మల్ ప్రక్రియతో వ్యర్థాలను బొగ్గు రూపంగా మారుస్తుందన్నారు. ట్యాంకులు తీసుకొచ్చే మల వ్యర్థాలను ముందుగా పార్కు ప్రాంగణంలోకి ట్యాంక్‌లోకి దిగుమతి చేస్తామన్నారు. సుమారు 700 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఈ వ్యర్థాన్ని పూర్తిగా ఖననం చేస్తామన్నారు. ఇలా బొగ్గుగా మారిన ఖననాలను మొక్కలకు ఎరువులుగా వాడవచ్చన్నారు. సెప్టిక్‌ల వద్ద నుంచి ఎటువంటి రుసుం వసూలు చేయమన్నారు. కేవలం పర్యావరణ పరిరక్షణ కోసం స్వచ్ఛభారత్ ఈ ప్రాజెక్టును చేపట్టిందన్నారు.

ముందుకొస్తున్న సంస్థలు

పూర్తి అధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు బిల్‌గేట్స్, బిగాన్, సీడీపీ వంటి సంస్థలు ముందుకొస్తున్నాయన్నారు. ఇవి కాకుండా హైదరాబాద్‌లోని స్టాఫ్ అడ్మినిస్టేటివ్ కళాశాల సిబ్బందితోపాటు అమెరికాకు చెందిన విద్యార్థులు ముందుకొస్తున్నారన్నారు. ఇక్కడ విజయవంతం అయితే రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లు, పురపాలక సంఘాల్లో వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. దీనివల్ల ఏ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాలు ఎక్కడ విడిచిపెట్టాలన్న సమస్య ఉండదన్నారు. ఇప్పటికే అమెరికాకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఈ ప్లాంట్‌కు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు విచ్చేశారన్నారు.

వచ్చే నెల 21న ట్రయల్ రన్

వచ్చే నెల 21న ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్టు డాక్టర్ వెంకట్రావు చెప్పారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అతిథిగా విచ్చేస్తారన్నారు. ఒకవేళ సీఎం రాని పక్షంలో మంత్రి నారాయణతోపాటు జిల్లాలోని ఇతర మంత్రులు వస్తారన్నారు. చైర్‌పర్సన్ రత్నమాల, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, కమిషనర్ రమణ, మహిళ కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు అబిదా సుల్తానా, బళ్ళ వెంకటేశ్వరావు, తిరుమాని శశిదేవి, పెదసింగ్‌మణి, టీడీపీ నాయకులు వాతాడి ఉమా, చెరుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



స్మృతివనంలో చైర్‌పర్సన్ కౌన్సిలర్లతో కలసి పరిశీలిస్తున్న డాక్టర్ వెంకట్రావు

అనర్హులెవరు ?



కుక్కునూరు పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వాసితుల ఎదురుచూపు (ఫైల్)

(కుక్కునూరు/వేలేరుపాడు) : సస్పెన్స్‌కు తెరపడనుంది. పోలవరం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి సంబంధించి అనేక వడపోతలు, ఏరివేతల అనంతరం మంగళవారం తుది జాబితా విడుదలకు అధికారులు చర్యలు తీసుకున్నారు. రెండున్నర నెలలుగా తుదిజాబితా ఎప్పుడు విడుదల చేస్తారా ? అని ఎదురు చూసిన నిర్వాసితులకు తాము అర్హులమో కాదోనని టెన్షన్ మొదలైంది. కేఆర్ పురం ఐటీడీఏ నుంచి కుక్కునూరు, వేలేరుపాడు మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు జాబితాలు వచ్చాయి. ఈ మండలాల్లోని 24 పంచాయతీ కార్యాలయాల్లో నిర్వాసిత కుటుంబాల వివరాలతో కూడిన జాబితా మంగళవారం అందుబాటులో ఉంచనున్నారు. రెండు మండలాల్లో అన్ని గ్రామాలలోని నిర్వాసితులను పరిగణనలోకి తీసుకున్నారు. నిర్వాసిత కుటుంబాల్లో ఇతర కులాల వారికి రూ.6.36 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.6.86 లక్షలు పరిహారంగా ప్రభుత్వం అందించనుంది. ప్రతి నిర్వాసిత కుటుంబానికి రూ.2.84 లక్షలతో ఇల్లు నిర్మించి ఇవ్వనుంది. ఇందుకు రెండు మండలాల్లో 29,545 నిర్వాసిత కుటుంబాల వివరాలు తొలుత జాబితాలో చేర్చి విడుదల చేర్చారు. జూన్ 12 నుంచి 25 వరకు గ్రామసభలు నిర్వహించి అనర్హులు ఉంటే తన వాట్సాప్ నెంబరుకు సమాచారం ఇవ్వాలని, కుక్కునూరు సబ్ కలెక్టర్ షన్‌మోహన్ ప్రకటించారు. ఇందుకు నగదు బహుమతి ఇస్తానని వెల్లడించడంతో ఆయన వాట్సాప్‌కు వేలాదిగా ఫిర్యాదులు వెళ్ళాయి. దీనిపై మరింత లోతుగా పరిశీలన జరిపి అనర్హుల ఏరివే తకు శ్రీకారం చుట్టారు. వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో సుమారు 4,200 మంది అనర్హులను గుర్తించి జాబితా నుంచి తొలగించినట్టు సమాచారం.

రెండు నెలలుగా ఎదురుచూపులు

పునరావాసం పరిహారం అందించటానికి లబ్ధిదారుల ఎంపికపై రూపొందించిన జాబితా కోసం నిర్వాసితులు రెండు నెలలుగా ఎదురుచూస్తున్నారు. జూన్ చివరి నాటికి జాబితా రూపొందించటం పూర్తయినప్పటికీ భూసేకరణాధికారి షన్మోహన్ సీఆర్‌డీఏకు బదిలీ కావడంతో జాబితా విడుదలలో జాప్యం జరిగింది. వారం రోజుల క్రితం జిల్లా జాయింట్ కలెక్టర్ కోటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. దీంతో జాబితాను విడుదలకు చర్యలు ప్రారంభించారు. తొలుత లబ్ధిదారుల ఆధార్ నెంబరుకు లింక్ చేసి ఆన్‌లైన్ ద్వారా జాబితాను విడుదల చేయాలని నిర్ణయించారు. దీంతో ప్రతి ఒక్కరు ఆన్‌లైన్‌లో తమపేరు జాబితాలో ఉందో లేదో సులభంగా తెలుసు కుంటారని అధికారులు ఆలోచించారు. పాతపద్ధతి ద్వారానే పంచాయతీ కార్యాలయాల్లోనే నిర్వాసితులకు అందుబాటులో ఉంచాలనే నిర్ణయం తీసుకున్నారు.

4,200 మంది ఏరివేత

పెళ్లి అయ్యి అత్తారింటికి వెళ్లిన యువతులు, మహిళలను జాబితా నుంచి తొలగించారు. స్థానికంగా రేషన్, ఆధార్, ఓటరు కార్డులాంటి గుర్తింపు కార్డులు ఉన్నప్పటికీ ఇతర ప్రాంతాలలో చిన్నచిన్న, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటున్న వారిని జాబితాలో తొలగిం చారనే సమాచారం వస్తోంది. స్థానికులు కాకపోయిన ప్పటికీ రేషన్, ఓటరు కార్డులు పొందిన వారిని గుర్తించారు. స్థానికంగా ఉన్న వారికే పాధాన్యం ఇస్తూ బయట ఉంటున్న వారికి ఏ మాత్రం పాధాన్యత ఇవ్వకపోవడంతో దాదాపు నాలుగు వేల రెండు వందల మందికి పైగా తొలగించినట్టు సమాచారం.

గ్రీవెన్స్‌లో అర్హులకు అవకాశం

జాబితా విడుదల అనంతరం స్థానికంగా ఉంటున్న వారి పేరు లేకుంటే గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పునరావాస సర్వే సమయానికి పెళ్లి కానీ యువతులకు, పెళ్లయి భర్త విడిచి పెట్టడంతో పుట్టింట్లోనే ఉంటున్న వారికి అవకాశం కల్పిస్తామని.. అటువంటి వారు జాబితా నుంచి తొలగించబడినా దరఖాస్తు చేసుకుంటే లబ్ధిదారుల జాబితాలో చేర్చనున్నారు. పునరావాస జాబితా విడుదల కానున్న నేపథ్యంలో నిర్వాసితుల్లో టెన్షన్ మొదలైంది. ఎవరి పేర్లు ఉన్నాయో.. ఎవరి పేర్లు తొలగించబడ్డాయో అనే ఆలోచన చేస్తున్నారు.

డీఎంహెచ్‌వోకు చార్జిమెమో ?

ఏలూరు అర్బన్/లింగపాలెం : విధి నిర్వహణలో బాధ్యతా రాహిత్యంగా ఉంటున్నారనే కారణాలపై డీఎంహెచ్‌వో డాక్టర్ కె.కోటేశ్వరిపై కలెక్టర్ కె.భాస్కర్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం పీహెచ్‌సీలో నిండు గర్భిణి శిశువుతో సహా మృతి చెందిన సంఘటనపై తక్షణ చర్యలు చేపట్టేందుకు డీఎంహెచ్‌వో అందుబాటులో లేని విషయం జిల్లా యంత్రాంగం సీరియస్‌గా తీసుకుంది. కలెక్టర్ అనుమతి లేకుండా కేవలం ఈ-ఫైలింగ్ విధానంలో మూడురోజులు సెలవు పెట్టి ఆమె చిత్తూరు వెళ్లినట్టు గుర్తించారు. దీంతో పాటు ద్వారకాతిరుమల మండలంలో ఇటీవల డిఫ్తీరియా ప్రభావంతో సంభవించిన దుష్పరిణామాలపై కూడా ఆమె సరిగా స్పందించలేదన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే డీఎంహెచ్‌వోపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధమైనట్టు సమాచారం. విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా ఉంటున్నారనే కారణంపై ఆమెకు చార్జిమెమో ఇచ్చే అవకాశాలు ఉన్నట్టు తెలిసింది.

పరారీలో వైద్యాధికారి మోజెస్..

ధర్మాజీగూడెం పీహెచ్‌సీలో గర్భిణి దేవరపల్లి విజ్ఞేశ్వరి మృతి చెందిన నేపథ్యంలో డాక్టర్ మోజెస్ వినయ్‌కుమార్, నర్సులు వెంకట కనకదుర్గ, పి.రత్నకుమారి, ఎం.గంగారత్నంలపై మృతురాలి భర్త తంబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. డాక్టర్ మోజెస్ పరారీలో ఉన్నాడని వైద్యాధికారి నివాసం కరీంనగర్ జిల్లా జగిత్యాల కావడంతో పోలీసులు అక్కడకు వెళ్లారని అయితే అక్కడ కూడా ప్రస్తుతం లేడని తెలిపారు. వైద్యాధికారి అరెస్టు అనంతరం నర్సులైన వెంకట కనకదుర్గ, పి.రత్నకుమారి, ఎం.గంగారత్నంలను అరెస్టు చేస్తామన్నారు. కలెక్టర్ భాస్కర్.. డాక్టర్ మోజెస్‌ను సస్పెండ్ చేసినట్టు సమాచారం.

సీఆర్ఆర్‌లో అండర్-19 జిల్లా క్రీడా జట్ల ఎంపికలు

ఏలూరుఅర్బన్ : జూనియర్ కళాశాలల ఆటల పోటీలు, అండర్-19 జిల్లా జట్ల ఎంపికలు సోమవారం సీఆర్‌రెడ్డి అటానమస్ కళాశాలలో జరిగాయి. టెన్నీకాయిట్ జిల్లా సింగిల్స్ విభాగంలో విజేతగా భీమడోలు ఎస్‌వీ కళాశాల విద్యార్థి టి.ఫణీంద్ర, దుంపగడప ఏకేపీఎస్ జూనియర్ కళాశాల విద్యార్థి ఒ.పోతురాజు రన్నర్‌గా నిలిచారు. టెన్నీకాయిట్ డబుల్స్‌లో ధర్మాజీగూడెం శ్రీసాయి జూనియర్ కళాశాల విద్యార్థి, రన్నర్‌గా దుంపగడప ఏకేపీఎస్ జూనియర్ కళాశాల విద్యార్థి నిలిచారు. బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో తణుకు మారుతి జూనియర్ కళాశాల విద్యార్థి కేఎన్‌వీఎస్ సూర్య, రన్నర్‌గా తణుకు శ్రీసాయి జూనియర్ కళాశాల విద్యార్థి పి.శేషసాయి ఎంపికయ్యారు. వీరితోపాటు జిల్లా హాకీ బాలికల జట్లు, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, బాడీ బిల్డింగ్, వెయిట్‌లిఫ్టింగ్ విభాగాల్లో క్రీడాకారుల ఎంపిక జరిగింది. కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వీరభద్రరావు, కరస్పాండెంట్ రామ్‌ప్రసాద్, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బడేటి వెంకటరామయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ ఎ.సత్యనారాయణ, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఐజాక్, వ్యాయామ అధ్యాపకుడు వీఎస్‌వీఎస్ బాపూజీ, వరప్రసాద్, కనకారావు, నాగమణి, పి.శ్రీనివాసులు, జయకుమార్, రాజు పాల్గొన్నారు.

ఆంధ్ర సీనియర్స్‌కు టీమ్ ఛాంపియన్ షిప్

ఉత్కంఠభరితంగా సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ పోటీలు

భీమవరంఅర్బన్ : ఆంధ్ర జట్టు టీమ్ ఛాంపియన్ షిప్‌ను సాధించింది. పట్టణంలో కాస్మోపాలిటిన్‌క్లబ్‌లో జరుగుతున్న గోకరాజు రంగరాజు మెమోరియల్ 73వ సౌత్‌జోన్ ఇంటర్ అంతర్‌రాష్ట్ర బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. సీనియర్స్ విభాగం ఫైనల్స్‌లో కేరళ జట్టుపై ఆంధ్ర జట్టు 3-1 స్కోరుతో గెలుపొందింది. కాగా జూనియర్స్ విభాగం ఫైనల్స్‌లో ఆంధ్ర జట్టుపై కేరళ జట్టు విజయం సాధించింది. గెలుపొందిన విజేతలకు రూ. 35 వేలు బహుమతిని కాస్మో పాలిటిన్ స్పోర్ట్స్ మెంబర్స్ అందజేశారు. మంగళవారం నుంచి వ్యక్తిగత ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమవుతాయి.





మెన్స్ డబుల్స్, ఉమెన్ సింగిల్స్ ఆడుతున్న క్రీడాకారులు

ఎక్సైజ్ దాడులు

ఇద్దరి అరెస్ట్

8 మద్యం బాటిళ్లు స్వాధీనం

ఏలూరుక్రైం : జిల్లాలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్టు సోమవారం ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వై.బి.భాస్కరరావు తెలిపారు. జిల్లాలో ఉన్న 48 మండలాల్లో ఎక్సైజ్‌శాఖ అధికారులతో మండల కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ కమిటీలు కూడా నియమించి నిఘా ఏర్పాటు చేశామన్నారు. నాటు సారా తయారీ, విక్రయాలు, తయారీకి అవసరమైన ముడి పదార్థాలు విక్రయించే వారిపై కూడా నిఘా ఏర్పాటు చేశామన్నారు. అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సోమవరప్పాడు గ్రామానికి చెందిన అమేత మల్లికార్జునరావు, చింతలపూడి ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని అల్లంచర్ల కొత్తగూడెం గ్రామానికి చెందిన తాడేపల్లి నాగేశ్వరరావు అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా వారిపై ఎక్సైజ్ అధికారులు దాడి చేసి ఎనిమిది మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసినట్టు తెలిపారు.

కళారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భాస్కర నరసింహం

ఏలూరు రూరల్ : కళారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భాస్కర నరసింహం అన్నారు. హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర టెలివిజన్, నాటక రంగ అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వైఎంఎహెచ్‌ఏ హాలులో సోమవారం సాయంత్రం 'నవ్యాంధ్ర నాటకోత్సవాలు' ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కళారంగాన్ని, కళాకారులను ఆదరించాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం కర్నూలుకు చెందిన టీజీవీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో 'ప్రమీలార్జున పరిణయం' పద్యనాటకం ఆకట్టుకుంది. స్త్రీ, పురుషుల్లో ఎవరు గొప్ప, స్త్రీ గొప్పదా, పురుష శక్తి గొప్పదా, ఎవరికన్నా ఎవరు గొప్పవారు అనే ప్రశ్నకు శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన సమాధానం వృత్తాంతంతో సాగిన నాటకం రంజింపచేసింది. అనంతరం స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన 'సంభవామి' నాటకం విశేషంగా ఆకట్టుకుంది. సమాజంలోని అవినీతిని, లంచగొండితనాన్ని తరిమికొట్టాలంటే వాటిపై గళం విప్పి యుద్ధం ప్రకటించడమే మార్గం. సమాజంలో ప్రేక్షక పాత్ర విడనాడినప్పుడే సమాజం బాగుపడుతుందన్న సందేశంతో సాగిన సంభవామి ప్రేక్షకులను మైమరిపించింది. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పెదపాటి రామకృష్ణ, అధ్యక్షుడు మోదుగు కృష్ణారావు, ఎం.డి.ఖాజావలీ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



'సంభవామి' నాటికను ప్రదర్శిస్తున్న కళాకారులు

ఇరువురికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ఏలూరుఅర్బన్ : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు జిల్లాలో ఇద్దరు ఎంపికయ్యారు. అయితే అధికారికంగా కేంద్రమానవ వనరుల మంత్రిత్వశాఖ వీరి ఎంపికను ప్రకటించాల్సి ఉంది. దేవరపల్లి మండలం త్యాజంపూడి జడ్పీహైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ఆర్.లోకనాథరెడ్డి, చాగల్లు జడ్పీ హైస్కూలు సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ డి.ధర్మరాజు ఎంపికయ్యారు. వీరిద్దరిని జాతీయ అవార్డులకు సిఫార్సు చేస్తూ జిల్లా విద్యాశాఖ కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. అధికారికంగా తుది ఎంపికలను కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ మంగళవారం ప్రకటించే అవకాశం ఉంది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను రాష్ట్రపతి చేతుల మీదుగా ఢిల్లీలో బహూకరిస్తారు.

5న ఢిల్లీలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అవార్డుల స్వీకరణ

హెచ్‌ఎం లోకనాథరెడ్డికి అవార్డు..

దేవరపల్లి : త్యాజంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం లోకనాథరెడ్డికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గతంలో ఈయనకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ఇతర అవార్డులు లభించాయి. సీఎం చంద్రబాబునాయుడు, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కూడా ఆయన సేవలను గుర్తించి రెండుసార్లు సన్మానం చేశారు. ఇప్పటి వరకు ఒక రోజు కూడా పాఠశాలకు సెలవు పెట్టని లోకనాథరెడ్డి కుమార్తె వివాహం రోజున కూడా విధులకు హాజరయ్యారు. తలకు ఆపరేషన్ చేయించుకున్న రోజు కూడా సెలవు పెట్టకుండా విధులకు హాజరవడాన్ని డీఈవో గుర్తించి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు సిపారసు చేశారు.



సీఎం చంద్రబాబు నుంచి అవార్డు స్వీకరిస్తున్న లోకనాథరెడ్డి (ఫైల్)

రూ. 50 వేలు పాఠశాలకు అందజేస్తా : లోకనాథరెడ్డి

కేంద్ర ప్రభుత్వం అవార్డుతో పాటు ఇచ్చే రూ. 50 వేలు పాఠశాలకు విరాళంగా అందజేస్తాను. అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉంది. తోటి ఉపాధ్యాయులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఉన్నత శాఖాధికారులకు కృతజ్ఞతలు.

ధర్మరాజుకి అవార్డు..



చాగల్లు : చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న డి.ధర్మరాజు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. 1984లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఆయన 2010లో పదోన్నతి పొందారు. నల్లజర్ల మండలం పోతవరానికి చెందిన ఆయన తెలుగు అక్షరాలు నేర్చుకునే వారి కోసం ఒక ప్రత్యేక పుస్తకాన్ని కూడా రాశారు. పాఠశాల విద్య మధ్యలో మానేసిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మళ్లీ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేస్తుంటారు. ఇలా డ్రాపవుట్స్ లేకుండా తన వంతు కృషి చేస్తున్నారు. విద్యార్థులకు చేతి వృత్తుల్లో శిక్షణ ఇచ్చి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు. ఆయన భార్య, తమ్ముడు కూడా ఉపాధ్యాయ వృత్తిలోనే కొనసాగుతున్నారు. న్యూస్ పేపర్‌తో పలు రకాల టోపీలు, కాగితం ఫ్లవర్స్ తయారు చేయించి పాఠశాలల్లో జరిగే కార్యక్రమాల్లో వీటిని ప్రదర్శిస్తుంటారు.

చాలా సంతోషంగా ఉంది : ధర్మారాజు

పేదరికంలో పుట్టిన తనకు జాతీయస్థాయిలో అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా ఉంది. 33 ఏళ్లుగా చేసిన సేవకు ఈ రోజు గుర్తింపు లభించినందుకు సంతోషంగా ఉంది. అవార్డు వచ్చిన స్ఫూర్తితో మరిన్ని అదనపు కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తా..





ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు : రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా 'వెల్ల'కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.



పుష్పాలంకరణలో వినాయకుడు

సోమేశ్వరాలయంలో
పూల అలంకరణ

భీమవరం టౌన్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గునుపూడిలోని పంచారామక్షేత్రమైన సోమేశ్వర స్వామి ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంతోపాటు ముఖ మండపం, ఆలయంలో పూర్తిగా పూలతో అలంకరించారు. వినాయక చవితిలో భాగంగా పార్వతీ అమ్మవారి ఆలయం వద్ద ఉన్న వినాయక విగ్రహం వద్ద అర్చకులు చెరుకూరి రామకృష్ణ, కందుకూరి సోంబాబు పూజలు చేయించారు. నీరాజన మంత్రపుష్పాలతో కార్యక్రమాన్ని పరిసమాప్తి చేశారు. చైర్మన్ వేగేశ్న రంగరాజు, ఈవో కె.కేశవ కుమార్ పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలు



ఫ్యాషన్ షో అలరించిన చిన్నారులు

భీమవరం టౌన్: పట్టణంలోని 18వార్డులో పేరంటాళ్ళ చెరువు గట్టువద్ద నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో సోమవారం చిన్నారులకు ఫ్యాషన్ షో నిర్వహించారు. చిన్నారుల వస్త్రధారణ ఆకట్టుకుంది. వారు చేసిన క్యాట్ వాక్‌కు పెద్దలు సైతం ఆశ్చర్యపోయారు. ఐదేళ్ల, పదేళ్ల, 15 ఏళ్ల వయసు విభాగాల్లో పోటీల్లో నిర్వహించారు. నవచైతన్య ఫ్రెండ్స్ సర్కిల్ నిర్వహించిన పోటీల్లో చిన్న పిల్లల విభాగంలో మేకా కోహిద్, మహిళా విభాగంలో అమనాపు పద్మావతి, పురుష విభాగంలో కమిడి రవితేజ, బహుమతులను గెలుచుకున్నారు. విజేతలకు 6న బహుమతులను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యర్రంశెట్టి రాజేష్, శివప్రసాద్, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ ప్రసాదం వేలం

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 19వ వార్డులోని చైతన్య ఫ్రెండ్స్ నిర్వహిస్తున్న ఉత్సవాల్లో వరసిద్ధి వినాయక స్వామికి ప్రసాదంగా ఉంచిన లడ్డులను సోమవారం రాత్రి వేలం నిర్వహించారు. 58 కేజీల లడ్డూను తోట గణేష్ రూ. 14వేలకు, 16 కేజీల లడ్డూను దాసరి అప్పారావు 4,600 రూపాయిలకు, 11 కేజీల లడ్డును వేలం పాట నిర్వహించగా కోపర్తి కోమలి, నరహరి శెట్టి రూపారాణి 8 వేల రూపాయిలకు దక్కించుకున్నారు. 8 కేజీల లడ్డును సంకు మావుళ్వేర రావుపాడుకున్నారు. నిర్వాహకులు వారికి లడ్డూలను అందజేశారు. సుంకర నరేష్, తదితరులు పాల్గొన్నారు.

శాంతి, సహనం, స్నేహం, సహృదయం మానవతకు నిదర్శనం



సర్వమత సమ్మేళనంలో శశికాంతానంద మహరాజ్

భీమవరం టౌన్: శాంతి, సహనం, స్నేహం, సహృదయం మానవతకు నిదర్శనమని శ్రీరామకృష్ణ మఠం ప్రధాన కార్యదర్శి శశికాంతానంద మహరాజ్ అన్నారు. పట్టణంలోని శ్రీరామకృష్ణ సేవా సమితి కార్యాలయంలో పేదలకు నిత్యావసర వస్తువులు, పేద విద్యార్థులకు ఫీజ అందించే కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. మానవ జన్మ పవిత్రమైనదని, జ్ఞాన సంపద, కలిగిన మానవులు జీవన సార్థకత కోసం సామాజిక ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దానం చెయ్యడం ఒక వరమని అన్నారు. పట్టణంలో ఐవికె జగ్గరాజు కార్యక్రమాలను ఎంతో శ్రద్ధగా నిర్వహిస్తున్నారని అన్నారు. జగ్గరాజు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటే అనే భావంలో కష్టంలో ఉన్న ప్రతీవారిని ఆదుకున్నప్పుడే జీవన సాఫల్యమని అన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. డాక్టర్ విజయబాబు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో కంతేటి వెంకట్రాజు, గంధ శ్రీదేవి, పెన్మెత్స ప్రమీలా, వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, ఉద్దరాజు వేణుగోపాలరాజు, అల్లూరి సీతారామరాజు, యండగండి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా, వైజ్ఞానిక తరగతులు ప్రారంభం

భీమవరం అర్బన్: దేశ సమగ్రతను కాపాడటానికి అఖిల భారత యువజన విద్యార్థి సమాఖ్య పోరాడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ అన్నారు. పట్టణంలో 3 రోజులు పాటు జరగనున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ యువజన, విద్యార్థులు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించాలన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ మాట్లాడుతూ యువతీ, యువకులను చైతన్యపరిచి గ్రామసమస్యలపై ఏఐవైఎఫ్ పోరాడిందన్నారు. సీహెచ్ రంగారావు, ఎం.సీతారామప్రసాద్, చైట్ల విద్యాధరరావు, ఎన్ అప్పలస్వామి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఫార్మా డి తరగతులు ప్రారంభం

భీమవరం ఎడ్యుకేషన్: విష్ణు పార్మశీ కళాశాలలో బి పార్మశీ, పార్మాడి కోర్సుల మొదటి సంవత్సర విద్యా తరగతులు సోమవారం ప్రారంభించారు. చైర్మన్ కెవి.విష్ణురాజు మాట్లాడుతూ వైద్యరంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, మారుతున్న వైద్యరంగం అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులు విద్యను సముపార్జించాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ డి.బసవరాజు మాట్లాడుతూ పార్మారంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, విద్యార్థులు కాన్సెప్చువల్ లెర్నింగ్ అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ రవిచంద్రన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రసాద్, క్యాంపస్ డైరెక్టర్ ప్రసాదరాజు, పార్మశీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ కెవి.విష్ణురాజు

ఎక్సైజ్ శాఖ ఇష్టారాజ్యం

ఇష్టానుసారం దుకాణాలకు అనుమతి
ప్రజల ఆందోళన, షాపులకు సీల్

భీమవరం: మద్యం దుకాణాలు తొలగించాలంటూ ప్రజల ఆందోళన, పలుచోట్ల దుకాణాలకు సీలు వేయడంతో గందరగోళం నెలకొంది. అధికారులు ఇష్టానుసారం అనుమతులు ఇవ్వడం ఈ పరిస్థితికి కారణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పంచారామక్షేత్రమైన భీమవరం గునుపూడి సోమేశ్వరాలయానికి సమీపంలో మూడు మద్యం దుకాణాలు ఏర్పాటు కావడంతో ఉద్యమం లేచింది. గతంలో ఇక్కడ ఒక దుకాణం ఉండేది. జాతీయ రహదారిలో దుకాణాలను ఏర్పాటు చేయకూడదన్న నిబంధనల నేపథ్యంలో మరో రెండు దుకాణాలు ఆలయ సమీపానికి చేరాయి. పంచారామక్షేత్ర పవిత్రను కాపాడాలంటూ చేపట్టిన ఉద్యమంతో మూడు దుకాణాలను గతవారం సీలు వేశారు. ఇదే పరిస్థితి వీరవాసరం మండలం వడ్డిగూడెంలో కూడా నెలకొంది. దీనితో పాటు భీమవరం కొన్నిచోట్ల ఇళ్ళు, ఆలయాల సమీపంలో ఉన్న వాటిని తొలగించాలంటూ ధర్నాలు కూడా చోటు చేసుకున్నాయి. వన్‌టౌన్, టూ టౌన్‌లో మద్యం దుకాణాలున్న ప్రాంతాల జనం రగులుతూనే ఉన్నారు.

దుకాణాలకు సీలు పడటంతో వ్యాపారులు ఘొల్లుమంటున్నారు. వాస్తవానికి ప్రజలకు ఇబ్బంది లేనిచోట దుకాణాలు ఏర్పాటు చేయాలని గతంలోనే ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ప్రతిపక్ష నాయకులు ప్రకటించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ఏకపక్ష నిర్ణయాలతోనే ప్రజలు, ఆలయాలు ఉండే సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులిచ్చేశారు. భీమవరం ప్రాంతానికి సంబంధం లేని వ్యక్తి ఇక్కడ కొన్ని షాపుల ఏర్పాటులో కీలక పాత్ర వహించినట్టు తెలిసింది. ఎమ్మెల్యే, నాయకులు చెప్పిన సూచనలు పాటించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, తాము తీవ్రంగా నష్టపోతున్నామని వ్యాపారులు వాపోతున్నారు. మద్యం దుకాణాల ఏర్పాటులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగా వాటిని పరిశీలించి ఎక్సైజ్ శాఖ అధికారులు సంబంధిత దుకాణం ఏర్పాటుకు క్లియరెన్స్ ఇస్తారు. భీమవరంలో అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఉద్యమాలు తలెత్తినట్టు వ్యాపారులే చెబుతున్నారు. గతంతో పోలిస్తే మద్యం దుకాణాల ఏర్పాటుపై పెద్దఎత్తున ఉద్యమాలు జరగడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. ప్రజల నిరసనకు తలవొగ్గిన అధికారులు ఆ దుకాణాలను ప్రస్తుతానికి మూయించి వేశారు.

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం : తోట సీతారామలక్ష్మి

భీమవరం : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. కాకినాడ ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కాకినాడలో ప్రజాసౌకర్యాల కల్పన వంటి పనులకు ప్రజలకు పార్టీ పట్ల, చంద్రబాబు పట్ల అభిమానం పెరిగిందన్నారు. నంధ్యాలలో భారీ మెజార్టీతో భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించారని, అదే స్ఫూర్తి కాకినాడలో కూడా కొనసాగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఎన్ని ప్రచారాలు చేసినా టీడీపీ విజయాన్ని ఆపలేకపోయారని, ఇదే పరిస్థితి కాకినాడలో కూడా విజయానికి దోహదపడుతుందన్నారు.

పబ్లిక్ సర్వెంట్



యువత డ్రగ్స్‌కు బానిసలు అవ్వొద్దు

కె.బలరామరాజు(ఎక్సైజ్ సీఐ, భీమవరం)

ప్రస్తుతం యువత చెడు అలవాట్లకు బానిసై వారివారి జీవితాలను నాశనం చేసుకుంటున్నది. ఎన్నో ఆశలతో కుటుంబంలోని పెద్దలు వారిని చదివించి ఉన్నత స్థానాలకు పంపాలని ఆశించినప్పటికీ కొంత మంది చదువును పక్కన పెట్టి డ్రగ్స్, మత్తు పానీయాల వైపు వెళుతున్నారు. దీని వల్ల అనారోగ్య బారిన పడి మృతి చెందడమే కాక కుటుంబంలో శోకం మిగిలిస్తున్నారు. ఇంట్లో వారు పట్టించుకోకపోవడంతో యువత చెడు అలవాట్లకు బానిస అవుతుందనేది వాస్తవం. ఇంటి నుంచి పిల్లలు బయటకు వెళ్ళి ఏం చేస్తున్నారు, ఇంటికి ఎప్పుడు వస్తున్నారు, చదువు ఎలా కొనసాగుతుంది అనే దానిపై పెద్దలు కొంత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మద్యానికి బానిసై చాలా మంది జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కుటుంబాలను రోడ్డున పడేలా చేసుకోవడం సమంజసం కాదు.

● భీమవరం క్రైం

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం	:	99854 11550
,, రూరల్	:	94414 48581
,, టౌన్	:	94406 25154
,, క్రైం	:	98665 93356
,, అర్బన్	:	99481 40404
వీరవాసరం	:	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	జయజానకీ నాయక
రామకృష్ణ (కొణితివాడ)	జయజానకీ నాయక

నంద్యాలపై పోటెత్తిన పందాలు

చేతులు మారిన కోట్లాది రూపాయలు

భీమవరం : నంద్యాల ఉపఎన్నిక ఫలితం భీమవరం ప్రాంతంలో అధికార, కొందరు ప్రతిపక్ష పార్టీ అభిమానులకు సైతం సొమ్ములు తెచ్చిపెట్టింది. ఈ ఉపఎన్నికలో మెజార్టీ పైన, గెలుపుపైన కూడా వివిధ దశలపై వేలు, లక్షలు, కోట్ల రూపాయల దాకా పందాలు కాశారు. సోమవారం నాటి ఫలితాలు మొదలైన ఉదయం 10 గంటల నుంచి ఇంకా మరి కొన్ని పందాలు పెరిగాయి. భీమవరం రెండో పట్టణంలో ఒక రియల్‌ఎస్టేట్ వ్యాపారికి రూ.2 కోట్లు పందెంలో లభించిందని తెలిసింది. హోటల్ వ్యాపారులు, పార్టీ నాయకులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఇలా వివిధ రంగాలకు చెందిన వారు భారీగానే బెట్టింగులు కాశారు. దీంతో కోట్లాది రూపాయలు పందాలు చేతులు మారాయి. రూ.5వేలు నుంచి మొదలైన పందెం లక్షల దాకా వెళ్ళిపోవడంతో ఉత్కంఠ చెలరేగింది. ఎట్టకేలకు ఫలితాలు వెలువడటంతో కోట్లాది రూపాయలు చేతులు మారాయి. వందలాది మంది ఈ బెట్టింగ్‌లో పాల్గొన్నారు. ప్రధానంగా అక్కడకు వెళ్ళి కొందరు, అక్కడి వ్యాపారులతో మాట్లాడి ఇక్కడి వ్యాపారులు, అలాగే కొంతమంది సర్వే చేసుకుని ఇలా వివిధ రూపాల్లో పందాలు కాచి దక్కించుకున్నవారు ఉన్నారు. అయితే వైఎస్సార్ పార్టీపై అంచనాలు పెంచుకుని విజయం మాత్రమే లభిస్తుందని, ఏ మాత్రం మెజార్టీ రాదని కూడా పందాలు కాసిన వారంతా లక్షలు, కోట్ల రూపాయల్లో ఓడిపోయారు.

అభివృద్ధి, పరిపాలనకు పట్టం : ఎమ్మెల్యే

భీమవరం : నంధ్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీ సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి పరిపాలనకు ప్రజలు పట్టం కట్టారని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఉప ఎన్నిక విజయం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద విజయోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే రామాంజనేయులు కట్ చేసి అందరికీ తినిపించారు.



కొణితివాడలో విజయకేతనం చూపుతున్న టీడీపీ నాయకులు

టీడీపీ సంబరాలు

వీరవాసరం: నంద్యాల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించటమే కాక ఓటర్లు అత్యధిక మెజారిటీ ఇవ్వడంతో వీరవాసరం మండల గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేడుకులు నిర్వహించారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీచేశారు.ఎన్నికల ఫలితాలు ప్రకటించటంతో కొణితివాడ, గవరపేటలో బాణాసంచా కాల్చారు. మత్స్యపురిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. వీరవాసరం టీడీపీ కార్యాలయం వద్ద మండలశాఖ అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ బాణసంచా కాల్చివేడుకను ప్రారంభించారు. యరకరాజు చినబాబు, పాలా వెంకటేశ్వర్రావు, గొలగాని సత్యనారాయణ, వేగి మాధవరావ మత్స్యపురిలో గ్రామకమిటీ అధ్యక్షుడు చింతా కనకయ్య, సర్పంచ్ పిప్పళ్ళ శ్రీరామ్, పిప్పళ్ళ సత్యనారాయణమూర్తి సంబరాలు చేశారు. వీరవాసరంలో నూకల అప్పాజీ, మోపిదేవి విశ్వేశ్వర్రావు, వీరవల్లి చంద్రశేఖర్, రెడ్డి నాగరాజు,మద్దాల రాంబాబు, చందక రామ్మోహన్, నాగళ్ళ చింతారావు, మళ్ళ శ్రీరామమూర్తి, పంజా సురేష్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండలశాఖ అధ్యక్షుడు పోలిశెట్టి దాసు

అభివృద్ధికి అడ్డుపడుతున్న వైసీపీ

వీరవాసరం : వీరవాసరం మండలంలో తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు వైసీపీ నాయకులు అడ్డుపతున్నారని టీడీపీ మండల నాయకులు ఆరోపించారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ప్రభుత్వ నిధులను అభివృద్ధికి వినియోగించుకుంటూనే అభివృద్ధి జరగటం లేదని విమర్శించటం సమంజసం కాదన్నారు. సోమవారం వీరవాసం రైస్‌మిల్లర్స్ అసోషియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి సమావేశంలో పలువురు ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. స్వయం ఉపాధి సోపానం రుణం మంజూరులో ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎంపీటీసీలే దరఖాస్తుదారులుగా లబ్ధి పొందే విధంగా సిఫార్సులు చేయించుకున్నా తామేమి అడ్డుపడలేదని విమర్శించారు. ప్రజాసేవను ఉపయోగించుకుంటూ అధికారులను ఇబ్బందులకు గురిచేయటం సమజసం కాదని అన్నారు.



మీకోసంలో ఫిర్యాదు చేస్తున్న జనసేన కార్యకర్తలు

మీకోసంలో ఏడు ఫిర్యాదులు

వీరవాసరం: సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో ఏడు ఫిర్యాదులు అందాయి. జనసేన కార్యకర్తలు వినతి పత్రం అంజేస్తూ వీరవాసరం జడ్పీ హైస్కూల్, వీఈసీ జూనియర్ కళాశాల వద్ద రహదారిపై స్పీడుబేకర్‌లు ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో వాహనాలు వేగంగా వెళ్ళడం వలన విద్యార్థులు ప్రమాదానికి గురవుతున్నారని కొండ్రెడ్డి నారాయణ గిరీష్, బండారు మణికంఠ, కొల్లా సాయితేజ వినతి పత్రం ఇచ్చారు. బాలేపల్లిలో కొన్ని కుటుంబాలు మురుగునీటిని వీధిల్లోకి వదిలివేస్తున్నాయని, వర్షాకాలం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని కిత్తా దేవదాసు తదితరులు ఫిర్యాదు చేశారు. మెంటేపూడిలో ఇందిరమ్మ కాలనీకి రహదారి నిర్మాణం చేయాలని కొల్లా వెంకట్, వీరవాసరంలో రహదారి నిర్మాణంలో వివక్షత చూపుతున్నారని వేంద్ర దివాకర్ వినతులు అందజేశారు. నివాస గృహాల మధ్య కోడి మాంసం విక్రయాలను తొలగించాలని కాసాని సత్యనారాయణ, నకెళ్ళ శివరామకృష్ణ, గ్రామంలో కుక్కలు, పందులు సంచారం అధికమయిందని వాటిని నివారించాలని ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేష్ దేవర, ఎంపీడీవో బీఎల్‌వీ సుబ్రమణ్యం, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల విజయం హర్షదాయకం

భీమవరం : నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం అభివృద్ధికి ప్రతీకని భీమవరం అసెంబ్లీ వర్గ ఇన్‌ఛార్జి గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) అన్నారు. ప్రతిపక్ష పార్టీ ఎన్ని రకాలుగా ముఖ్యమంత్రిపై విమర్శలు చేసినా వాస్తవాలేమిటో అక్కడి ప్రజలకు తెలిశాయన్నారు. నంద్యాల ప్రజలు అభివృద్ధినే కోరుకుంటూ తెలుగుదేశానికి ఇంత భారీ విజయాన్ని తెచ్చి పెట్టారని బాబు అన్నారు.



వినాయకుని ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

సందడిగా గణేశ్ నిమజ్జనం

భీమవరం రూరల్ : వినాయకచవితి వేడుకల్లో సోమవారం వినాయక నిమజ్జనాలు పలు గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. తాడేరు గ్రామంలో సహకార బ్యాంకు దగ్గరలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక 34వ ఉత్సవ వేడుకల వినాయక విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. ముందుగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అందంగా అలంకరించిన వాహనంపై పురవీధుల గుండా ఊరేగించారు. ఈ ఊరేగింపులో మహిళలు వినాయక విగ్రహానికి హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపులో బుట్టబొమ్మలు, తీన్‌మార్ డప్పులు ఇలా పలు విన్యాస కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడంతో అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పంట కాలువలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.



ఊరేగింపులో విచిత్ర వేషధారణలు



ఎంపీఈవోలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

పంటకోత ప్రయోగంపై ఎంపీవోలకు శిక్షణ

భీమవరం రూరల్ : సార్వాసాగు పంటకోత ప్రయోగంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడఈఏ శ్రీనివాసరావు సూచించారు. వ్యవసాయ కార్యాలయంలో డివిజన్‌లోని ఎంపీఈవోలకు సోమవారం పంటకోత ప్రయోగంపై శిక్షణ నిర్వహించారు. ఏడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ వరిసాగులో రైతులకు అందుబాటులో ఉన్నట్టుగానే ఎంపీఈవోలు ఈసారి నుంచి పంటకోత ప్రయోగంలో కూడా కీలక పాత్ర వహించాల్సి వస్తుందని తెలిపారు. ఏఎస్‌వో రామారావు మాట్లాడుతూ పంటకోత ప్రయోగం ఏ దశలో చేయాలి, ఏ విధంగా చేయాలన్న దానిపై సూచనలు ఇచ్చారు. గ్రామాల వారీగా పంటకోత ప్రయోగం నిర్ణయించిన తేదీల ప్రకారం చేయాల్సి ఉంటుందని అన్నారు. పాలకోడేరు, వీరవాసరం, భీమవరం మండలాల ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి స్కూల్ విద్యార్థులకు వ్యాక్సినేషన్

భీమవరంరూరల్ : వ్యాక్సిన్‌పై అవగాహన చేసుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని గీతాంజలి ఇంగ్లీష మీడియం స్కూల్ కరస్పాండెంట్ గ్రంధి స్వప్న అన్నారు. సోమవారం తుందుర్రు పీహెచ్‌సి సిబ్బంది గీతాంజలి విద్యార్థులకు రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్స్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో ధర కలిగిన వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్కూల్ ప్రిన్సిపాల్ త్సవటపల్లి సాయివెంకన్నబాబు, ఇన్‌ఛార్జి అల్లుమోలు కొండలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ మురళీమోహన్

ద్వారకాతిరుమల : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎంపీ మురళీ మోహన్ అన్నారు. మండలంలోని సీహెచ్‌పోతేపల్లి గ్రామంలో 30 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, కొమ్మరలో రూ.7 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్యే ము ప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షు డు సుంకవల్లి బ్రహ్మయ్య, జిల్లా టిడిపి ఉ పాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, జడ్పీటీసీ లక్ష్మీర మణి, ఘంటా బాబ్జి, గుణ్ణం రవికుమార్ పాల్గొన్నారు.

పబ్లిక్ సర్వెంట్



ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం

కండవల్లి ప్రసాద్, విఆర్వో, దొండపూడి

ఇప్పటి వరకు 30 మంది రైతులకు ఈ పాస్ పుస్తకాలను అందజేశాం. ప్రస్తుతం ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నాం. నూతనంగా వివాహం జరిగిన వారికి రేషన్‌కార్డులను ఆన్‌లైన్ చేయిస్తున్నాం. అదేవిధంగా రేషన్ కార్డుల్లో చేరని పిల్లలకు చేర్పులు జరుగుతున్నాయి. ఫారమ్ 6 ద్వారా 19 వ సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలి. గ్రామ రెవెన్యూ పరిధిలో వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నాం.

● గోపాలపురం

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	20.00	25.00
50 కేజీల బస్తా..		
	1000	1250

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల : 98667 44751
గోపాలపురం : 94410 52929
ద్వారకాతిరుమల : 99511 78597
దేవరపల్లి : 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :
త్రినాథ్ — అర్జున్ రెడ్డి
రామనాథ్ — జయ జానకీ నాయకా
యర్నగూడెం :
నల్లజర్ల :
శ్రీనివాస — అర్జున్ రెడ్డి
అనంతపల్లి :
అన్నపూర్ణ — అర్జున్ రెడ్డి

గోతులమయంగా మారుతున్న రోడ్లు..

ద్వారకా తిరుమల : భీమడోలు నుంచి ద్వారకా తిరుమల శివారు వరకు 50 కోట్ల రూపాయలతో నాలుగు రోడ్ల విస్తరణ పనులు చేపట్టారు. నాణ్యతాలోపంతో ఆ రోడ్లు గోతులమయంగా మారుతున్నాయి.. ఆ గోతులు ఇటీవల కురిసిన వర్షాలకు మరింత పెద్దగా మారుతున్నాయి.. శ్రీవారిని దర్శించుకోవడానికి ఈ రోడ్డు మీదుగానే భక్తులు తరలివస్తుంటారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వాహన దారులకు ఈ గోతుల గురించి తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్ష్మీపురం గ్రామం ఆర్చిగేటు వద్ద భారీగా గొయ్యి ఏర్పడి ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గోతులను పూడ్చివేసి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



గోతులమయంగా మారిన రోడ్డు

నంద్యాల ఉప ఎన్నిక సంబరాలు



నల్లజర్లలో బాపిరాజు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

ద్వారకాతిరుమల : నంద్యాల ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందడం 2019 ఎన్నికలకు శుభారంభమని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని రాళ్లకుంట గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద కేక్‌ను కట్‌చేసి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సుంకవల్లి బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ, జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి, సీనియర్ నాయకుడు ఘంటా బాబ్జి, ఘంటా అచ్యుతరామయ్య, మల్లారెడ్డి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

నల్లజర్లలో : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అత్యధిక మెజార్టీతో గెలవడంతో మండలంలో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. నల్లజర్లలో జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు కేకును కట్‌చేసి మిఠాయిలు పంచారు. 2019 ఎన్నికలకు నంద్యాల ఎన్నికలు నాందిపలికాయన్నారు. బాణసంచా, తీన్‌మార్ డప్పులతో ర్యాలీ నిర్వహించారు. పోతవరంలో టీడీపీ మండలాధ్యక్షుడు వేలేటి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు కొడారి వెంకటేశ్వరరావు, మండా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కూసంపూడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఎలమాటి శ్రీనివాసరావు, మన్యం రామచంద్రరావు, చెల్లు వీరవెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గోపాలపురంలో : నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల్లో టీడీపీ విజయం సాధించడంతో మండలంలోని నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో బాణ సంచా కాల్పులతో గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ముప్పిడి అశోక్, తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆలపాటి దుర్గా భవాని, సీనియర్ నాయకులు ఈలి శరత్ బాబు, చదలవాడ ప్రసాద్,మాజీ జడ్పీటీసీ ప్రసాద్ అబ్బులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మద్దిపాటి రమేష్, జన్మభూమి కమిటి అధ్యక్షులు జ్యేష్ఠ శ్రీధర్, మండల కాపు కార్పొరేషన్ అధ్యక్షుడు త్రిమూర్తులు, బీసీ సెల్ అధ్యక్షుడు జ్యేష్ఠ సూర్యచంద్రరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.సిక్కిందర్, ఎంపీటీసీ కూనపం ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

దేవరపల్లిలో : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన సందర్భంగా మండల నాయకులు భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పల్లంట్ల నుంచి బయల్దేరి కురుకూరు, త్యాజంపూడి, యర్నగూడెం, కృష్ణంపాలెం, దుమంతునిగూడెం, రామన్నపాలెం, దేవరపల్లి మీదుగా దుద్దుకూరు, గౌరీపట్నం వరకు ర్యాలీ సాగింది. దేవరపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి కొలుకులూరి రవికుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు కొల్లిన శ్రీధర్, నాయకులు అక్కిన సుబ్బారావు, మహ్మద్ అలీ, ఎండీ అలీ, జ్యేష్ఠ శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసు, మేరిపో వెంకటేశ్వరరావు, దాసు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మురళీమోహన్

మార్కెట్ యార్డులో జంబో షెడ్డు నిర్మాణానికి కృషి

ఎంపీ మురళీమోహన్

ద్వారకాతిరుమల : ద్వారకా తిరుమల మార్కెట్‌లో జంబో షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నామని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీతో పాటు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారుల ఆత్మీయత సమావేశంలో ఎంపీ మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. రిజర్వుబ్యాంకు నోట్లు ప్రింటింగ్ పేపర్లు తయారీ పరిశ్రమ స్థాపనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. అలాగే కేన్సర్ ముందుగా గుర్తించేందుకు వీలుగా 2 కోట్ల రూపాయలతో మొబైల్ వ్యాన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఫారెస్ట్ డి నోటిఫికేషన్స్‌కు క్లియరెన్స్ రావడం వల్ల ద్వారకా తిరుమల మండలం పారిశ్రామిక హబ్‌గా, వైద్యహబ్‌గా తయారు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నంద్యాల ఉప ఎన్నిక గురించి మాట్లాడుతూ జగన్ ఎప్పటికీ సీఎం కాలేరని, జైలుకు మాత్రం వెళ్తారన్నారు. నంద్యాల ప్రజలు జగన్‌కు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాకినాడలో 35 డివిజన్లలో టీడీపీ, బీజేపీనే గెలుస్తాయని జోస్యం చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌తో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



విజిలెన్స్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న సలీమ్

'రేషన్ సక్రమంగా అందించాలి'

గోపాలపురం : ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్ట పర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పలువురు నాయకులు పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల విజిలెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. రేషన్ షాపుల్లో పేదలకు ఇచ్చే పంచదార, కిరోసిన్ నిలిపివేయడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో రేషన్ సరుకులు రాయితీపై ఇవ్వాలని తీర్మానించారు. వేలిముద్రలు పడక రేషన్ కోల్పోతున్న వృద్ధుల విషయం గురించి భీమోలు ఎంపీటీసీ అన్నెపు వెంకటలక్ష్మి కోరగా వీఆర్వోల ద్వారా సరుకులు అందిస్తున్నామని సీఎస్‌డీటీ సలీమ్ తెలిపారు. వెయ్యి కార్డులు పై బడిన షాపులను రెండుగా విభజించి వచ్చే నెలలో నూతన షాపులకు నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, డీలర్లు పాల్గొన్నారు.

4వ తేదీకి మాదిగ దరువు సభ వాయిదా

గోపాలపురం : స్థానిక ఏఎంసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించ తలపెట్టిన మాదిగ దరువు సభను కొన్ని అనివార్య కారణాల వల్ల సెప్టెంబర్ 4వ తేదీకి వాయిదా వేశామని ఏపీ ఎంఆర్‌పీఎస్ సంఘ అధికార ప్రతినిధి కొడవటి బుజ్జి మాదిగ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ సభను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

నేడు ద్వారకా తిరుమలలో ప్రజా దర్బార్

ద్వారకా తిరుమల : మండల కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

శ్రీవారి అన్నదానం ట్రస్టుకు విరాళాలు



బాండు అందజేస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల : ద్వారకా తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ అన్నదాన ట్రస్టుకు పలువురు దాతలు సోమవారం విరాళాలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎస్ఆర్ఎన్‌వీఎం శాస్త్రి సామవేదం రామసూర్యనారాయణ పేరున లక్ష రూపాయలను శ్రీవారి అన్నదాన ట్రస్టుకు లక్ష, గోసంరక్షణ పథకానికి 50 వేల రూపాయలను విరాళంగా అందజేశా రని ఈవో త్రినాథరావు తెలిపారు. దాతలకు ఈవో త్రినాథరా వు బాండు, ప్రసాదం అందజేశారు. విజయవాడకు చెందిన చెరుకూరి వెంకటగోపాలకృష్ణ లక్షా 116 రూపాయలను విరాళంగా అందజేశారు. రాజమహేంద్రవరానికి చెందిన దాత తుమ్మలపల్లి సత్యనారాయణ, రత్నావతులు 51 వేల 120 రూపాయలు, పెదపాడుకు చెందిన బొప్పన నాగవెంకట శివనారాయణ బొప్పన హసనసాయి పేరున 50 వేల 416 రూ పాయలను విరాళాలుగా అందజేశారు. దాతలకు దేవస్థానం ఏఈవోలు దుర్గారావు, రామానుజాచార్యులు బాండ్లను అంద జేశారు. దాతలకు శ్రీస్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు.

వేడుకగా వినాయకుడి నిమజ్జనం

గోపాలపురం : మదర్ థెరిస్సా ట్రక్కు ఆటో యూనియన్ సోమ వారం వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని భారీ ఊ రేగింపు నిర్వహించారు. బైపాస్ రోడ్డులో రొంగలి సత్యనారాయణ ఆర్థిక సాయంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం తాళ్లపూడి వద్ద గోదావరిలో నిమజ్జనం చేశారు. స్వామి వారి లడ్డూను వేలం నిర్వహించగా రొంగలి చిన్నబాబు పాడుకున్నారు.

విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రుల పాత్ర కీలకం

జంగారెడ్డిగూడెం: విద్యార్థులు ఉన్నత స్థితికి చేరాలంటే తల్లిదండ్రుల పాత్ర కీలకమని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి అన్నారు. సోమవారం ప్రతిభ స్కూల్లో తల్లితండ్రులు, విద్యార్థి ఒక టీంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరోజారెడ్డి మాట్లాడుతూ తమ పిల్లల మేధాశక్తి ఎంతుందో నేరుగా తల్లిదండ్రులు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. తమ పిల్లల చదువులో తల్లిదండ్రులు భాగస్వాములు అయినప్పుడే మంచి ఫలితాలుంటాయన్నారు. ఈ పోటీల్లో కెల్లి వెంకటేశ్వరరావు, శరణిలు మొదటి బహుమతిని, చంద్రశేఖర్, రోహిణిలు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు.



చల్లావారిగూడెంలో విజయోత్సవ ర్యాలీ ప్రారంభిస్తున్న సీనియర్ నాయకుడు కొడవటి సత్తిరాజు



పట్టణంలో స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

టీడీపీ విజయోత్సవ ర్యాలీలు

నంద్యాల ఉప ఎన్నికలో పార్టీ విజయం పట్ల హర్షాతిరేకాలు

ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసిన నాయకులు

స్వీట్లు పంచుకున్న కార్యకర్తలు

జంగారెడ్డిగూడెం: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధించడం పట్ల ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జేపీ సెంటర్, పాతబస్టాండ్, గంగానమ్మ గుడిసెంటర్, కొత్తబస్టాండ్, మసీదు సెంటర్, హైస్కూల్ సెంటర్ మీదుగా మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. గంగానమ్మ గుడి సెంటర్‌లో కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్ ముస్తఫా మాట్లాడుతూ టీడీపీకి భారీ విజయాన్ని అందించిన నంద్యాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, నంబూరి రామచంద్రరాజు, తూటికుంట దుర్గారావు, చెరుకూరి శ్రీధర్, రాజాన సత్యనారాయణ, దొడ్డి వెంకటరమణ, కన్నా కృష్ణ, షేక్ యాకుబ్, తూటికుంట రాము తదితరులు పాల్గొన్నారు.

చల్లావారిగూడెంలో విజయోత్సవ ర్యాలీని సీనియర్ టీడీపీ నాయకుడు కొడవటి సత్తిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ మాట్లాడుతూ ప్రతిపక్ష నేత జగన్‌కు నంద్యాల ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారన్నారు. కార్యక్రమంలో పాపోలు శ్రీనివాస్, పరిమి వెంకటేశ్వరరావు, పల్లెళ్ళ సోమరాజు, మద్యాహ్నపు సూర్యచంద్రం, సాకిరి సుబ్బారావు, ఆచంట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న మానవత సభ్యులు

మానవత శాంతి ర్యాలీ

జంగారెడ్డిగూడెం: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కోరుతూ సోమవారం శాంతిర్యాలీ నిర్వహించారు. బాలుర హైస్కూల్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఎక్సైజ్‌శాఖ ఎస్ఐలు సత్యవతి, సత్యనారాయణలు నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా అధ్యక్షుడు ఎ.రమణమూర్తి, జిల్లా కార్యదర్శి మాధ్యూస్, జంగారెడ్డిగూడెం మానవత సంస్థ అధ్యక్షుడు ఆకుల ధర్మరాజు, కార్యదర్శి టి.మధుకుమార్, సభ్యులు టి.గోపాలరావు, కె.ఆశీర్వాదం, సీహెచ్ అనిల్‌కుమార్, విడి గుప్త, కె.వెంకన్నబాబు, పీఎ కృష్ణమూర్తి, దల్లి రామాంజనేయరెడ్డి, చావా రమేష్‌బాబు, భూపతిదేవ్, బి.పాపారావు, నాగిరెడ్డి, పెన్మెత్స శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ సర్వెంట్



సర్టిఫికెట్ల కోసం దళారులను ఆశ్రయించొద్దు

జివివి సత్యనారాయణ, తహసీల్దార్

ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా పలు స్థలాలకు ఎంజాయి మెంట్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నాం. ఈ పత్రాలను పొందేందుకు దళారు లను ఆశ్రయించకండి. నేరుగా కార్యా లయంలో సంప్రదించి ప్రస్తుతం నివ సిస్తున్న ఇంటి వివరాలు, స్థలం తాలూకు వివరాలు జతపర్చి వీఆర్వో తో ఆమోదం పొంది సర్టిఫికెట్లు పొందవచ్చు. ఇప్పటి వరకు గ్రామాల్లో 450 సర్టిఫికెట్లు జారీ చేసి ఉన్నాం. మరో 400 పరిశీలనలో ఉన్నాయి.

● జంగారెడ్డిగూడెం టౌన్

'మీకోసం'లో వినతుల వెల్లువ

జంగారెడ్డిగూడెం: మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల వద్ద జరిగే మీకోసం వేదిక దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని ఆర్‌డీవో ఎస్.లవన్న అన్నారు. సోమవారం జంగారెడ్డిగూడెం డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో డివిజన్ స్థాయి మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించిన ఆర్డీవో లవన్న మాట్లాడుతూ ప్రతీ సోమవారం జరిగే మీకోసం కార్యక్రమంలో డివిజన్ స్థాయి అన్ని శాఖాధికారులు తప్పకుండా పాల్గొనాలన్నారు.

● **'మీకోసం'లో వచ్చిన వినతులు**

జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన షేక్ జానీ తనకు రేషన్ కార్డు ఇప్పించాలని మీకోసంలో దరఖాస్తు చేసుకున్నారు. తన భూమిని దౌర్జన్యం చేసి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని గుడిదెల వరలక్ష్మి ఫిర్యాదు చేశారు. లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని మారుతీ నగర్ విద్యుత్ వినియోగదారులు వినతిపత్రం అందజేశారు. ఇంటి పట్టాలు ఇప్పించాలని జంగారెడ్డిగూడెం పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన రాయల సీతమ్మ, బాలేల లక్ష్మీఉమా, రత్నం, జాన్, లక్ష్మి, అరుణ, యర్రోజు స్వర్ణదుర్గ, లోకేష్‌నగర్‌కు చెందిన తమ్మిశెట్టి మరియమ్మ, పఠాన్ సైదాని, సయ్యద్ జైనాబి, కంచర్ల చల్లాయమ్మ, బండారు విజయ, శివరాత్రి దుర్గారావు, వల్లేపు రమణమ్మ, తమ్మిశెట్టి ముత్యమ్మ, పరస మహాలక్ష్మి, ముత్యాలమ్మ నగర్‌కు చెందిన ఎస్‌కే పాతిమా, డాంగేనగర్‌కు చెందిన అలకుంట లక్ష్మీకుమారి, చేపల్లి రూపావతి, చేకూరి సత్యవేణి, పి.నాగలక్ష్మిలు కోరారు. ఆక్రమణలకు గురైన భూమిని సర్వే చేసి వివరాలు ఇవ్వాలని గోపాలపురం మండల వాదాలకుంట గ్రామానికి చెందిన ఆచంట రామారావు కోరారు.

కుక్కునూరు / వేలేరుపాడు

టీడీపీ నాయకుల సంబరాలు

కుక్కునూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపొందడంపై మండల టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల నాయకులు, కార్యకర్తలు కుక్కునూరు చేరుకొని ప్రధాన రహదారిమీదుగా మోటార్‌బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రంగులు చల్లుకొని ఉత్సాహంగా నాట్యం చేశారు. కార్యకర్తలు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వంటిపల్లి గంగరాజు, నాయకులు గాడిద నాగేశ్వరావు, నారాయణరాజు, పిచ్చుక రాజు, సురేష్‌రాజు, గోలమూడి శ్రీను, లంకలరాజు, రాయి శ్రీను, పులిశ్రీను, అప్పారావు, గోపి,తుర్సం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

వేలేరుపాడు : నంద్యాలలో జరిగిన ఉప ఎన్నిక పోరులో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించడంతో వేలేరుపాడులోని టీడీపీ కార్యకర్తలు, నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, శంకరరావు, మాచర్ల వెంకటేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.



కుక్కునూరులో నృత్యాలు చేస్తున్న టీడీపీ నాయకులు

పరిహారం చెల్లించాలంటూ దళితుల ధర్నా

వేలేరుపాడు : మండలంలోని తాట్కూరు గొమ్ము రెవెన్యూలోని సర్వే నెం. 385లో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న దళిత రైతులకు తక్షణమే భూ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దళిత రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మండలంలో ముంపులో ఉన్న అన్నిరెవెన్యూ గ్రామాల పరిధిలోని సర్వే నెంబర్లకు భూనష్టపరిహారం చెల్లించినా ప్రభుత్వం సర్వే నెం. 385లో సాగు చేసుకుంటున్న రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా నిలిపివేయడం అన్యాయమనారు. కార్యక్రమంలో రైతులు సుమన్, చిన్న వెంకటయ్య, సూరిబాబు, తిమ్మయ్య, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస పరిహారం వెంటనే చెల్లించాలి

కుక్కునూరు: పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ (పునరావాసం) పరిహారం వెంటనే చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి వై.నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం నాడు కుక్కునూరులో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ముంపులో ఉండి పరిహారం రాని భూములను కూడా సర్వే చేసి పరిహారం అందించాలని కోరారు. అలాగే పునరావాస జాబితాను వెంటనే విడుదల చేసి వెంటనే పరిహారం అందించేలా చూడాలన్నారు. అనంతరం పదేళ్ళ క్రితం హైదరాబాద్‌లో జరిగిన బషీర్‌బాగ్ కాల్పుల్లో మృతి చెందిన సత్తెన్నపల్లి రామకృష్ణకు నివాళులు అర్పించారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలపై ఆనాడు ఎదురొడ్డి పోరాటంలో జరిగిన కాల్పుల్లో రామకృష్ణ మృతి చెందారన్నారు. ప్రజల సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటం జరుపుతూనే ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మహబూబ్ బాషా, సున్నం వెంకటేశ్వర్లు, వలి బాషా, మాచర్ల శ్రీను, శివ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గణపతిని ఊరేగిస్తున్న దృశ్యం

కోలాహలంగా గణనాథుల నిమజ్జనం

వేలేరుపాడు : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన గణనాథుల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. కొన్ని గ్రామాల్లో 3 రోజులు, 5 రోజులు, 9 రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తుండగా 3 రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులను గోదావరి నదిలో నిమజ్జనం చేసే కార్యక్రమం మొదలైంది.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	జయ జానకి నాయక
,, స్క్రీన్-2	ఆనబెలా
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	లై

అటు..ఇటు

వినాయకుడికి రఘువీరారెడ్డి పూజలు

కాపవరం(కొవ్వూరు) : కాపవరంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ క మిటీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. కాకినాడ నుంచి చాగల్లు వెళ్తూ మార్గమధ్యలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లాబేగ్ కలిసి కా పవరంలో యువజన తెలగా సంఘం ఆధ్వర్యంలో శ్రీలక్ష్మిగణపతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన నవరాత్రి వినాయకుడ్ని సంద ర్శించుకున్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అమర్ జహబేగ్ మహ్మద్, మాజీ ఎమ్మెల్సీ పిడుగు రుద్రరాజు,ఏపీసీసీ కార్యదర్శి హరికుమార్‌రాజు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	:9603519823
,, టౌన్	:9866666757
కుక్కునూరు	:9440255016
వేలేరుపాడు	:9440242054





కొవ్వూరు రైల్వే సమాచారం..

రైలు నంబర్ -	బండి పేరు -	సమయం
●విజయవాడ వైపు...		
57230	మచిలీపట్టణం-నరసాపురం (పా)	00.14
57272	రాయగడ - విజయవాడ(పా)	01.38
17449	పూరీ -తిరుపతి (ఎక్స్)	03.38
17481	బిలాస్‌పూర్-తిరుపతి (ఎక్స్)	03-38
67262	రాజమండ్రి - విజయవాడ (పా)	04-02
77242	రాజమండ్రి - భీమవరం(పా)	04-43
57232	కాకినాడ పోర్ట్- విజయవాడ (పా)	06-27
57322	రాజమండ్రి - నరసాపురం(పా)	08-16
57258	కాకినాడ పోర్ట్ -తిరుపతి(పా)	09-32
17240	సింహాద్రి(ఎక్స్)విశాఖ-గుంటూరు	10-52
77238	రాజమండ్రి-భీమవరం(పా)	12-33
57226	విశాఖపట్టణం-విజయవాడ(పా)	13-56
13351	బొకారో ధన్‌బాద్-అలెప్పీ (ఎక్స్)	13-29
17644	సర్కార్ కాకినాడ ఫోర్-చెన్నై ఎగ్మోర్	16-01
17488	తిరుమల విశాఖపట్టణం - తిరుపతి(ఎక్స్)	17.32
67299	రాజమండ్రి -విజయవాడ(పా)	17-32
12737	గౌతమి (ఎక్స్) కాకినాడ పోర్ట్ - సికిందరాబాద్	21.52
విశాఖపట్టణం వైపు...		
5727	విజయవాడ - రాయగడ (పా)	00-17
57229	మచిలీపట్టణం-నరసాపురం (పా)	2.05
12738	గౌతమి సికిందరాబాద్ -కాకినాడ పోర్టు	5.10
17487	తిరుమల (ఎక్స్) తిరుపతి-విశాఖ	5.32
17643	సర్కార్ చెన్నై ఎగ్మోర్ - కాకినాడ పోర్ట్	7.09
67300	విజయవాడ-రాజమండ్రి(పా)	8.21
77237	భీమవరం - రాజమండ్రి(పా)	9.26
13352	బొకారో అలెప్పీ-ధన్‌బాద్-టాటానగర్	9.42
57225	విజయవాడ-విశాఖ(పా)	11.50
17239	సింహాద్రి(ఎక్స్) గుంటూరు -విశాఖపట్టణం	12.47
57321	భీమవరం - రాజమండ్రి(పా)	16.28
57257	తిరుపతి - కాకినాడ పోర్టు	17.42
57231	విజయవాడ - కాకినాడ పోర్టు (పా)	20.08
67261	విజయవాడ - రాజమండ్రి (పా)	21.28
77241	భీమవరం - రాజమండ్రి(పా)	22.49
17480	తిరుపతి -పూరీ (ఎక్స్)	23.26
17482	తిరుపతి -బిలాస్‌పూర్ (ఎక్స్)	23.26

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు : 94900 86600
తాళ్లపూడి : 94410 87274
చాగల్లు : 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :
గాయత్రి — జయ జానకి నాయక
అనన్య — లై, నేనే రాజు.. నేనే మంత్రి
చాగల్లు :
వెంకటకృష్ణ — అర్జున్ రెడ్డి
వెంకట్రామా — ఆనందో బ్రహ్మ



గోదావరిలోని చెత్తను తొలగిస్తున్న కార్మికుడు



రేవులో నిలిచిపోయిన పాత వస్త్రాలు, కవర్లు

వ్యర్థాలను దరిచేరనీయకండి..

గోదావరి స్నాన ఘట్టాల్లో అపారిశుధ్యం
ప్లాస్టిక్ కవర్లు, పాత గుడ్డలు దర్శనం
పర్యావరణ ప్రేమికుల్లో ఆందోళన

కొవ్వూరు : గోదారమ్మ చల్లని నీడలో ఉభయ గోదావరి జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతోంది. అదే విధంగా ఎంతోమంది కవులు, రచయితలు, గోదావరిని కీర్తిస్తూ అపూర్వ గీతాలను రచించారు. ఇపుడు అదే గోదావరి మానవ తప్పిదాలతో కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. గోదావరిని సంరక్షించుకుని స్వచ్ఛ గోదావరిని కాపాడుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక అధికారులు ఎప్పటికపుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ వారిలో మార్పు రావడం లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదహారున్నర కోట్ల రూపాయలతో నది మధ్యలో పూడిక తొలగించేందుకు పనులు చేపట్టింది. అయితే కొవ్వూరు గోష్పాద క్షేత్రంలోని ప్రధాన స్నానఘట్టానికి ప్రతి రోజూ సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. దానికి ఇబ్బంది లేకుండా పురపాలక సంఘం ఎప్పటికపుడు క్షేత్రాన్ని శుభ్రం చేస్తుండగా ఇటీవల వినాయక చవితిని పురస్కరించుకుని విగ్రహాలు నిమజ్జనం పేరుతో పత్రి, ప్లాస్టిక్ సంచులు, పాత వస్త్రాలు, కొబ్బరి చెక్కలు ఇతర వ్యర్థాలను పడవేస్తున్నారు. దీంతో క్షేత్రంలోని స్నానఘట్టాలు వైపు వ్యర్థాలు చేరి భక్తులు అసౌకర్యం కలిగిస్తున్నాయి. ఎన్ని హెచ్చరికలు, అవగాహన సదస్సులు చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చినా మార్పు రావడం లేదు. ఇకనైనా ప్రజల ఆలోచన సరళిలో మార్పురావాలంటూ పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు..



ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

టీడీపీ విజయం పట్ల మాల మహానాడు హర్షం

కొవ్వూరు : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడం పట్ల మాల మహానాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.సోమవారం బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి మాసా జాన్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు కృషి వల్లే ఈ గెలుపు సాధ్యమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇదే విధంగా టీడీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో అల్లాడి శ్రీనివాస్, చిట్టిబాబు, మాసా శ్రీనివాస్, వీరబాబు, ఎ.సత్యనారాయణ, మారిశెట్టి రాజు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో బి. శ్రీనివాసరావు

మీ కోసంలో నాలుగు అర్జీల స్వీకరణ

కొవ్వూరు : ప్రజా సమస్యలు పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమానికి స్పందనకరువైంది. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం డివిజనల్ స్థాయి మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నాలుగు ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి సోమవారం డివిజనల్ స్థాయి అధికారులతో ఆర్డీవో కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ఉదయం 8గంటల నుంచి వివిధ ప్రభుత్వ శాఖల డివిజనల్ అదికారులు సమీక్షలు నిర్వహించారు. సోమవారం వచ్చిందంటే ప్రభుత్వ శాఖల అధికారులంతా కార్యాలయాలను వదిలి సమావేశాలకే పరిమితమవుతున్నారు.

విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కల్పించాలి

స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిచరణ్



క్రీడా పరికరాలను అందజేస్తున్న దృశ్యం

కొవ్వూరు : విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి కనబర్చేందుకు ప్రభుత్వ పాఠశాల పీఈటీలు కృషి చేయాలని గౌతమి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పరిమి హరిచరణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో గౌతమి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, అవంతిపీడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, పండిత మదన మోహన మాలవ్య మునిసిపల్ ఉన్నత పాఠశాల శ్రీమావులేటి సోమరాజు సంస్కృత పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్క పాఠశాలకు సుమారు 3వేలు విలువైన వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి మాజీ మునిసిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వాలీబాల్‌లో శిక్షణ ఇచ్చేందుకు ఈ కిట్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం సాధించి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పరిమి రామకృష్ణ, జిల్లా వాలీబాల్ సహాయ కార్యదర్శి కొయ్యల ప్రసాద్, పరిమి రాజేష్, నాళం సత్యనారాయణ, వంశీ, సురేష్, శేఖర్, కసిరెడ్డి సుధీర్ కుమార్, హెచ్‌ఎంలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూరల్ ఎస్‌ఐగా సతీష్ జానా



కొవ్వూరు : కొవ్వూరు రూరల్ ఎస్‌ఐగా సతీష్ జానా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పట్టణ ఎస్‌ఐగా పని చేస్తున్న సతీష్ బదిలీల్లో భాగంగా సోమవారం రూరల్ పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు రూరల్ ఎస్‌ఐగా పని చేసిన మద్దుకూరి సోమసుందరరావు సీసీఎస్ పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

నేడు సోపానం ఇంటర్వ్యూలు

కొవ్వూరు : పురపాలక సంఘ పరిధిలో ఈ నెల 29న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ అధికారులు స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. 2017-18 సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీలకు సంబంధించి రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఉదయం 10 గంటలకు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

కొవ్వూరు మండలంలో : కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 29న బ్యాంక్ ఆఫ్ ఇండియా వాడపల్లి శాఖ అధికారులు వాడపల్లి, మద్దూరు, మద్దూరులంక, సీతంపేట గ్రామాలకు సంబందించి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి తెలిపారు. దరఖాస్తుదారులు ఉదయం 9గంటలకు హాజరుకావాలన్నారు.

ఆశీలు వసూళ్లలో అక్రమాలపై కేసు నమోదు

కొవ్వూరు : నిబంధనలకు విరుద్దంగా ఆశీలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్టు పట్టణ ఏఎస్‌ఐ కె. సుబ్బారావు తెలిపారు. కొవ్వూరు పురపాలక సంఘ మార్కెట్ ఆశీలు కాంట్రాక్టర్ ఎం. శ్రీనివాస్ ఇసుక ర్యాంప్ వద్ద లారీ యజమానుల నుంచి అధిక ధరలు ఆశీలు వసూలు చేస్తున్నారని మునిసిపల్ కమిషనర్ శిగిరిశెట్టి నాగేంద్రకుమార్ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పురస్కరించుకుని కాంట్రాక్టర్ ముప్పిడి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్‌ఐ సుబ్బారావు తెలిపారు.

30,31న కళాశాల విద్యార్థులకు పోటీలు

కొవ్వూరు : ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, ఆదికవి నన్నయ్య వర్సిటీ సంయుక్తంగా కళాశాల విద్యార్థులకు ఈ నెల 30న పోటీలు నిర్వహిస్తున్నట్టు ఏబీఎన్ పిఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నందిగం వెంకట సుబ్బారావు తెలిపారు. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ స్థాయిలో కళాశాల, డివిజనల్, జిల్లా, యూనివర్శిటీ, రాష్ట్రస్థాయిలో క్విజ్, డ్రాయింగ్, పేపర్ ప్రజెంటేషన్, టూరిజం పొటో గ్రఫీ అనే అంశాలపై పోటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 30న కొవ్వూరు ఏబీఎన్ పీఆర్‌ఆర్ కళాశాలలో రెవిన్యూ డివిజన్ పరిధిలో అన్ని యూనివర్సిటీ కళాశాల విద్యార్థులకు పోస్టల్ పేయింటింగ్, టూరియం పొటోగ్రఫీపై 31న క్విజ్, పేపర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 10.30 నుంచి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ నందిగం వెంకట సుబ్బారావు తెలిపారు.

వినాయకుడికి రఘువీరారెడ్డి పూజలు

కాపవరం(కొవ్వూరు) : కాపవరంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకినాడ నుంచి చాగల్లు వెళ్తూ మార్గమధ్యలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లాబేగ్ కలిసి కాపవరంలో యువజన తెలగా సంఘం ఆధ్వర్యంలో శ్రీలక్ష్మిగణపతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన నవరాత్రి వినాయకుడ్ని సందర్శించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అమర్ జహాబేగ్ మహ్మద్, మాజీ ఎమ్మెల్సీ పిడుగు రుద్రరాజు,ఏపీసీసీ కార్యదర్శి హరికుమార్‌రాజు, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంయు శ్రీనివాస్, నాగిరెడ్డి మంగ, కంఠంశెట్టి శ్రీను, ఫసియుల్లాబేగ్ పాల్గొన్నారు.



కాపవరంలోని వినాయకుడి సన్నిధిలో ఉన్న రఘువీరారెడ్డి



మీకోసంలో 28 అర్జీల స్వీకరణ

చాగల్లు: మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి 28 వినతులు వచ్చాయని ఎంపీడీవో కె.పురుషోత్తమరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం 12, తహసీల్దార్ కార్యాలయం 7, గృహ నిర్మాణ శాఖకు 9 దరఖాస్తులు అందాయన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. తహసీల్దార్ ఎం.మెరికమ్మ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు సోపానం ఇంటర్వ్యూలు

తాళ్ళపూడి : స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు మంగళవారం ఉదయం నుంచి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తామని సూపరింటెండెంట్ సూర్యనారాయణ అన్నారు. తాడిపూడి, ప్రక్కిలంక, పోచవరం, గజ్జరం గ్రామాల దరఖాస్తు దారులకు ఎస్‌బీఐ ప్రక్కిలంక బ్రాంచి మేనేజర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులు తమ వెంట మూడు సెట్లు ఆధార్, రేషన్, బ్యాంకు ఖాతా జిరాక్సులు, ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు.

చాగల్లులో..

చాగల్లు : స్వయం ఉపాధి సోపానం రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి చాగల్లు ఎస్‌బీఐ పరిధిలో మంగళవారం ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో కే పురుషోత్తమరావు తెలిపారు. రుణాల కోసం బ్యాంకు పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారు తప్పక ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

చాగల్లు నవరాత్రి వేడుకల్లో నేటి కార్యక్రమాలు

చాగల్లు: శ్రీగణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం తెలగా సంఘం కళావేదికపై మోహన్ ఆర్కెస్ట్రా భీమవరం వారిచే సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. నెలటూరు వర్తక సంఘం కళావేదికపై మహా నాటకత్రయం ప్రదర్శిస్తారు. దీనిలో భాగంగా రామాంజనేయ యుద్ధం, గయోపాఖ్యానం, సత్య హరిశ్చంద్ర నాటకాల్లో ముఖ్య ఘట్టాలను ప్రదర్శిసారని తెలిపారు. అలాగే ప్రముఖ హాస్య నటుడు తాగుబోతు రమేష్ రానున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

పింఛన్ల కోసం దరఖాస్తు

పెరవలి:తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఇళ్ల స్థలాలు 12 , పింఛన్ల కోసం 4 , గృహ నిర్మాణం కోసం ఒక దరఖాస్తు అందిందని ఎంపీడీవో ఎస్వీవీ రాజేశ్వరరావు తెలిపారు. దరఖాస్తులను తహసీల్దార్ వజ్రపు జితేంద్ర స్వీకరించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ విజయోత్సాహం

కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు



ఎక్సైజ్‌శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో కేకు కట్ చేస్తున్న దృశ్యం

కొవ్వూరు : నంద్యాల ఉప ఎన్నికల్లో జగన్ తీరును ప్రజలు ఎండగట్టేలా తీర్పును ఇచ్చారని మంత్రి జవహర్ అన్నారు. సోమవారం రాత్రి ఎక్సైజ్ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం పట్ల విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మరోసారి జగన్‌ను ప్రజలు తిరస్కరించారన్నారు. రాబోయే ఎన్నికల్లో కొవ్వూరు నియోజకవర్గంలో టీడీపీకి 40 వేలకు పైగా మెజార్టీని అందించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, వైస్ చైర్మన్ దుద్దుపూడి రాజా రమేష్, మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, అనిపిండి చక్రధరరావు, యనమదల సుబ్రహ్మణ్యం, వేగి చిన్న, పొట్రు శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ బూరుగుపల్లి రాఘవులు, పసలపూడి బోసు, గెల్లా శ్రీనివాస్, రాపాక తిలక్, బర్ల శ్రీనివాస్, పెండ్యాల శ్రీను, దేవ, అచ్యుతరావు, ముస్తక్ ఆలీ పాల్గొన్నారు.

పెరవలి : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంపై టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ మండల అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి ఇంటి దగ్గర మండలంలో టీడీపీ నాయ కులు సమావేశమయ్యారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బి.రామాంజనేయులు, శ్రీనివాస ప్రసాద్, మానికిరెడ్డి మురళీకృష్ణ, శ్రీహరి, మావుళ్లు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : నంద్యాల ఉపఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టా రని మండల టీడీపీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ అన్నారు. ఉండ్రాజవరంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల వలనే నంద్యాల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిందని, చంద్రబాబు నాయుడిపై విశ్వాసంతో ప్రజలు ఓటు వేశారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికే నిరంతరం కృషి చేస్తున్నారని, దీనికి ప్రజలు తమ సహకారం అందించాలని కోరారు.

జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలి

కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ టి.రాజశేఖర్

ప్రక్కిలంక(తాళ్ళపూడి) : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ విధానం సామాన్యులకు ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కమర్షిల్ టాక్స్ జాయింట్ కమిషనర్ టి.రాజశేఖర్ అన్నారు. రాష్ట్రాల వారీగా విధిస్తున్న పన్నులకు చెక్‌పెట్టి దేశ వ్యాప్తంగా ఒకే పన్ను విధానాన్ని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టంపై వినియోగదారులు వ్యాపారులు అవగాహన పెంచుకోవాలన్నారు. వినియోగదారుల పరిరక్షణ సమితి తాళ్ళపూడి మండల శాఖ అధ్యక్షుడు అప్పన రాజా, జిల్లా కార్యదర్శి అన్సారీ అధ్యక్షతన ప్రక్కిలంకలో రావిపాటి అన్నవరం ఫంక్షన్‌హాల్లో జీఎస్టీపై అవగాహన సదస్సును నిర్వహించారు. సమావేశంలో గౌరవాధ్యక్షుడు వినియోగదారుల పరిరక్షణ సమితి చైర్మన్, జీఎన్‌ఆర్ శంకర్, చాంబర్ ఆఫ్ కామర్స్ మెంబరు కనుమూరి సత్యన్నారాయణరాజు, జిల్లా ఫోరం కార్యదర్శి ఎంఏ అన్సారీ జీఎస్టీ అమలు చేస్తున్న విధానంపై మాట్లాడారు. అనంతరం జాయింట్ కమిషనర్ రాజశేఖర్‌ను, డిప్యూటీ కమీషనరు వెంకటేశ్వరరావును, జిల్లా కార్యదర్శి అన్సారీని కొవ్వూరు, తాళ్ళపూడి శాఖ అధ్యక్షులు మోహన్, రాజా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్సు అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి జనార్దనరావు, కిరాణా మర్చంట్ అధ్యక్షుడు కంకిపాటి వేణుగోపాల్, కంకణాల మోహన్, బి.శ్రీనివాస్, మహిళా విభాగం సహాయ కార్యదర్శి కొండా నిర్మల సయ్యద్ ఇస్మాయిల్, డీసీటీవో శ్రీనివాస్ పరస రాధాకృష్ణ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి

కిలోమీటరుకు 400 మొక్కలు

ఎంపీపీ రాజ్యలక్ష్మి

దొమ్మేరు(కొవ్వూరు) : ఎవెన్యూ ప్లానిటేషన్‌లో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎంపీపీ వాడవెల్లి రాజ్యలక్ష్మి అన్నారు. కొవ్వూరు మండలం దొమ్మేరులో వెలుగు ఏపీఎం మహాలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం రోడ్డుకు ఇరుపక్కలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి, సర్పంచ్ ముదునూరి జ్ఞానేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. ఏపీఎం మహాలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవన్యూ ప్లానిటేషన్‌లో భాగంగా గ్రామాల్లో రోడ్డుకు ఇరుపక్కలా కిలో మీటరుకు 400 మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించామన్నారు. 80శాతం పండ్లు ఇచ్చే మొక్కలు, 20శాతం నీడనిచ్చే మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను వృక్షమిత్రలకు అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ సాయిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

పెరవలి: పెరవలి నెంబర్ - 2 పాఠశాలలో మండల యూటీఎఫ్ కోర్ కమిటీ సభ్యుల సమావేశం శాఖ మండల అధ్యక్షుడు వీఎస్ భాస్కరరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి పిల్లి విష్ణుమూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ తలపెట్టిన మిలియన్‌మార్చ్‌కి యూటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే అనేక యాప్‌లు ద్వారా ఆన్‌లైన్ ప్రొసెస్ జరుగుతుండగా అదనంగా అంగన్‌వాడీ పర్యవేక్షణ యాప్‌ను ఉపాధ్యాయులకు అప్పగించడం వలన బోధనకు ఆటంకం ఏర్పడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వి. వెంకటరమణ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన పది నెలల పీఆర్సీ ఏరియల్స్, డీఏలను ప్రకటించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కెఎం.కామేశ్వరరావు పాల్గొన్నారు.

జనసేన మొక్కలు పంపిణీ

పెరవలి: సెప్టెంబర్ 2వ తేదీన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని కానూరు గ్రామంలో ఆయన అభిమానులు సోమవారం నుంచి వారోత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం కానూరు గ్రామంలో మొక్కలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రంకిరెడ్డి ప్రసాద్, కొమ్మిశెట్టి కొండబాబు, ముత్యాల శ్రావన్‌కుమార్ పాల్గొన్నారు.

'మీ కోసంను సద్వినియోగం చేసుకోండి'

తాళ్ళపూడి : ప్రతి సోమవారం తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించే మీ కోసం కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు పెంటపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన పులువురు అధికారుల సమన్వయంతో మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పింఛన్లు కోరుతూ 2, ఇంటిస్థలం కోరుతూ ఒక దరఖాస్తు అందాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎండీజెడ్ అలీ, పీఆర్ ఏఈ కాశీ, వ్యవసాయ శాఖ ఏఓ రత్నప్రభ, వైద్యులు చంద్రశేఖర్, మలకపల్లి సెక్టారు సూపర్‌వైజరు ఆశా రోహిణి, జూనియర్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచశాంతిని కోరుతూ ర్యాలీ నిర్వహిస్తున్న మానవత సభ్యులు

మానవత శాంతి ర్యాలీ

తాళ్ళపూడి : సన్మార్గంలో పోరాడితే ఏదైనా సాధించగలమని మానవత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు చెరుకు ఆంజనేయులు అన్నారు. మానవత సేవాసంస్థ వారోత్సవాల్లో భాగంగా ప్రపంచ శాంతి కోరుతూ సంస్థ సభ్యులు తాళ్ళపూడిలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. మాంటిస్సోరీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. మాజీ అధ్యక్షుడు గర్రే రంగనాయకులు, ట్రెజరర్ చంద్రయ్య, ఉపాధ్యక్షుడు ఆర్కే, సెక్రటరీ శంకరం పాఠశాల కరస్పాండెంట్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి ఇంటర్వ్యూలు

ఉండ్రాజవరం : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పాలంగి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సోపానం ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 45 మంది లబ్ధిదారులకు ఐడీబీఐ బ్యాంక్ మేనేజర్ నర్సింహరావు, ఎంపీడీవో బి. వీరాస్వామి ఇంటర్వ్యూలు చేశారు. కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకుడు డీవీఆర్‌కె రాజు, పంచాయతీ కార్యదర్శి ఎం. యుగంధర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



తాళ్ళపూడి వడ్డీలపేట రామాలయం వద్ద చిన్నారులతో పూజలు

వైభవంగా చవితి వేడుకలు

తాళ్ళపూడి : వినాయక చవితి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక వడ్డీలపేటకు చెందిన చిన్నారులు మట్టిగణపతి ప్రతిమను ప్రతిష్ఠించి పెద్దల సాయంతో ప్రత్యేక పూజలు చేయించారు. అయ్యప్ప స్వామి, సాయి బాబా ఆలయం ప్రాగణంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సోమవారం నిమజ్జనం చేశారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు సింహాద్రి జనార్దనరావు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఏర్పాట్లను కమిటీ సభ్యుడు ఎల్లా కుమారస్వామి పర్యవేక్షించారు.

వేలివెన్నులో...

ఉండ్రాజవరం : వేలివెన్ను గాంధీబొమ్మ సెంటర్‌లో నిర్వహిస్తున్న వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మరుగుదొడ్ల పరిశీలన

ఉండ్రాజవరం : మండలంలోని దమ్మెన్ను, కాల్దరి, ఉండ్రాజవరం, మోర్త గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను నిడదవోలు మండల అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. ఇంటింటికి వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నారా..? లేరా..? వాటిని వాడుతున్నారా..?లేదా..? అనే దానిపై వివరాలు సేకరించారు. బృందం సభ్యులకు స్థానిక ఎంపీడీవో వి.వీరాస్వామి, మండల పారిశుధ్య సమన్వయకర్త కె.ప్రకాష్ సహకరించారు.



పబ్లిక్ సర్వెంట్



బహిరంగ మల విసర్జనను నిర్మూలించాం

అబ్బిలి ఆంజనేయులు, ఎంపీడీవో

"మండలంలోని అన్ని కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి బహిరంగ మలవిసర్జనను నిర్మూలించాం. గ్రామ శివార్లలో కాపలాదారులను ఏర్పాటు చేసి బహిరంగ మలవిసర్జనకు పాల్పడే వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు నిలుపుదల చేయడం ద్వారా మండలాన్ని సంపూర్ణ బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దాం. మీకోసం కార్యక్రమాన్ని ద్వారా ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తీసుకురావాలి."

● నిడదవోలు రూరల్

రేపు సోపానం ఇంటర్వ్యూలు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : స్వయం ఉపాధి సోపాన రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సమిశ్రగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు కెనరా బ్యాంక్ నిడదవోలు బ్రాంచ్ అధికారులచే ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మండల ప్రజా పరిషత్ అధికారి అబ్బిలి ఆంజనేయులు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు రెండు ఖాతాలు ప్రారంబిం చేందుకు అవసరమైన డేటాతో హాజరుకావాలని ఆంజనేయులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో మేక మృతి

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని యర్నగూడెం రోడ్డులోని షాదీఖానా సమీపంలో సోమవారం విద్యుత్ స్తంభం దగ్గర షాక్‌తో మేక మృతి చెందింది. అసలే ఒక పక్క భారీ వర్షాలు, మరో పక్క ఇలా విద్యుత్ స్తంభం వద్ద షాక్ కారణంగా మేక చనిపోవడంతో ఆ ప్రాంత వాసులు భయాందోళనలకు గురయ్యారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 8465083765
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	వివేకం
రాధాకృష్ణ	నేనేరాజు నేనే మంత్రి
గణపతి	జయజానకీ నాయక

నంద్యాల తీర్పు - అభివృద్ధి వైపు

- ఉపఎన్నికల్లో టీడీపీ ఘన విజయం
- రెట్టించిన ఉత్సాహంతో టీడీపీ శ్రేణులు
- అంబరాన్నింటిన సంబరాలు



స్వీట్లు పంచుతున్న టీడీపీ కార్యకర్తలు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించి ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారని మండలం టీడీపీ అధ్యక్షుడు మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. నంద్యాలలో తెలుగుదేశంపార్టీ గెలవడం పట్ల హార్షం వ్యక్తపరుస్తూ సమిశ్రగూడెం వంతెన వద్ద మండల టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ చేసిన అభివృద్ధిని ప్రజలు మరచిపోలేరని విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని అన్నారు. జగన్ అహాంకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రజలు ఓటుతో తిప్పికొటారన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పటాసులను కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మారిశెట్టి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి తాతిపూడి బాలస్వామి , గ్రామ టీడీపీ అధ్యక్షుడు మద్దుకూరి శ్రీను, గోగిన శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ జాఫర్ షరీఫ్, అమ్మిరాజు, మానెం రాంబాబు, డీవీ శ్రీనివాస్, జుజ్జవరపు వెంకట సత్యనారాయణ, ఎం.మల్లిఖార్జునరావు, జి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

తాడిమళ్లలో.....

నంద్యాలలో తెలుగుదేశంపార్టీ విజయం సాధించడంతో తాడిమళ్ల గ్రామ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచి తమ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా 2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుం దనడానికి నంద్యాల గెలుపు నాంది పలుకుతోందన్నారు. కార్యక్రమంలో మారిశెట్టి సత్యనారాయణ, జుజ్జవరపు సత్యనారా యణ, అడ్డగర్ల గోవిందరాజు, జక్కా రత్తయ్య, ఉప్పల సూరిపండు తదితరులు పాల్గొన్నారు.



తాడిమళ్ళలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్యకర్తలు

అభివృదికి పట్టం కట్టిన ప్రజలు

నిడదవోలు : నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడానికి ముఖ్య కారణం చంద్రబాబు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలేనని శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు అన్నారు. సోమవారం నిడదవోలులో నంద్యాల ఉప ఎన్నికల గెలుపుపై పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గూడపాటి వెంకట్రావు, తిరుపతి సత్యనారా యణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే మీకోసం ధ్యేయం

నిడదవోలు : ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తోందని తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ, మండల ప్రజలంతా ప్రతీ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే మీ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఆర్జీలు సమర్పించిన ప్రతీ ఒక్కరికీ రశీదు అందజేసి సమస్య సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖాధికార్లకు వినతులను అందజేస్తామన్నారు. మండల పట్టణ ప్రజలందరూ మీ కోసం కార్యక్రమం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయానికి ఆరు, తహసీల్దార్ కార్యాలయానికి 13, హౌసింగ్ శాఖకు ఐదు, మొత్తం 24 అర్జీలను అధికారులు స్వీకరిం చారు. కార్యక్రమంలో గృహనిర్మాణ, దేవాదాయ, పశు సంవర్ధక, విద్యా, వైద్య ఆరోగ్య శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఐసీడీ ఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు

రూ. 50,000 విరాళం

నిడదవోలు : నిడదవోలు మండలంలోని తిమ్మరాజు పాలెం గ్రామంలో వేంచేసియున్న కోటసత్తెమ్మ అమ్మవారి దేవాలయ ఆవరణలో నిర్మిస్తున్న తొమ్మిది అంతస్థుల రాజగోపుర నిర్మాణానికి గూడా ఆది వెంకట నరసింహ మూర్తి, కళావతి దంపతులు యాభై వేల రూపాయల విరాళాన్ని కార్యనిర్వహణాధికారి పి.లోకేశ్వరికి ధర్మ కర్తల మండలి సభ్యులు దొమ్మేటి విశ్వేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఎస్.వి.కె.ఎ.శర్మల సమక్షంలో అందజేశారు.



విరాళం అందజేస్తున్న దాత నరసింహమూర్తి

మేనరిక వివాహాలతోనే అనర్థాలు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : మేనరికపు వివాహాలతో బుద్ధిమాన్యం గల పిల్లలు పుడతారని మండల విద్యాశాఖాధికారి పీవీ పాపారావు అన్నారు. సమిశ్రగూడెం భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సోమవారం వ్యాయామ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ మేనరికం వివాహాలు అనర్థాలకు కారణమని, వీటి వలన బుద్ధి మాద్యం, అంగవైకల్యం గల పిల్లలు పుడతారని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగుల తల్లి దండ్రులకు పాపారావు సూచించారు. ఫిజియోథెరపిస్ట్ జగదీష్ మాట్లాడుతూ కేంద్రంలో వివిధ పరికరాలను వినియోగించి వ్యాయామథెరపీ, ఫిజియోబాల్, గేట్ ట్రైనింగ్, బ్యాలెన్సింగ్ వంటి పద్ధతుల ద్వారా వ్యాయా మం చేయించడం వలన వైకల్య భాగాలకు రక్త ప్రసరణ జరిగి చైతన్యవంతమవుతాయన్నారు. దివ్యాంగులకు క్రమం తప్పకుండా నిత్యం వ్యాయామం నిర్వహించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని ఫిజియోథెరపిస్ట్ ఎ.జగదీష్ అన్నారు.



విద్యార్థులతో వ్యాయామం చేయిస్తున్న ఫిజియోథెరపిస్ట్ జగదీష్

బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శిగా సత్యనారాయణ

నిడదవోలు : బీజేపీ జిల్లా ఓబీసీ కమిటీ కార్యదర్శిగా నిడదవోలు పట్టణానికి చెందిన మోర్త సత్యనారాయణ నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భీమవరంలో నిర్వహించిన సమావేశంలో సత్యనారాయణ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సందర్భంగా మోర్త సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీని జిల్లా స్థాయిలో మరింత పటిష్ఠ పరిచేందుకు కృషి చేస్తానని, తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ, జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

అర్హత గల వారికే రుణాలు

నిడదవోలు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారిని వివిధ కార్పోరేషన్ల ద్వారా లోన్లకు ఎంపిక చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ అన్నారు. నిడదవోలు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్లకు సంబంధించి సబ్సిడీ లోన్లకు దరఖాస్తు చేసుకున్న వారికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులతో కలసి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీ షనర్ జి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగపరుచుకుని నిరుద్యోగులు తమ కాళ్లపై నిలబడాలని అన్నారు.



మెయిన్ రోడ్డులో వర్షం కురుస్తున్న దృశ్యం

పట్టణంలో భారీ వర్షం

నిడదవోలు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిడదవోలు పట్టణంలో భారీ వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. కార్యాలయాలకు వెళ్లే అధికారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు వర్షం కారణంగా ఇక్కట్లు పడ్డారు. మధ్యాహ్నం పలు ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులను వర్షం కారణంగా ఇళ్ళకు పంపివే శారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వర్షం కారణంగా విక్ర యాలు లేక వ్యాపారాలు బోసిపోయాయి. మరో రెండు రోజులు అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది.



పబ్లిక్ సర్వెంట్



350 దరఖాస్తులు ఆన్‌లైన్

కన్నమనాయుడు
ఎంపీడీవో, నరసాపురం

" మండలంలో గృహాలు లేని వారి వివరాలపై గ్రామాల వారీగా సర్వే నిర్వహించాం. ఈ సర్వేలో 28 గ్రామాలకు గాను సుమారు 550 దరఖాస్తులందాయి. వీటిలో ఇప్పటివరకు 350 దరఖాస్తులను ఆన్‌లైన్ చేశాం. మిగిలిన వాటిని ఈనెలాఖరు లోపు ఆన్‌లైన్ చేస్తాం. స్మార్ట్‌పల్స్ సర్వే ఆధారంగా తుది జాబితాను సిదం చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. "

● నరసాపురం

టీడీపీలో కొత్త ఉత్సాహం

నంద్యాల ఉప ఎన్నిక విజయంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు

నరసాపురం : నంద్యాల ఉపఎన్నిక విజయంతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఉపఎన్నిక ఫలితంపై పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పనులకు ఓటర్లు పట్టం కట్టడంతో తెలుగు తమ్ముళుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. 2019లో ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌గా పేర్కొన్న ఈ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడంతో రానున్న ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తారన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం కొత్త రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చేయడం, కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలందించడం, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంతో ప్రజల్లో చంద్రబాబు పాలనపై మరింత నమ్మకం పెరగడమే ఈ ఎన్నికల విజయానికి కారణమని తెలుగు తమ్ముళ్లు సంబరపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తీరంలో చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి రానున్న ఎన్నికల్లో కూడా పార్టీ విజయానికి దోహపడుతున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా పెండింగ్ పడుతూ వస్తున్న ఫిషింగ్ హార్బర్‌కు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి తెలిపింది. మొగల్తూరులో భారీ మంచినీటి ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. తీరం వెంబడి జాతీయ రహదారికి నోచుకుంటుంది. రూ. 25 కోట్లు దళితవాడల్లో మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. సుమారు రూ.100 కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్లు అభివృద్ధి



ర్యాలీ చేస్తున్న టీడీపీ నాయకులు

చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ అభివృద్ధే రానున్న ఎన్నికల్లో పార్టీని విజయం వైపు తీసుకెళ్లుతాయన్న నమ్మకం టీడీపీ శ్రేణుల్లో నెలకొంది. గడిచిన మూడేళ్లలో పార్టీ బలం ఇటు గ్రామాలు, పట్టణంలో కూడా మరింత పెరిగింది. పార్టీ శ్రేణులు ఇదే ఒరవడి కొనసాగిస్తే 2019 ఎన్నికల్లో టీడీపీ కంచుకోటలో తిరిగి పాగా వేయడం ఖాయమన్న ధీమాను పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు.



కేక్ కట్ చేస్తున్న బండారు పటేల్‌నాయుడు

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

నరసాపురం టౌన్ : నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో తీరంలో తెలుగు తమ్ముళ్లు సోమవారం సంబరాలు చేసుకున్నారు. పది రౌండ్లు పూర్తి కాగానే పార్టీ శ్రేణులంతా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ బాణసంచా కాల్చారు. తీన్‌మార్‌తో సెంటర్ మార్మోగింది. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అక్కడ నుంచి శివాలయం సెంటర్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, పటేల్‌నాయుడు, రాయుడు శ్రీరాములు, కొప్పాడ రవి మాట్లాడుతూ చంద్రబాబు పాలనపై నమ్మకం సన్నగిల్లలేదనడానికి నంద్యాల ఉప ఎన్నికల ఫలితమే నిదర్శమన్నారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ రత్నమాల, డాక్టర్ రాజ్యలక్ష్మి, అకన సుబ్రమణ్యం, గుగ్గిలపు ధర్మా, వీసీ పొన్నాల నాగబాబు, మౌలాలీ, కొల్లు పెద్దిరాజు, కాగితపు వెంకటేశ్వరావు, వాతాడి ఉమా, అంబటి ప్రకాష్, భూపతి నరేష్, జక్కంశ్రీమన్నారాయణ, అత్మరాజు, నాట్నా నరేష్, వటిప్రోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు	సమయం
77265	నిడదవోలు	ఉ. 4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ. 6.05
77203	గుడివాడ	ఉ. 7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ. 12.40
77025	భీమవరం	మ. 3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా. 5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా. 6.55
77241	రాజమండ్రి	రా. 7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా. 11.05

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ

నరసాపురం : అర్హులందరకీ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మీకోసం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడేరు, పాలకోడేరుకు చెందిన పద్మ, నర్సమ్మ, మరో 30 మంది పట్టాలిప్పించాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. స్పందించిన ఆయన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

మీకోసాని 24 వినతులు.. మీకోసంలో 24 వినతులొచ్చాయని అధికారులు తెలిపారు. మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన కట్టా నాగేశ్వరరావు, మల్లుల రాధాకృష్ణ, రాంబాబు శ్మశానన వాటికకు దారి చూపించాలని కోరారు. పేరుపాలెం గ్రామానికి చెందిన ఏసురాజు ఆక్రమణకు గురైన తన ఇంటి స్థలాన్ని సర్వే చేయించాలని కోరారు. పట్టణంలోని 16వ వార్డుకు చెందిన భాషా మున్సిపాలిటీ సిబ్బంది తన ఇంటి వద్ద చెత్త, చెదారం వేస్తున్నట్టు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో



ఫిర్యాదులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ

కార్యాలయ ఏవో రాధిక, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మజారాణి, డీవైఈవో సూర్యనారాయణమూర్తి, డీఎల్‌పీవో శ్రీరాములు, హౌసింగ్ డీఈ సిద్ధాంతి, డివిజన్ సర్వేయర్ శ్రీనివాస్, కో-ఆపరేటివ్ అధికారి మురళీకృష్ణ, పీఆర్‌ఈఈ రఘుబాబు, డీఈలు కనకరాజు, వెంకటనారాయణ, అనంతరాజు, మున్సిపల్ ఆర్‌ఐ శివాజీ, ఎక్సైజ్ ఎస్‌ఐ ఆనందకుమార్ పాల్గొన్నారు.



సమ్మె నోటీస్ అందిస్తున్న 'ఆశా' వర్కర్లు

6 నుంచి ఆశా వర్కర్ల సమ్మె

నరసాపురం రూరల్ : జీతం పెంపు, ఇతర డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఆశా వర్కర్లు సమ్మె బాట పట్టారు. వచ్చే నెల ఆరు నుంచి మూడు రోజుల పాటు సమ్మె చేస్తున్నట్టు సోమవారం మండలంలోని ఎల్‌బీచర్ల వైద్య సిబ్బందికి నోటీసు అందజేశారు. కనీస వేతనం రూ.6 వేలు చెల్లించాలని, పని భద్రత, బకాయిలు విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి తెలగంశెట్టి సత్యనారాయణ, ఆశా వర్కర్లు నాగమణి, సత్యదుర్గ పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో కన్నమనాయుడు, ఎంపీటీసీ డీవీఆర్, ఈవోపీఆర్‌డీ వీర్ల వెంకన్న

'యూనిట్లు నెలకొల్పాలి'

థామస్ బ్రిడ్జి (నరసాపురం అర్బన్) : యూనిట్లు నెలకొల్పిన వారికే రుణాలు మంజూరు చేస్తామని ఎంపీడీవో కె. కన్నమనాయుడు తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోతో పాటు ఈవోపీఆర్‌డీ వీర్ల వెంకన్న, ఎంపీటీసీ డీవీ రత్నప్రసాద్ తదితరులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. గత 15 రోజులుగా స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు కొనసాగుతున్నాయి. సోమవారం ఇంటర్వ్యూలకు 15 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు.

సంక్షిప్త సమాచారం..

సబ్‌స్టేషన్‌లో సాంకేతిక లోపం

రాత్రి వరకు విద్యుత్ కష్టాలు

నరసాపురం : పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సోమవారం సాంకేతిక లోపం తలెత్తడంతో రాత్రి వరకు పట్టణంలో అంధకారం నెలకొంది. ఉదయం 8 గంటలకు పోయిన కరెంట్ రాత్రి 6.30 గంటల వరకు రాలేదు. దీంతో నీటి కోసం ప్రజలు తీవ్ర కష్టాలు పడ్డారు. ట్యాంకులు ఖాళీ అవ్వడంతో మోటార్లు తిరగక కరెంట్ కోసం పడిగాపులు కాశారు. ఇక చిరు వ్యాపారులు కరెంట్ లేకపొవడంతో సాయంత్రం వరకు వృథాగా గడిపారు. దాదాపుగా పది గంటలకు లేకపోవడంతో ఇన్వర్టర్లు కూడా ఖాళీ అయిపోయాయి. దీంతో రాత్రి చీకటిల్లో గడపాల్సిన పరిస్థితి నెలకొంది.

30న 'వైఎన్'లో టూరిజం శాఖ పోటీలు

నరసాపురం టౌన్ : పట్టణంలోని వైఎన్ కళాశాలలో ఈనెల 30, 31న ఏపీ టూరిజం ఆధ్వర్యంలో పలు అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్ తెలిపారు. మొదటి రోజున పోస్టల్ మేకింగ్, మధ్యాహ్నం పేపర్ ప్రజంటేషన్, రెండో రోజున టూరిజం ఫొటోగ్రఫీ, మధ్యాహ్నం క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని పలు కళాశాల విద్యార్థులు పోటీలకు హాజరుకావచ్చన్నారు. ఇతర వివరాలకు కళాశాల కో-ఆర్డినేటర్‌ను రమణను సంప్రదించాలన్నారు.

నేటి నుంచి ఆసుపత్రిలో ఎంఆర్ వ్యాక్సిన్లు

మొగల్తూరు : నేటి నుంచి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఆర్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుతున్నామని డాక్టర్ కె.వి.రామకృష్ణ సోమవారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 15 ఏళ్ల లోపు విద్యార్థులకు వ్యాక్సిన్ వేశామన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోని విద్యార్థులు మంగళశారం నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకూ ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ వేయించుకునే వెసులు బాటు కల్పించామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'మీకోసం'కు రెండు వినతులు

మొగల్తూరు : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో రెండు వినతులు వచ్చినట్టు తహసీల్దార్ శ్రీపాద హరినాథ్ తెలిపారు. భూమిని సర్వే చేయించి ఇవ్వాలని ఒకరు, గృహం మంజూరు చేయాలని ఒక వినతిపత్రం అందించినట్టు ఆయన తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	వివేకం
శ్రీదేవి జానకి మినీ	ఆనందో బ్రహ్మ

పబ్లిక్ సర్వెంట్



సామూహిక ఎలుకల నివారణతో అధిక దిగుబడులు

డి. జాన్సన్,
మండల వ్యవసాయాధికారి, యలమంచిలి

“వరి చేలలో ఎలుకల వల్ల అధిక పంట నష్టపోవాల్సి వస్తుంది. అందువల్ల సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టాం. అందువల్ల సామూహిక ఎలుకల నివారణకు రైతులకు అవగాహన కల్పించి, ఎలుకల నివారణకు ప్రతి రైతుకు బ్రోమోడయోలిన్ మందును అందజేస్తున్నాం. దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి.”

● యలమంచిలి

దరఖాస్తులు ఆహ్వానం

పాలకొల్లు అర్బన్: స్థానిక కోకోనట్ మర్చంట్స్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ పి. నాగవేణి తెలిపారు. బోటనీ అధ్యాపకుని పోస్టుకు ఎంఎస్సీలో (బోటనీ) 50 శాతం మార్కులుపైగా వచ్చిన వారు ఒరిజనల్ సర్టిఫికెట్లను తీసుకుని సెప్టెంబర్ 4న కళాశాలలో హాజరు కావాలని తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	లై
శ్రీనివాస మినీ	నిన్నుకోరి
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	నేనే రాజు నేనే మంత్రి
దాసరి మినీ	ఆనందో బ్రహ్మ
మారుతి	జయ జానకి నాయక



నిరుపయోగంగా ఉన్న బాడవ లేసు భవనం

లేసు భవనం ఉన్నా.. ఉపయోగం సున్నా...


బాడవలో నిరుపయోగంగా లేసు భవనం
బోధకుల్ని నియమించకపోవడమే అసలు కారణం

యలమంచిలి: బాడవలో సుమారు రూ. 25 లక్షల నిధులతో డ్వాక్రా మహిళలకు లేసు భవనాన్ని నిర్మించారు. అయితే ఇది తమకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని వారు వాపోతున్నారు. మిషన్లు, లేసు వస్తువుల తయారీపై అవగాహన కల్పించే బోధకులే లేరని పలువురు మహిళలు అంటున్నారు. డ్వాక్రా మహిళలకు ఆ భవనం ఉపయోగపడనప్పుడు వ్యర్థమే కదా అని పలువురు అంటున్నారు. భవనం నిర్మించే సమయంలో ఎన్నో కలలుగన్నామని అవి కల్లలయ్యాయని ఇకనైనా అధికారులు దృష్టి సారించి డ్వాక్రా మహిళలకు ఉపయోగపడేలా ఆ భవనాన్ని తీర్చిదిద్దాలని, లేసు నేర్పడానికి శిక్షకుల్ని నియమించడం, తయారు చేసిన వస్తువులు నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం చేస్తే ఆర్థికంగా నిలదొక్కుకుంటామని పలువురు మహిళలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

లేసు భవనం వినియోగంలోకి తేవాలి

డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం నిర్మించిన లేసు భవనాన్ని అధికారులు వెంటనే వినియోగంలోకి తేస్తే ఆర్థికంగా నిలదొక్కుకుంటాం. ఈ భవనం నుంచి లేసు వస్తువులు తయారుచేసి విక్రయించి ఆర్థికంగా నిలదొక్కుకోగలమని ఆశించాం. అయితే మా ఆశలు నెరవేరేలా లేవు. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలి.

-వినుకొండ వెంకట లక్ష్మి, డ్వాక్రా మహిళ



సీఎం మూడేళ్ల కష్టానికి నిదర్శనమే ఈ గెలుపు

నంద్యాలలో విజయంపై ఎమ్మెల్యే నిమ్మల
టీడీపీ శ్రేణుల సంబరాలు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దృశ్యం

పాలకొల్లు అర్బన్: నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడేళ్ళుగా పడుతున్న కష్టానికి నిదర్శనమని ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. సోమవారం వెల్లడైన ఉప ఎన్నిక ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించిన సందర్భంగా స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద విజయోత్సవ సభ ఎమ్మెల్యే రామానాయుడు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ ఈ విజయం రానున్న సార్వత్రిక ఎన్నికలకు దర్పణంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి, వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి, ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి, పార్టీ నాయకులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, జడ్పీటీసీలు బోణం నాని, బొక్కా నాగేశ్వరరావు, కోడి విజయలక్ష్మి, సర్పంచ్‌ల ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు కడలి గోపాలరావు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు సత్కారం...

నంద్యాల ఉప ఎన్నికలో ప్రచారానికి పాలకొల్లు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే రామానాయుడుతోపాటు 35 మంది కార్యకర్తలు 25 రోజుల పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను సత్కరించారు. జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షుడు మహ్మద్ జానీ, పోడూరు జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు, పార్టీ నాయకులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, ఆరుమిల్లి శ్రీరామశ్రీనివాస్, అందే కోటి వీరభద్రం, ఉంగరాల లక్ష్మీ నరసింహారావు, చిట్టూరి సీతారామాంజనేయులు, కడలి గోపాలరావు, పీతల శ్రీనివాస్, అల్లు మురళీ, కె మాణిక్యాలరావు, పాముల రజనీకుమార్, విప్పర్తి చిట్టిబాబు, పెచ్చెట్టి బుజ్జి, తదితర 25 మంది కార్యకర్తలు నంద్యాలలో ప్రచారం నిర్వహించారు.



4వ వార్డు చవితి ఉత్సవాల్లో భక్తుల పూజలు

గణనాధునికి ప్రత్యేక పూజలు

పాలకొల్లు అర్బన్: వినాయక ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు నాల్గో రోజు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్యాగరాజు భవనం వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. రెల్లి వీధిలోని భారీ మట్టి వినాయక విగ్రహానికి పండితులు దర్భా నరసింహమూర్తి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఇంకా ఏవీఎస్ కాలనీలోని లక్ష్మీగణపతి ఆలయంలో గణపతి పూజ, ఏకవార రుద్రాభిషేకం, గణపతి సహస్రం, లక్ష్మీ అష్టోత్తరం నిర్వహించారు. ఇంకా బంగారం దుకాణాల వద్ద, బ్రాడీపేట, హౌసింగ్ బోర్డుకాలనీ, ఎల్‌ఆర్‌పేట తదితర ప్రాంతాల్లో గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలి

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మురళీకృష్ణ



చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

పాలకొల్లు: 9 నెలలు నుంచి 15 ఏళ్ళ లోపు వయస్సుగల పిల్లలందరికీ తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల మురళీకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక నారాయణ స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ డీన్ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ రావూరి విజయకుమార్, రీజనల్ ఇన్‌చార్జి గణేష్, ఓఒ నాగరాజు, బోధన సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో...

పాలకొల్లు టౌన్: స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. శ్రీరామ్‌స్కూల్‌లో 264 మంది విద్యార్థులకు, శ్రీవెంకటేశ్వర మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 58 మంది విద్యార్థులకు, సుభాష్ చంద్రబోస్ స్కూల్‌లో 656 మంది విద్యార్థులకు, బద్దావానిపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 26 మంది విద్యార్థులకు, ఇంకా పలు పాఠశాలలో 1200 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేయించారు.

ఈ సందర్భంగా లయన్ దేవత రవికుమార్ మాట్లాడుతూ 9 నెలలు నుంచి 15 ఏళ్ళ వయస్సుగల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించడం వల్ల ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుందని వివరించారు. వ్యాక్సిన్ వేయించుకున్న చిన్నారులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పీఆర్వో సొలస రాంప్రసాద్, కార్యదర్శి కేవీ నరశింహం, కోశాధికారి డాక్టర్ కె జయభారతరెడ్డి, జోన్ చైర్‌పర్సన్ కొమ్ముల మురళీకృష్ణ, సభ్యులు బంగారు మనోజ్ విష్ణు, ద్వారా ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ వల్లభు

నంద్యాల ఓటర్లు ధర్మాన్నే గెలిపించారు
మునిసిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి

పాలకొల్లు టౌన్: వైసీపీ అధినేత జగన్ కోరినట్లుగా నంద్యాల ప్రజలు ధర్మాన్ని గెలిపించారని మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో ధర్మానికి, అధర్మానికి మధ్య పోటీ జరుగుతుందని, ధర్మాన్ని గెలిపించాలని వైసీపీ అధినేత జగన్ ఎన్నికల ప్రచారంలో పదేపదే ప్రస్తావించడంతో ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడం ద్వారా ధర్మాన్ని గెలిపించారని ఎన్నిక ఫలితం రుజువు చేసిందన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి, కౌన్సిలర్లు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, ధనాని సూర్యప్రకాష్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దాతల వితరణ

పాలకొల్లు అర్బన్: స్థానిక రాహుల్ వృద్ధుల ఆశ్రమంలో సోమవారం లంకల కోడేరుకు చెందిన డాక్టర్ అల్లూరి సత్యనారాయణ రాజు స్మృత్యర్థం భార్య విజయలక్ష్మి వృద్ధులకు పండ్లు, స్వీట్లు అందించి, మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. అదే విధంగా పట్టణానికి చెందిన వీరా సూర్యనారాయణ స్మృత్యర్థం ఆయన అల్లుడు గవర యుగంధర శేషగిరిరావు వృద్ధులకు పండ్లు, సాయంత్రం భోజనాలు ఏర్పాటు చేశారు. ఇంకా పట్టణానికి చెందిన ముత్యాల శైలజ పుట్టిన రోజును పురస్కరించుకుని వృద్ధులకు పండ్లు అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు జోగాడ ఉమామహేశ్వరరావు, వృద్ధులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం హర్షం

పాలకొల్లు అర్బన్: బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ రాజకీయ పార్టీ ఆవిర్భావం జరుగుతుందని ఆదివారం గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ప్రకటించడంపై నరసాపురం డివిజన్ బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. సోమవారం కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి చినిమిల్లి గణపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గణపతిరావు మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు న్యాయం జరగని పక్షంలో త్వరలో బీసీ రాజకీయ పార్టీ పెడతానని ఆర్. కృష్ణయ్య ప్రకటించడం, త్వరలోనే విశాఖ, తిరుపతి, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ తదితర ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించి బీసీలను చైతన్యవంతుల్ని చేస్తామని ప్రకటించడంపై ఆనందం వ్యక్తం చేశారు. డివిజన్ అధ్యక్షుడు బిహెచ్ వెంకటేష్ వడయార్ మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేర్చే అంశాన్ని బీసీలకు అన్యాయం జరగకుండా ఏ విధంగా రిజర్వేషన్ కల్పిస్తారో స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.


నారాయణ దత్తు

పింఛను ఇచ్చి ఆదుకోరూ

అధికారులకు వృద్ధుడి వినతి

యలమంచిలి: మండలంలోని కట్టుపాలెంలో నాగాబత్తుల నారాయణదత్తు అనే వృద్ధుడు తాను లేవలేని స్థితిలో ఉన్నా పింఛను ఇవ్వడంలేదని వాపోయాడు. ఒక పక్క కాళ్ళు పడిపోయి వృద్ధాప్యంతో పనిలోకి వెళ్ళలేని పరిస్థితి. నారాయణదత్తు దివ్యాంగుల పింఛన్‌కు అర్హత ఉన్నా పట్టించుకోవడంలేదని ఆరోపించాడు. తనకు కాళ్ళు చచ్చుబడినా మండల కార్యాలయం చుట్టూ పది సార్లయినా ప్రదక్షిణాలు చేశానని అయినా అధికారులు కరుణించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మండల కేంద్రానికి వెళ్ళడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో స్థానికుల మోటారు వాహనాలపై వారిని బ్రతిమాలి వెళ్తున్నానని కన్నీటి పర్యంతమయ్యాడు. కనీసం తనది గంజన్నం కూడా తినలేని పరిస్థితి అని, అధికారులు స్పందించి పింఛను సదుపాయం కల్పించాలని వేడుకుంటున్నాడు.


యలమంచిలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మండల టీడీపీ నాయకులు


మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్‌లో కార్యకర్తలకు స్వీట్స్ తిని పిస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీ తదితరులు


మొగల్తూరులోని పులపర్తివారితోటలో టీడీపీ నాయకుల సంబరాలు

టీడీపీ విజయోత్సవం

స్వీట్లు పంచిన టీడీపీ నాయకులు

మోటార్ సైకిళ్ల ర్యాలీలు

యలమంచిలి: నంద్యాల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించినందుకుగాను టీడీపీ నాయకులు యలమంచిలి మండల ప్రధాన కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం చంద్రబాబు ఘన విజయానికి ఇదే నిదర్శనమని ఎంపీపీ బొప్పన సుజాత, జడ్పీటీసీ బోణం నానిలు అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చిట్టూరి ఆంజనేయులు, తాళ్ళూరి సత్యశ్రీనివాస్, ఆరుమిల్లి రామశ్రీనివాస్, పీతల శ్రీనివాస్, శనగల శ్రీనివాస్, సర్పంచ్ వెలిచేటి నరసింహవర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే బాడవ గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మిగతా గ్రామాల్లోనూ సంబరాలు జరిగాయి.

మొగల్తూరు : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయకేతనం ఎగురవేయడంతో పార్టీ సంబరాలు అంబరాన్నంటాయి. మండలంలోని పలు కూడళ్లలో పార్టీ నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్‌లో జరిగిన సంబరాల్లో పార్టీ మండల అధ్యక్షుడు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు మాట్లాడుతూ మూడేళ్ల తెలుగుదేశం పార్టీ పరిపాలనపై గల ప్రజావిశ్వాసమే తమను గెలిపించిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సమర్థ నాయకత్వానికి నంద్యాల ప్రజలు పట్టం కట్టారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత జగన్‌మోహనరెడ్డి, ఎమ్మెల్యే రోజా ప్రజల అభీష్టాన్ని గౌరవించాలన్నారు. సీఎంను నడిరోడ్డుపై కాల్చివేయాలని ఎన్ని పిలుపునిచ్చినా ప్రజలు టీడీపీ పక్షాన నిలిచారనడానికి ఈ ఫలితమే నిదర్శనమన్నారు. 2019లో టీడీపీ తిరిగి అధికారంలోకి వస్తుందనే సంకేతం నంద్యాల ఫలితమేనన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బళ్ల శ్రీను, ఉపాధ్యక్షుడు పాలా రాంబాబు, యువత అధ్యక్షుడు నాగిడి రాంబాబు, ఆరోగ్య కమిటీ చైర్మన్ రాయుడులక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధనపు సుధాకర్, మామిడిశెట్టి సత్యనారాయణ, పులపర్తి నానాజీ, వెలిది ముక్తేశ్వరరావు, డొల్లా రత్నంరాజు, అనంతపల్లి రాధాకృష్ణ, పంపన శ్రీకృష్ణ భగవాన్, వేండ్ర నాగరాజు, యాళ్ళ శ్రీను, గుండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

మొగల్తూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నంద్యాల ఫలితాలు వెలువడిన వెంటనే కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యాలయ ఇన్‌చార్జి యాతం పాండురంగారావు మిఠాయిలు పంపిణీ చేసి టీడీపీపై ప్రజలకు ఉన్న విస్వాసమే నంద్యాలలో టీడీపీని విజయం వరించిందన్నారు.


పులపర్తివారితోటలో..

రామన్నపాలెం పంచాయతీ పులపర్తివారితోట వంతెనపై టీడీపీ కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. భారీ బాణసంచా కాల్చి తెలుగుదేశం జిందాబాద్, చంద్రబాబు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బళ్ళ శ్రీను మాట్లాడుతూ 2019లో తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందనేదానికి నంద్యాల ఉప ఎన్నిక నిదర్శనమన్నారు. కాకినాడ కార్పొరేషన్‌లోనూ తమ పార్టీ విజయం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పులపర్తి నానాజీ, యాతం పాండురంగారావు, బీపీఎస్, దేవిరెడ్డి శివకృష్ణ, ఆకన వెంకట్రావు, రావి రాధాకృష్ణ, కట్టా రాంబాబు, పులపర్తి విజ్జింబాబు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పేరుపాలెం సౌత్, ముత్యాలపల్లి గ్రామాల్లోనూ టీడీపీ కార్యకర్తలు గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి మిఠాయిలు పంచారు.

ఘనంగా వినాయక నిమజ్జనాలు

మొగల్తూరు: వినాయక చవితి సందర్భంగా పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను మూడో రోజు కావడంతో సోమవారం నిమజ్జనం చేశారు. మొగల్తూరు కోట, పేటపల్లం, సత్రవుపాలెం, నక్కావారిపాలెం, హైస్కూల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను విచిత్ర వేషధారణలు, యువకుల కేరింతలు, డ్యాన్స్‌లు, రంగులు చల్లుకుంటూ, బాణసంచా కాలుస్తూ గణనాథుడిని ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.


గణనాథుడిని ఊరేగిస్తున్న దృశ్యం


అలంకరణలో క్షీరారామ లింగేశ్వర స్వామి (ఇన్‌సెట్‌లో) శివ పురాణం చెబుతున్న యజ్ఞ నారాయణ

డిసెంబర్‌లోపు ఇంటి పన్ను వసూళ్లు పూర్తి చేయాలి


మొగల్తూరు పంచాయతీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో శ్రీరాములు

మొగల్తూరు : ఈ ఏడాది డిసెంబర్‌లోపు ఇంటి పన్నులు పూర్తిస్థాయిలో వసూలు చేయాలని డీఎల్‌పీవో జి.శ్రీరాములు అన్నారు. సోమవారం మొగల్తూరు పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఆయన రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కలిసిన విలేకరులతో మాట్లాడుతూ తన పరిధిలోని 250 పంచాయతీల్లో 13 కోట్లు 66 లక్షల 53 వేలు రూపాయలు పన్నులు వసూలు చేయాల్సి ఉండగా రూ.64 లక్షల 95వేలు వసూలు చేశామన్నారు. మిగిలిన మొత్తాన్ని వారానికి కనీసం 5 శాతం చప్పున వసూలు చేయాలని టార్గెట్‌గా పెట్టుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రతీ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. వారంలో ఒక రోజు మండల స్థాయి అధికారులు తాము ఎంచుకున్న గ్రామంలో పర్యటించి ఆ గ్రామంలోని పారిశుధ్యాన్ని మెరుగుపరిచేలా చూడాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.ఎం.వైభవతి పాల్గొన్నారు.

క్షీరా రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు

పాలకొల్లు అర్బన్: పంచారామ క్షేత్రమైన శ్రీక్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తుల ఆర్థిక సహాయంతో 500మందికి అన్నసమారాధన నిర్వహించారు. అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. అదే విధంగా ఆలయం ప్రాంగణంలో ఉన్న గోశాలలోని గోవులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పంచహారతులు ఇచ్చి, ప్రత్యేకంగా అలంకరించారు. ఈకార్యక్రమాల్లో ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ, ట్రస్టీలు నాళం బాబి, ఎ ప్రసాద్, కె సుబ్బారావు, టి వెంకటేశ్వర్లు, ఓడూరి రాజామణి, సత్యనారాయణ రాజు, సూర్యశ్రీ, కార్యాలయం సూరిండెంటెంట్ ఎంఎన్‌స్వామి, సిబ్బంది. అర్చకులు ఎం మల్లికార్జున రావు, కె.నాగబాబు, పూర్ణయ్య, కిష్టప్ప, అభిషేక పండితులు భమిడిపాటి వెంకన్న, మద్దూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. కళారాధనలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా పేరూరు గ్రామానికి చెందిన ఎన్.యజ్ఞ నారాయణ శివపురాణం కథాకాలక్షేపం నిర్వహించారు.

సోపానం ఇంటర్వ్యూలకు 2 వేల మంది హాజరు

యలమంచిలి: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సోపానం ఇంటర్వ్యూల్లో సుమారు 2వేల మంది అభ్యర్థులు హాజరయ్యారని సూపరింటెండెంట్ కుమారి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు డీసీసీబీ యలమంచిలి, వల్లూరు గ్రామ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని తెలిపారు. ఈనెల 31వ తేదీతో ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తి అవుతుందని ఎంపీడీవో ఆర్‌సి ఆనందకుమార్ వెల్లడించారు.

జీలుగుమిల్లిలో జోరు వాన

జీలుగుమిల్లి: మండలంలో సోమవారం జోరువాన కురిసింది. పలు చోట్ల వరదనీరు రోడ్లపైకి చేరింది. దర్భగూడెం కాలువ, లక్ష్మీపురం, అశ్వారావుపేట, లంకాలపల్లి కాలువలపై నుంచి వరదనీరు పొంగి ప్రవహించింది. పలుచోట్ల వరి చేలకు గండ్లు పడ్డాయి. జోరు వానకు రహదారిపై వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.



జీలుగుమిల్లిలో వర్షం కురుస్తున్న దృశ్యం

పబ్లిక్ సర్వెంట్



సాగులో సాంకేతిక పద్ధతులపై రైతులకు శిక్షణ

టి.ముత్యాలరావు, మండల వ్యవసాయ శాఖాధికారి, టి.నర్సాపురం

"చంద్రన్న రైతు క్షేత్రం ద్వారా రైతులకు పంటల సాగులో సాంకేతిక పద్ధతులను తెలియజేసి వ్యవసాయ ఖర్చును తగ్గించి నాణ్యమైన దిగుబడులు సాధించడంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంటకు అగ్గి తెగులు, పొడ తెగులు ఆశిస్తోంది. వాతావరణంలోని తేమ వలన, చల్లని వాతావరణం వలన పంటలకు తెగుళ్ల వస్తున్నాయి. వీటి నివారణకు నత్రజని ఎరువులు తాత్కాలికంగా తగ్గించాలి. కాంప్లెక్స్ ఎరువులను వాడరాదు. పొలం గట్టు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి."

● బుట్టాయగూడెం

అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలు

● నంద్యాలలో టీడీపీ ఘన విజయం

● అంబరాన్నంటిన సంబరాలు



టి.నర్సాపురంలో సంబరాలు చేసుకుంటున్న నాయకులు

బుట్టాయగూడెం : నంద్యాల గెలుపు రాష్ట్రాభివృద్ధి మలుపు అని టీడీపీ నాయకులు అన్నారు. విజ్ఞతతో ఓటువేసి టీడీపీని గెలిపించిన నంద్యాల ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని మాత్రమే కోరుకుంటున్నారని మరోసారి రుజువు చేశారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో సోమవారం మండల పార్టీ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కొమ్ముగూడెం సెంటరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద విజయోత్సవ కేకును మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు తదితరులు కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పాయం గవరయ్య, ఏఎంసీ డైరెక్టర్ గద్దె అబ్బులు, సొసైటీ అధ్యక్షుడు కలగర రాము, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నల్లూరి కృష్ణమోహన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొబ్బర ఏలీషా, ఫుడ్ కమిటీ డైరెక్టర్ ఉండవల్లి సురేష్, ఎస్‌కె.బాజీ తదితరులు పాల్గొన్నారు.

టి.నర్సాపురంలో...

టి.నర్సాపురం : తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలనే నంద్యాల ప్రజలు టీడీపీ పార్టీకి పట్టం కట్టారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, జడ్పీటీసీ నల్లూరి వెంకట చలపతిరావు, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నమనేని మధు అన్నారు. ప్రధాన సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విజయోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు అద్దంకి జగ్గారావు, సర్పంచ్లు సోంబాబు, బాలరాజు, సీనియర్ నాయకుడు మండవ రాజాకృష్ణారావు, సత్యనారాయణ, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు తోట లక్ష్మీనారాయణ, పీఏసీ. పవన్, తోట పెదనాయుడు, రామ్మోహన్, నాళం ప్రసాద్, వీరంకి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో...

కొయ్యలగూడెం : నంద్యాలలో టీడీపీ ఘన విజయంపై నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం నుంచే టీడీపీ నాయకులు ర్యాలీలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని నినాదాలు చేశారు. కొయ్యలగూడెం, డిప్పకాయలపాడు, కన్నాపురం, పొంగుటూరు, ఎర్రంపేట తదితర గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, గంటా శ్రీను, రాచూరి మదన్, నిమ్మగడ్డ రవీంద్రనాథ్, మార్ని శ్రీను, యనమదల ప్రసాద్, కన్నాపురం ఎంపీటీసీ బాజీ, చిన్నబాబు, సొంగా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో...

జీలుగుమిల్లి: కష్టపడి పనిచేస్తే విజయం వరిస్తుందని టీడీపీ కార్యకర్తలు, నాయకులు రుజువు చేశారని జడ్పీటీసీ సభ్యుడు బి.రాజబాబు అన్నారు. నంద్యాల్లో టీడీపీ గెలుపొందటంతో జీలుగుమిల్లి టీడీపీ నేతలు జగదాంబ సెంటరులో సోమవారం ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. వైస్ ఎంపీపీ గూడపాటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సైతం టీడీపీదే విజయమని, అందుకు నంద్యాల ఎన్నికలే సంకేతమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు సుంకవల్లి సాయి, ఎంపీటీసీ కొమ్ము రవికుమార్, నాయకులు కోర్ల సత్యనారాయణ, చిర్రి వెంకటేశ్వరావు, యాంద్ర రాజేంద్ర, గద్దే సుబ్రహ్మణ్యం, గారపాటి శ్రీను, కలగర శ్రీను, యలమాటి నరసింహరావు, పేరుబోయిన జగ్గారావు, మావుళ్ల అప్పారావు ఉండవల్లి కొండలరావు పాల్గొన్నారు.



కొయ్యలగూడెంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

పోలవరంలో..

పోలవరం : నంద్యాలలో తెలుగుదేశం పార్టీ గెలుపుతో పోలవరం టీడీపీ శ్రేణులు పండుగ చేసుకున్నాయి. టీడీపీ మండల అధ్యక్షుడు పాపోలు రత్తయ్య పలువురు నాయకులతో కలిసి పోలవరం సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోడ్డుపై మిఠాయిలు పంచి బాణాసంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు. మండలంలో పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పోలవరం చేరుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధే విజయానికి నాంది అన్నారు. కార్యక్రమంలో రాంబాబు, శ్రీనివాస్, అప్పల నరసింహరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హుల పేర్లు నమోదు చేయాలి

పోలవరం : పోలవరం ప్రాజెక్టు రెండో విడతలో ముంపునకు గురయ్యే గ్రామాల్లోని కొందరి పేర్లు అర్హుల జాబితాలో నమోదు కాలేదని ఏజెన్సీలో పైడాకులమామిడి,శివగిరి, సిరివాక తదితర గ్రామాల నుంచి వచ్చిన మహిళలు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే చేసినప్పుడు జాబితాలో తమ పేర్లు ఉన్నాయని, ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో తమ పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు సర్వే నిర్వహించి అర్హత గల వారి పేర్లను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీ-ఫారమ్ పట్టాల భూములకు గతంలో భూమికి భూమి అందించారని, చెట్లకు నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. ఆర్వోఎస్ఆర్ భూములకు కూడా నష్టపరి హారం అందించాలని తహసీల్దార్ ముక్కంటికి వినతి పత్రం అందజేశారు. ఆందోళనలో పాల్గొన్న నిర్వాసితులు చిన్నా, రామలక్ష్మి, పెంటమ్మ, తదితరులు తహసీల్దార్‌తో మాట్లాడుతూ కొన్ని తరాలుగా ఇక్కడే నివసిస్తున్నామని, తమకు న్యాయం చేయాలని కోరారు. దాంతో తహసీల్దార్ మాట్లాడుతూ పూర్తి విచారణ నిర్వహిస్తామన్నారు.

భూములకు సరిహద్దులు చూపండి



మండల కేంద్రంలో ప్రదర్శన చేస్తున్న గిరిజన నిర్వాసితులు

బుట్టాయగూడెం : గిరిజన నిర్వాసితులకు పంపిణీ చేసిన భూములకు తక్షణమే సరిహద్దులు చూపించాలని కోరుతూ అఖిల గిరిజన కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో గిరిజన నిర్వాసితులు సోమవారం మండల కేంద్రంలో ప్రదర్శన, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ చిన్నికృష్ణకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కారం వాసు, మడకం చలపతిరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన ఏలేరుపాడు మండలం కొయిదా పంచాయతీలోని కాషారం, కాకిస్నూరు, వీరవల్లి, గార్లగొంది, కొయిదా గ్రామాలకు చెందిన గిరిజనులు భూములు కోల్పోగా, వారికి బుట్టాయగూడెం మండలం దొరమామిడి పంచాయతీ పరిధిలోని భూములను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో భూమికి భూమిని నిర్వాసితులకు ఇచ్చిందన్నారు. నేటికీ పంపిణీ చేసిన భూములను సర్వే చేసి సరిహద్దులు చూపకపోవడంతో ఎవరి భూమి ఎక్కడ ఉన్నదో తెలియక నిర్వాసితులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయం చేయాలన్న హద్దులు లేకపోవడంతో పంటలు సాగు చేయలేకపోతున్నామని, రెవెన్యూ అధికారులు తక్షణమే సర్వే చేసి హద్దులు చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి నాయకులు పాయం మూకరాజు, వేట్ల రాజారెడ్డి, కాగడ కన్నారావు, జి.పోసిరెడ్డి, కె.రాముడు, వి.రాణిరత్నమ్మ, కె.రాజులు నాయకత్వం వహించగా గిరిజన నిర్వాసితులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించండి

బుట్టాయగూడెం : అధికారులు, ప్రకటించినట్లుగా తనకు ఉపాధి అవకాశాన్ని కల్పించాలని కోరుతూ విద్యుత్ షాక్‌కు గురై మరణించిన విద్యార్థి తండ్రి సోయం వెంకటేశ్వరావు ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావును సోమ వారం కలిసి వేడుకున్నాడు. నాలుగు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నానని, నేటికీ ఎటువంటి ఉపాధిని చూపలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చాడు. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఐటీడీఏ ఎదురుగా ఉన్న ఏపీ గిరిజన గురుకుల బాలుర కళాశాల వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో కుక్కునూరు మండలం అమరవరం పంచాయతీ రాజీవ్ నగర్‌కు చెందిన సోయం రామ్మూర్తి మరణించడం తెలిసిందే. అతనితోపాటు మరో విద్యార్థి కూడా మరణించాడు. మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఐటీడీఏలో ఏదో ఒక ఉద్యోగం ఇచ్చి ఆదుకుంటామని అప్పటి పీవో ఎస్.షణ్మోహన్ ప్రభుత్వపరంగా హామీ ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతగానో ఆనందించారు. వారి ఆశలు ఎక్కువ రోజులు లేకుండా పోయాయి. నెలలు గడుస్తున్నా ఉపాధి అవకాశాలను చూపకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో బాధితులు ఐటీడీఏ చుట్టూ తిరు గుతున్నారు. సోమవారం బాధితుడు వెంకటేశ్వరావు ఏపీవోను కలిసి ఉపాధి కల్పించాలని వేడుకున్నాడు. అధికారులు చెప్పిన సమాధానంతో ఆగ్ర హంతో ఊగిపోయి తన బిడ్డను తనకు తెచ్చి ఇవ్వాలని వెళ్లిపోయాడు. అధి కారుల తీరు పట్ల పలువురు గిరిజనులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.



గోతుల్లో నీటిని తొలగిస్తున్న ఆర్అండ్‌బీ సిబ్బంది

రోడ్డు మరమ్మతులు షురూ

ఆంధ్రజ్యోతి కథనానికిస్పందన

జీలుగుమిల్లి: జీలుగుమిల్లి - జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిపై ఆంధ్రజ్యోతిలో సోమవారం 'అదమరిస్తే అంతే సంగతి' అనే శీర్షికన వచ్చిన కథనానికి ఆర్అండ్‌బీ శాఖ అధికారులు స్పందించారు. లక్ష్మీపురం నుంచి జీలుగుమిల్లి వరకు రాష్ట్ర రహదారిపై ఏర్పడ్డ గోతుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం బీటీ చిప్స్ యాష్(పౌడర్)తో కలిసిన కాంక్రీటును గోతుల్లో పోసే పనిని చేపట్టారు. వర్షం రావటంతో ముందుగా రహదారిపై గుంతల్లో నీటిని తొలగించి అనంతరం మరమ్మతులు చేపడ తామని అధికారులు తెలిపారు.

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలి

టి.నర్సాపురం : పాతపెన్షన్ విధానాన్నే కొనసాగించాలని కోరుతూ విజయవాడలో ఉద్యోగులు నిర్వహించే మిలియన్ మార్చ్ కార్యక్రమానికి మద్దతుగా సోమవారం మండలంలోని ఉపాధ్యాయులు బొర్రంపాలెం నుంచి టి.నర్సాపురం మండలం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు జి.లక్ష్మణరావు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ నుంచి దేశంలో అమలవుతున్న సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, సెప్టెంబర్ ఒకటో తేదీన విజయవాడలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సినిమా గైడ్

పోలవరం :	
గంగాభవాని	వివేకం
కొయ్యలగూడెం :	
మహాలక్ష్మి	జయ జానకి నాయక
రామదుర్గ	నేనే రాజు నేనే మంత్రి



నేడు కవి సమ్మేళనానికి తరలిరండి

తణుకు అర్బన్: గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా ఈనెల 29వ తేదీన జిల్లా రచయితల సంఘం ఏలూరులో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ ఉపాధ్యక్షుడు కోసూరి గాంధీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు సీనియర్ సిటిజన్స్ సంఘ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కవి సమ్మేళనానికి తణుకు ప్రాంత కవులు, రచయితలు, భాషాభిమానులు విచ్చేయాలని కోరారు.

లబ్ధిదారుల ఎంపిక

తణుకు అర్బన్: ప్రభుత్వం అందజేస్తున్న రుణాలు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మునిసిపల్ కార్యాలయంలో 2017-18 సంవత్సరానికి సంబంధించి లబ్ధిదారులకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరికి ఇంటర్వ్యూలు..

మంగళవారం ఉదయం 10 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో యూబీఐ, ఎస్‌బీఐ సజ్జాపురం, రాజీవ్ చౌక్ బ్యాంక్‌లకు దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మునిసిపల్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు.

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 20వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 29న డెలివరీ ఇస్తారు. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 23, 24 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 29న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 23, 24 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 29న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	అర్జున్ రెడ్డి
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	వివేకం
శ్రీచిత్ర	విఐపీ -2
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	అర్జున్ రెడ్డి

అత్తిలి :

వెంకట్రామా	వివేకం
కనకదుర్గ	జయ జానకి నాయక

ఆలోచనా దృక్పథంలో మార్పు రావాలి

విద్యార్థులకు న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామింగ్ నిపుణుడు గంగాధర్ సూచన



సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్

తణుకు: మానవుని జ్ఞాపకశక్తిలో కనీసం ఒక శాతం కూడా వినియోగించ లేకపోతున్నామని న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామింగ్ నిపుణులు టి. గంగాధర్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనా దృక్పథంలో మార్పు తెచ్చుకుని సహేతుకంగా ఆలోచించాలన్నారు. వ్యతిరేక విధానాలను ఆలోచనా ధోరణులను విడనాడాలన్నారు. విద్యార్థులు ఏదైనా సాధించాలంటే ఆపని చేయగలమనే నమ్మకం ఏర్పరచుకుంటే తాము అనుకున్న రంగాలలో ముందుకు వెళ్లగలరన్నారు. జ్ఞాపకశక్తిని పెంపొందింపచేసి ఏకాగ్రత కలుగజేసే అనేకమైన మెలకువలను తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అరుణ మాట్లాడుతూ పట్టుదల, ఏకాగ్రత ఉంటే విద్యార్థినులు సాధించలేనిది ఏమి లేదన్నారు. కళాశాల వ్యవస్థాపకుడు, సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన విద్యార్థులలో ఉన్న బిడియం పోగొట్టి వారు తమ విద్యా సంబంధ విషయాలలో ముందుకు వెళ్లడానికి ఇటువంటి నైపుణ్య తరగతులు ఉపయోగపడతాయన్నారు. ప్రముఖ పాత్రికేయుడు సోమసుందర్ మాట్లాడుతూ ఈ న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులలో బోధనా విలువలు, నైపుణ్యం పెంపొందించడం సాధ్యమవుతుందన్నారు. దీని ద్వారా ఏకాగ్రత సాధించే సాధనా నైపుణ్యం అలవడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు యు. లక్ష్మీసుందరీబాయి, కె. పద్మజారాణి, ఏఎస్‌వీఎస్ కుమార్, డాక్టర్ జి. అమృతవల్లి, విద్యార్థులు పాల్గొన్నారు.



మునిసిపల్ కార్యాలయంలో స్వీట్లు పంచుకుంటున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ వెంకటలక్ష్మి

ప్రతిపక్షం విమర్శల్ని పట్టించుకోని ఓటర్లు

నంద్యాలలో గెలుపుపై ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు/తణుకు అర్బన్: నంద్యాల నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం శుభపరిణామమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సోమవారం తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అభివృద్ధే ధ్యేయంగా మూడేళ్ల కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలుస్తున్నాయన్నారు. ప్రతిపక్షాలు పని కట్టుకుని చంద్రబాబుపై విమర్శలు చేసినా పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు పాలనపై నంద్యాల ప్రజ లు పూర్తి విశ్వాసం వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు.

శుభ పరిణామం: మునిసిపల్ చైర్మన్ వెంకన్నబాబు

నంద్యాల కురుక్షేత్రంలో ధర్మక్షేత్రంగా తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం శుభపరిణామమని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. మునిసిపల్ కార్యాలయం వద్ద, నరేంద్ర సెంటర్, వెంకటేశ్వర సెంటర్ వద్ద స్వీట్లు పంచిపెట్టారు. ప్రజల్లో కుల, మతాలు రెచ్చగొట్టి అశాంతి సృష్టిస్తు పబ్బం గడుపుకునే నాయకులకు నంద్యాల ప్రజలు తీర్పే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో తాతపూడి మారుతీరావు, తోట సూర్యనారాయణ, చదలవాడ నాని, పల్లపరావు, ఎస్‌వీఎస్ శర్మ, వంటెద్దు రాజా పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ...

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,456 ఓట్లు భారీ మెజారిటీతో విజయం సాధించినందులకు తణుకు మండలం వేల్పూరు గ్రామంలో సర్పంచ్ పెనుమర్తి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ పార్కు వద్ద కేక్ కట్ చేశారు. మండల ఉపాధ్యక్షుడు వల్లూరి వెంకట రామ్మోహన్, వేల్పూరు గ్రామ ఉప సర్పంచ్ రెడ్డి నరేంద్రప్రసాద్, పార్టీ అధ్యక్షుడు రెడ్డి కేశవ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రజా తీర్పు ఇది: సరళాదేవి

నంద్యాలలో తెలుగుదేశం పార్టీ విజయం పార్టీ సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వావిలాల సరళాదేవి అన్నారు. సోమవారం నంద్యాలలో టీడీపీ గెలుపు బావుటా ఎగుర వేసిన సందర్భంగా మునిసిపల్ కార్యాలయ ఆవరణలో మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు సమక్షంలో పార్టీ విజయం పై నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకుని తమ హర్షం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, పట్టణ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ, మారుతీరావు, నల్లా భాస్కర్, కాకిలేటి హరనాథ్, ఎలుబూడి ఈశ్వర రావు తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు నిదర్శనం: బసవా రామకృష్ణ

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు టీడీపీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు నిదర్శనమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బసవా రామకృష్ణ తమ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీకి రాబోయే ఎన్నికలలో కూడా ప్రజలు అండగా ఉండాలన్నారు.



సీఎం చంద్రబాబును కలిసిన కామేష్

సీఎంను కలిసిన బ్రాహ్మణ సంఘ నాయకులు

తణుకు: బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు అభినందనీయుడని అఖిల భారత బ్రాహ్మణ యువజన సంఘం ఉపాధ్యక్షుడు సూరంపూడి కామేష్ అన్నారు. ఎన్నికల సందర్భంగా ఆదివారం కాకినాడ వచ్చిన సీఎంను కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సూర్యవేమూరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు. కార్పొరేషన్ డైరెక్టర్ యామిజాల నర్సింహమూర్తి తదితర నాయకులు సీఎంను కలిశారు.



పట్టణంలోని ఒక దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

రెండోరోజూ తనిఖీలు

తణుకు: పట్టణ పరిధిలో నిర్వహించే కిరణాషాపులు, కిళ్లీషాపులు, రెస్టారెంట్‌లలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తీసుకుంటామని మునిసిపల్ కమిషనర్ జి. సాంబశివరావు హెచ్చరించారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై స్పందించిన అధికారులు సోమవారం కూడా పురపాలక సంఘ పరిధిలోని రెస్టారెంట్‌లు, బార్‌లు, కిరాణా షాపులు, కిళ్లీ షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు తదితర దుకాణాల్లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకంపై తనిఖీలు నిర్వహించారు. రూ. 21,240 అపరాధ రుసుము వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల యజమానులు గుడ్డ సంచులను వాడాలన్నారు. ఈ తనిఖీలలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎస్. గోవిందయ్య, పి. ఉమా మహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చేసుకోవాలి

తణుకు అర్బన్: ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చేసుకుని చదువులో అభివృద్ధి సాధించాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు దేవరకొండ శ్రీనివాస శాస్త్రి అన్నారు. సోమవారం స్థానిక ఏకేటీపీ జడ్పీ హైస్కూలులో హెచ్‌ఎం ఐ. విజయలక్ష్మి అధ్యక్షతన వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బుల్లిదొరరాజు మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాస సాధనకు కృషి చేసి చదువులో ప్రగతి సాధించాలన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస పుస్తకాలు పంపిణీ చేశారు. కౌన్సిలర్ తమరాపు రమణమ్మ, తమరాపు సత్యనారాయణ, క్లబ్ సభ్యుడు ఎన్‌డీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు తప్పక వేయించాలి

తణుకు: తల్లిదండ్రులు తమ పిల్లలకు విధిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ బి. దుర్గా మహేశ్వరరావు అన్నారు. సోమవారం తణుకు పట్టణంలోని పలు స్కూళ్లలో విద్యార్థులకు టీకాలు వేశారు. విరించి పబ్లిక్ స్కూలు, భవిత దివ్యాంగుల స్కూలు, నారాయణ పబ్లిక్ స్కూలు, ఓరియంట్ ప్రభుత్వ పాఠశాల, బాయిస్ స్కూలులో విద్యార్థులు 301 మందికి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సతీష్‌బాబు, కార్యదర్శి రాజా రమేష్, పి. రామకృష్ణ, రీజనల్ డైరెక్టర్ కె. సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ. 6 వేలు చెల్లించాలి

తణుకు: ఆశా వర్కర్లకు తక్షణమే నెలకు రూ. 6 వేలు చెల్లించాలని సీఐటీయూ నాయకుడు బళ్ల చినవీరభద్రరావు అన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించి అనంతరం పీహెచ్‌సీ డాక్టర్ టీఎల్ సౌమ్యకు సమ్మె నోటీసును అందజేశారు. వచ్చే నెల 5, 6, 7 తేదీల్లో సమ్మె నిర్వహించ తలపెట్టినట్లు వీరభద్రరావు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఎస్ కల్యాణి, డి. సంగీత, బి. బేబి, ఐ. అన్నపూర్ణ, పి. పాప పాల్గొన్నారు.



డాక్టర్ సౌమ్యకు సమ్మె నోటీసు ఇస్తున్న దృశ్యం

పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

పశువైద్యాధికారి శంకర భావనారాయణ

అత్తిలి: పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి కె. శంకర భావ నారాయణ తెలిపారు. అత్తిలి మండలం పాలి, ఈడూరు గ్రామాల్లో పశువులకు గాలి కుంటువ్యాధి టీకాలు వేశారు. పాలిలో 8, అత్తిలిలో 13, ఈడూరులో 8 గేదెలకు వేసినట్లు తెలిపారు. మంగళవారం పాలూరు, గుమ్మంపాడులో వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశంను వినియోగించుకోవాలన్నారు.

పబ్లిక్ సర్వెంట్



చేలలో నీళ్లు 2 సెం.మీ. కన్నా ఎక్కువ ఉంచవద్దు

కరుటూరి రాజేంద్రప్రసాద్
వ్యవసాయాధికారి , ఇరగవరం

"మండలంలో 14 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. రైతులందరికి ఇప్పటికే సబ్సిడీపై ఎరువులు, పురుగు మందులు, పవర్ టిల్లర్‌లు పంపిణీ చేశాం. నాట్లు దుబ్బులుగా మారే క్రమంలో చాలా మంది రైతులు చేలో నీళ్లను ఎక్కువ మోతాదులో ఉంచేస్తారు. దీని వల్ల దుబ్బు పిలకలు ఎక్కువగా రావు. దీంతోదిగుబడి తగ్గుతుంది. పొలాల్లో నీరు 2 సెంటీ మీటర్లు కంటే ఎక్కువగా ఉండకూడదు. అలాగే చీడపీడలు ఎక్కువగా ఉండటం మాగుడు, ఇస్పా పురుగు, కాండం తొలిచే పురుగు ఇలా కొన్ని రకాల వ్యాధులు వస్తున్నాయి. దీనిపై అప్రమత్తంగా ఉండి ప్రోఫిస్పాట్, వాలిడామెస్సిన్, టూబుకమోజియన్ వంటి క్రిమిసంహారిక మందులను 2 ఎంఎల్ లీటరు నీరు కలిపి పిచికారి చేయాలి."

● ఇరగవరం

'మీ కోసం'కు 5 అర్జీలు

అత్తిలి: 'మీ కోసం'లో ఐదు అర్జీలు అందాయని ఎంపీడీవో ఆర్. విజయరాజు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన మీ కోసంలో రెవెన్యూ శాఖకు 2, గృహ నిర్మాణశాఖకు 3 అర్జీలు అందాయని తెలిపారు. ఆయా శాఖలకు వాటిని పంపి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. తహసీల్దార్ జి. కనకరాజు, ఈవోపీఆర్‌డీ వీరాస్వామి నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నీతి కథలు నేర్పండి

భోజన మెనూ పాటించేలా చూడండి

హెచ్ఎంల సమావేశంలో ఎంఈవో సత్యజ్యోతి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో సత్యజ్యోతి

తణుకు: విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించేందుకు నీతికథలు, నీతి పద్యాలు నేర్పాలని మండల విద్యాశాఖాధికారి జి. సత్యజ్యోతి అన్నారు. సోమవారం తణుకు మండల పరిధిలో గల మండల, మునిసిపల్, ఎయిడెడ్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం స్థానిక మండల వనరుల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు వారానికి మూడుసార్లు గుడ్లు మధ్యాహ్న భోజన మెనూ ప్రకారం వేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు బయోమెట్రిక్ అటెండెన్స్, పాఠశాల యాజమాన్య కమిటీలు, తల్లిదండ్రుల సమావేశం క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా గుంటలు పూడ్చివేయాలన్నారు. దోమల నివారణకు కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీవీ రావు, వి. భద్రకుమారి, సీహెచ్ పద్మ, ఏడుకొండలు, అప్పారావు, ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



ఇరగవరంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు



అత్తిలి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కేతా సత్యనారాయణ

టీడీపీ శ్రేణుల విజయోత్సవాలు

ఇరగవరం: నంద్యాల ఎన్నికల్లో ఓటర్లు ధర్మం వైపే నిలిచారని ఇరగవరం జెడ్‌పీటీసీ చుక్కాసాయిబాబు , మండల టీడీపీ అధ్యక్షుడు వేండ్ర నాగ రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని ఇరగవరం, రేలంగి గ్రామాల్లో నంద్యాలలో టీడీపీ విజయం సాధించిన సందర్భంగా గ్రామంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మానికి, అధర్మానికి జరిగిన ఎన్నికలని ప్రతిపక్ష నేత జగన్ ప్రచారం చేశారని, అందుకే ప్రజలందరూ కూడా ధర్మం వైపే నిలబడ్డారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు న్యాయకత్వాన్ని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తానేటి దాసు, ఏఎంసీ వైస్ చైర్మన్ వేండ్ర పోతురాజు, గంధం బాబ్జి, కామన హనుమంతు పాల్గొన్నారు.

అత్తిలి: తెలుగుదేశం పట్ల ప్రజల అభిమానం తగ్గలేదనడానికి నంద్యాల ఉప ఎన్నికల ఫలితమే నిదర్శనమని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు అనాల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షుడు పూతినీడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడంతో పార్టీ కార్యాలయంలో విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆదినారాయణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కందుల సత్యనారాయణ, ఎంపీటీసీ చాంబర్ జిల్లా అధ్యక్షుడు దిరిశాల భీమరాజు, జడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి, ఆల్తి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసు పాల్గొన్నారు.

ఆరవల్లిలో ర్యాలీ

అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు వెలగల వెంకటలక్ష్మి, వెలగల ప్రసాదరెడ్డి, వెలగల రాజశేఖరరెడ్డి, కొవ్వూరు కృష్ణారెడ్డి, ఎల్ఐసీ సత్యనారాయణ, వెలగల వెంకటరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

నిమజ్జనాలు.. అన్నసమారాధనలు



అయినపర్రులో అన్నసమారాధన నిర్వహిస్తున్న దృశ్యం

ఇరగవరం: ఇరగవరం మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. తూర్పువిప్పర్రులో ఘనంగా పూజలు జరిగాయి. అలాగే అయినపర్రు గ్రామంలో మ్యూజికల్ నైట్‌ను ఏర్పాటు చేశారు. ఇంకా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినపర్రు గ్రామంలో సుమారు 2 వేల మందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇరగవరంలోని వినాయకుని విగ్రహాన్ని భారీ ఊరేగింపు నడుమ వాయిద్యాలు, బుట్టబొమ్మలు, గరగనృత్యాలతో ఘనంగా ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం నరసాపురం - నిడదవోలు కాలువలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

అత్తిలి: వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా బల్లిపాడు కొత్త చెరువుగట్టుపై ప్రతిష్ఠించిన వినాయకుని ప్రతిమను సోమవారం ఊరేగించి నిమజ్జనం చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామి వారి ప్రతిమను ఉంచి బాణా సంచా కాల్పులు నడుమ ఊరేగింపు అనంతరం నిమజ్జనం చేశారు. భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



మైలవరపు శ్రీనివాసరావును సన్మానిస్తున్న దృశ్యం

డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావుకు సాహితీ పురస్కారం

తణుకు: నన్నయ భట్టారకపీఠం ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి భవనంలో గమిని వెంకటేశ్వర్లు స్మారక సాహితీ పురస్కారాన్ని డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రోత్సాహకులు గమిని రాజా, పీఠం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జీఎస్‌వీ ప్రసాద్, వి. రామకృష్ణ, భమిడి కమలాదేవి, డాక్టర్ తాతిన రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించుకోండి

అధికారుల పిలుపు

ఇరగవరం: మీకోసం కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకునివారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి, తహసీల్దార్ జి. మమ్మి అన్నారు. ఇరగవరం తహసీల్దార్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ కోసంలో ఐదు దరఖాస్తులు రాగా అన్నీ పించన్‌ల కోసమే వచ్చాయని, వాటిని పరిశీలించి లబ్ధిదారులకు అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సోపానం ఇంటర్వ్యూల్లో 49 మంది ఎంపిక

అత్తిలి: స్వయం ఉపాధి సోపానం పథకంలో రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అత్తిలి ఎస్‌బీఐ పరిధిలో గల గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 246 మంది హాజరు కాగా 49 మంది ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా సత్యనారాయణ, జడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి, ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షుడు దిరిశాల భీమరాజు, ఈవోపీఆర్‌డీ ముత్యం వీరాస్వామి నాయుడు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో

ఇరగవరం: ప్రభుత్వం అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ లబ్ధిదారులకు స్వయం ఉపాధి సోపాన ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి గాను ఇరగవరం ఎస్‌బీఐ బ్రాంచి పరిధిలోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. కాపు కార్పొరేషన్ 138 యూనిట్లకు గాను 204 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, బీసీ 36కి 61 మంది, ఎస్సీ 16కి 26 మందిని, ఎస్టీ నాలుగు యూనిట్లకు నలుగురికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంక సోమచంద్రరావు, బ్యాంక్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

అన్నదానం

అత్తిలి: అత్తిలి కెనాల్ రోడ్డులో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం నాయకుడు శ్రీనివాస్, పోలవరపు సత్యనారాయణ, శేఖర్, మన్నం దానయ్య, ఏడుకొండలు, నాగరాజు, బ్రహ్మాజీ, చిన్న పాల్గొన్నారు.



పబ్లిక్ సర్వెంట్



అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు

బి.బాదం శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ

"వినాయకచవితి ఉత్సవాలను నిర్వాహకులు శాంతి భద్రతలకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా నిర్వహించాలి. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు చేపట్టినట్టు తెలిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. గ్రామాల్లో పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం. సమాచారం తెలియజేయాలనుకునే వారు సెల్ నెం.94407 96612, 08818-221233కు అందించవచ్చు."

● తాడేపల్లిగూడెం రూరల్

బెస్ట్ యంగ్ మేనేజర్ తర్ఫీదు

తాడేపల్లిగూడెంటౌన్ : విజిట్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎంబీఏ విద్యార్థులకు బెస్ట్ యంగ్ మేనేజర్ తర్ఫీదు కార్యక్రమం సోమవారం నిర్వహించినట్టు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ రాజు తెలిపారు. తమకాలేజీ నుంచి ఐదుగురు విద్యార్థులు ఫైనల్స్‌కు చేరగా కృష్ణకుమారి అనే విద్యార్థిని బెస్ట్ యంగ్ మేనేజర్‌గా నిలిచిందన్నారు.

మొక్కలు పంపిణీ

తాడేపల్లిగూడెం టౌన్ : పవన్‌కల్యాణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా రెండో రోజైన సోమవారం మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని జనసేన సేవాదళ్ జిల్లా కోఆర్డినేటర్ మారిశెట్టి పవన్‌బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ పీఎల్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విజయోత్సవంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

భవిష్యత్‌లో టీడీపీది ఏకపక్ష విజయమే

మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో భవిష్యత్తులోనూ తెలుగుదేశం పార్టీ ఏకపక్ష విజయం సాధిస్తుందని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన సందర్భంగా తాడేపల్లిగూడెంలో ఆపార్టీ శ్రేణులు విజయోత్సవం నిర్వహించింది. పోలీస్ ఐల్యాండ్ వద్ద బాణసంచా కాల్పులతో సందడి చేశారు. మునిసిపల్ కౌన్సిల్ సభ్యులతో పాటు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చైర్మన్ మాట్లాడుతూ ఈ ఉప ఎన్నికలను 2019 ఎన్నికలకు రెఫరెండమ్‌గా వైసీపీ చెప్పిందని టీడీపీ విజయంతో భవిష్యత్తులోను టీడీపీదే విజయమని ఆ పార్టీయే ఒప్పుకున్నట్టు అయిందని చైర్మన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారన్నారు. కాకినాడ కార్పొరేషన్ లోనూ ఏకపక్ష విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ కిలాడిప్రసాద్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, పట్టణాధ్యక్షుడు తాటికాయల వీరన్న, పట్టణ యువత అధ్యక్షుడు సబ్బినీసుకృష్ణమోహన్, కౌన్సిలర్ కాకర్ల సుభద్రాదేవి మాట్లాడారు. కౌన్సిలర్లు మారిశెట్టి సుబ్బారావు, సింగం సుబ్బారావు, కొల్లిరమావతి, రామిశెట్టి సురేష్, దొడ్డిగర్ల కృష్ణ, అమలాపురం వెంకన్న, పల్లి విక్రమ్, పెంటా రాజేశ్వరీ, షేక్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల విజయంపై టీడీపీ శ్రేణులు హర్షం

తాడేపల్లిగూడెం అర్బన్ : నంద్యాలలో అభివృద్ధి విజయం సాధించిందని, అవినీతి ఓడిపోయిందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. నంద్యాల ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,466 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం పట్ల ఎన్టీఆర్ చౌక్ వద్ద టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. తెలుగు రైతు అధ్యక్షుడు ఆలపాటి శ్రీనివాస్, జిల్లా నాయకులు బొద్దాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలకు, పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధే పార్టీని గెలిపించిందన్నారు. 2019లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు షేక్ ఖాదర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి ఉల్లింగల సూర్యారావు, జిల్లా నాయకులు పద్మనాభుని మురళీమోహన్, ఎరుబండి సతీష్, ఈదుపల్లి వాసు, తోట హరిశ్చంద్రప్రసాద్, కిలాడి సాయి, విజయదుర్గ, చింతకాయల సూరిబాబు, లోకనాథ ఉమాశంకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్బన్‌హౌసింగ్‌లో పల్లెవాసులకు ఇళ్ళు : మంత్రి

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు ఇళ్ళు నిర్మిస్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. నియోజకవర్గంలో స్థలాలు లేని పేదలకు తాడేపల్లిగూడెంలో నిర్మిస్తున్న ఇళ్ళను మంజూరు చేయనున్నట్టు వివరించారు. పెంటపాడు మండలానికి చెందిన ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు దాసరి అప్పన్న, పాలూరి భాస్కరరావు, కిలపర్తి వెంకట్రావు, ములగాల బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ తదితరులు సోమవారం మంత్రిని కలిసి ఇళ్ళపై సమీక్షించారు. స్థలాల కొరత కారణంగా ఇళ్ళు లేని కుటుంబాలకు పట్టణ పేదల గృహనిర్మాణ పథకంలో మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్టు మంత్రి ఈసందర్భంగా తెలిపారు. పెంటపాడు మండలంలో పేదలకు స్థలాలు లేకపోతే తాడేపల్లిగూడెంలో ఇళ్ళు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.

సీఎం సహాయనిధి నుంచి రూ.6.50 కోట్లు సాయం..

అనారోగ్యంతో బాధ పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇప్పటి వరకు రూ.6.5 కోట్లు సాయం అందజేసినట్టు మంత్రి తెలిపారు. ప్రత్తిపాడుకు చెందిన పాలకోడేటి నాగమణి వైద్యనిమిత్తం రూ.48వేల చెక్కును మంత్రి సోమవారం అందజేశారు.

'వచ్చే ఎన్నికల నాటికి బీసీ పార్టీ ఏర్పాటు'

తాడేపల్లిగూడెం టౌన్ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఇచ్చిన పిలుపుమేరకు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ పార్టీని ఏర్పాటు చేసేందుకు మేధావి వర్గం నిర్ణయించిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ పేర్కొన్నారు. రామచంద్రరావుపేటలోని ఆయన నివాసం వద్ద జిల్లాస్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య గుంటూరులో నిర్వహించిన బహిరంగ సభ విశేషాలను కాశీ ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బీసీ పార్టీని ఏర్పాటుచేసేందుకు గ్రామస్థాయి అంతర్గత నిర్మాణం చేపట్టాలని కృష్ణయ్య పేర్కొన్నట్టు వివరించారు. రాష్ట్రంలోని బీసీ కులాలను గుర్తించేందుకు దేశ ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న నిర్ణయంపై ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాస్తవంగా బీసీల అభివృద్ధి కోసం ఒక్క నయాపైసా కూడా విదల్చలేదని విమర్శించారు. జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం 19,500 దరఖాస్తులు వెళ్లాయని, అయితే కేవలం 1,800 మందికి మాత్రమే రుణాలు అందజేయడం బీసీ వర్గాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలియజేస్తోందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వై.కిరణ్, గూడెం నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు సిర్రాపు శాంతకుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నీరుకొండ పండు, పట్టణ యువజన అధ్యక్షుడు కె.విజయ్, బీఈ యువత పంచాక్షరి చిప్పాడ శివరామకృష్ణ, కడలి చంద్రనాగు, మాడెం పవన్‌కుమార్, గాజుల నాగేంద్ర, పోలిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



షాపుల్లో తనిఖీలు చేస్తున్న మునిసిపల్ కమిషనర్ బాలాజీ

ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే చర్యలు

మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ


తాడేపల్లిగూడెం అర్బన్ : ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యాపారులకు మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ హెచ్చరించారు. పట్టణంలో సోమవారం ఆమె వివిధ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో ప్లాస్టిక్ కవర్లను వినియోగించడాన్ని గుర్తించి షాపు యజమానులకు జరిమానాలు విధించారు. ఆమె వెంట అసిస్టెంట్ కమిషనర్ సంగీతరావు, ఇన్‌చార్జ్ శానిటరీ సూపర్‌వైజర్ రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

'సక్రమంగా జీతాల చెల్లించాలి'

తాడేపల్లిగూడెంరూరల్ : కాంట్రాక్టు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో జాప్యం లేకుండా సక్రమంగా జీతాలు చెల్లించేలా చూడాలని ఎస్టీవో గారపాటి గోపాలరావును కాంట్రాక్టు ఉద్యోగులు కోరారు. పాలకొల్లు నుంచి ఎస్టీవోగా బదిలీపై వచ్చిన గోపాలరావును సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పారా మెడిక్ ఉద్యోగ సంఘ నాయకులు నామాలరాజు, ఆర్.పార్థసారథి, ఎస్.రమేష్‌బాబు, రామకృష్ణ, సీహెచ్ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

దండాలయ్యా..ఉండ్రాలయ్యా..

వేడుకగా సాగుతున్న గణపతి ఉత్సవాలు.. ఘనంగా నిమజ్జనాలు



9వ వార్డులోని గణనాథుడు

తాడేపల్లిగూడెం టౌన్ : పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నాల్గొవ రోజు సోమవారం కూడా వినాయకచవితి వేడుకలు ఘనంగా కొనసాగాయి. బీవీ ఆర్‌కళాకేంద్రం, అపరాల మార్కెట్, ట్యాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, కొండయ్య చెరువు వద్ద కౌన్సిలర్ మారంవెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, రామారావుపేటలోని కోడేవెంకట్రావు ఆసుపత్రివీధి, లూథరన్ చర్చివీధి, 11వ వార్డు కౌన్సిలర్ నేదూరి గంగాధరరావు ఆధ్వర్యంలో, గణేష్‌నగర్‌లో వినాయకుడి శిబిరం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఐదు కుటుంబాలకు చెందిన సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. మరికొన్ని ప్రాంతాల్లోని గణేష్ నిమజ్జనం ఉత్సవాలను భారీగా నిర్వహించారు. స్దానిక 9వ వార్డులో ధర్మేంద్రయూత్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీయకో గణపతి (మట్టివినాయకుడు) ఊరేగింపు, 7వ వార్డులోని కౌన్సిలర్ సింగం సుబ్బారావు వినాయకుడి ఊరేగింపు, నీరుల్లి వర్తకసంఘం ఆధ్వర్యంలో ఆశార్యుడైన గణనాథుడి నిమజ్జనోత్సవం నిర్వహించారు.



నీరుల్లి వర్తకసంఘం ఆధ్వర్యంలో ఊరేగింపు దృశ్యాలు





టీడీపీ విజయోత్సవంలో గూడెం ఎంపీపీ, టీడీపీ నాయకులు

యువకుడిపై వేధింపుల కేసు

తాడేపల్లిగూడెం రూరల్ : యువతిని ప్రేమించమని వేధిస్తున్న యువకుడిపై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదు అయ్యింది. రైటర్ సుబ్బారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక శ్రీ సత్య కలెక్షన్స్‌లో సేల్స్‌గరల్‌గా పనిచేస్తున్న ఒక యువతిని సిపాయిపేటకు చెందిన గంగుల సాయికుమార్ ప్రేమించాలని వెంటబడుతూ వేధిస్తున్నాడు. యువతి తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

భార్యను హింసిస్తున్న భర్తపై..

మద్యానికి బానిసై భార్యను హింసిస్తున్న భర్తపై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హౌసింగ్‌బోర్డుకు చెందిన చింతలపాటి సుబ్బరాజుకు, పొట్నూరిలక్ష్మికి ఇరవై ఏళ్ళ క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. ఇటీవల మద్యానికి బానిసై సుబ్బరాజు భార్యను చిత్రహింసలకు గురిచేయడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	: 99854 11547
,, అర్బన్	: 9912838999
,, టౌన్	: 9966977066
,, రూరల్	: 7386843577
పెంటపాడు	: 9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	అన్నాబెల్లీ
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	ఆనందో బ్రహ్మ
వెంకట్రామా	అర్జున్‌రెడ్డి
శ్రీపద్మజ	నక్షత్రం

అభివృద్ధికే పట్టం

గూడెం ఎంపీపీ దొరబాబు
టీడీపీ శ్రేణుల విజయోత్సవం



ఆరుగొలనులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

తాడేపల్లిగూడెం రూరల్ : నంద్యాల నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నంద్యాల విజయంపై సోమవారం విజయోత్సవం నిర్వహించారు. బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వెల్లిబుచ్చారు. అనంతరం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. టీడీపీ మండలాధ్యక్షుడు కోరశిఖ మునేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ శనగన శ్రీనివాస్‌గౌడ్, టీడీపీ నాయకుడు బాలం కృష్ణ, సొసైటీ అధ్యక్షుడు పరిమి వీరభద్రరావు, సర్పంచ్‌లు ముత్యాల సత్యనారాయణ, కేతిరెడ్డి రాంబాబు, టీడీపీ నాయకులు సూరిశెట్టి గణపతి, కర్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆరుగొలనులో... ఆరుగొలను ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ వద్ద టీడీపీ విజయోత్సవం నిర్వహించారు. పార్టీ జిల్లా సెక్రటరీ వట్టూరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నూకల బుల్లియ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖాదర్‌బాబు, ఎంపీటీసి బొబ్బల సహదేవుడు, నీటి సంఘం అధ్యక్షుడు అడపా శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం విజయం ప్రజా విజయమని టీడీపీ జిల్లా కార్యదర్శి మద్దుకూరి ధనరాజు పేర్కొన్నారు, నవాబుపాలెంలో టీడీపీ విజయోత్సవం నిర్వహించారు. సొసైటీ ఉపాధ్యక్షుడు శేషగిరి, సర్పంచ్ పి.వెంకటలక్ష్మి, ఎంపీటీసీ బాతురెడ్డి మార్తమ్మ పాల్గొన్నారు.

కుంచనపల్లిలో... నంద్యాలలో విజయం సాధించడం పై తెలుగుదేశం మండల ఉపాధ్యక్షుడు సుంకర గంగాధర్ ఆధ్వర్యంలో విజయోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోనాల మురళీమోహన్, మాజీ ఎంపీపీ రంపా చింతన్న, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుపై సంబరాలు

పెంటపాడు : రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైపే ఉన్నారనేందుకు నంద్యాల ఎన్నికలే నిదర్శనమని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు అన్నారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటి తో విజయం సాధించడం పట్ల మండల తెలుగుదేశం శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పెంటపాడు గేటు సెంటర్ వద్ద సోమవారం బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరక్టర్ దాసరి అప్పన్న, మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మెచ్చే నంద్యాల ప్రజలు టీడీపీ పట్టం కట్టారన్నారు. సింహాయూత్ ఆధ్వర్యంలో టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు అలమండ నర్సింహారావు నాయకత్వంలో సంబరాలు జరిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుద్దన ధనరాజు, దాసరి సతీష్‌కుమార్, నల్లమిల్లి చినగోపిరెడ్డి, దాసరి కృష్ణవేణి, ములగాల బాబ్జి, సంపత్‌రావు కృష్ణారావు, నాళం వెంకటేశ్వరరావు, నక్కా సాంబశివరావు, పడాల ఉమాశంకర్, కొండపల్లి చినశ్రీను తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ మండల అధ్యక్షుడు మట్టా సత్యనారాయణకు స్వీటు తినిపిస్తున్న జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు

విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలి

మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు ధనరాజు



విద్యార్థులకు ప్లేట్లు ,గ్లాసులు అందజేస్తున్న సర్పంచ్ ధనరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు

పెంటపాడు : విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు బుద్దన ధనరాజు అన్నారు. ఆకుతీగపాడు గ్రామంలోని మూడు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు సర్పంచ్ బుద్దన ధనరాజు, పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం పలకలు, పరీక్ష అట్టలు, పెన్సిళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ సదుపాయాలతో పాటు దాతల సహకారాన్ని కూడా విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చదువులో మరింతగా రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పడాల ఉమాశంకర్, మాజీ సర్పంచ్ బుద్దన బాబులు, సురగాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో

ఆర్థిక స్వావలంభన సాధించాలి : ఎంపీడీవో

తాడేపల్లిగూడెం రూరల్ : స్వయం ఉపాధిలో ఆర్థిక సహకారం అందుకున్న వారు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ, వికలాంగ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్జీదారులకు ఇంటర్వ్యూలను కొమ్ముగూడెం ఇండియన్ బ్యాంకు మేనేజర్ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో కడియద్ద, కొమ్ముగూడెం, పట్టింపాలెం, చినతాడేపల్లి గ్రామాలకు చెందిన 400 మంది లబ్ధిదారులు హాజరయ్యారు.

మద్యపాన నిషేధం అమలు కోరుతూ రాష్ట్రపతికి ఫ్యాక్స్

తాడేపల్లిగూడెం అర్బన్ : దేశంలో మద్య నిషేధం అమలు చేయాలని బాపూజీ కన్న కలలను నిజం చేయాలని, నదుల అనుసంధానం చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కామన్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా నిర్వాహకుడు ఎస్‌కే అబ్దుల్ ఖాదర్ జిలానీ రాష్ట్రపతి శ్రీరామ్‌నాథ్ కోవింద్‌కు ఫ్యాక్స్ ద్వారా వినతిని పంపించారు. ఈ మేరకు సోమవారం పత్రికలకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మద్యపానం అనేది సామాజిక రుగ్మతగా పరిగణించి ప్రభుత్వాలు రద్దు చేయాలన్నారు.

మీకోసంలో ఐదు దరఖాస్తులు

తాడేపల్లిగూడెం రూరల్ : మీకోసంలో ఐదు దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ పాశం నాగమణి తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన మీకోసంలో ఆమె దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దండగర్రకు చెందిన మిద్దే శ్యాందేవి, సజ్జా లావణ్య, బందిల నాగమణిలు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నారని, కొండ్రు ప్రోలుకు చెందిన కలపాల మరియమ్మ తన స్థలాన్ని కొందరు ఆక్రమించారని దానిని కొలతలు వేసి తన స్థలం తనకు అప్పగించాలని, కొమ్ముగూడెంకు చెందిన నాగవరపు చిరంజీవి తన తండ్రి నుంచి వచ్చిన ఆస్తిపై పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించాలని కోరారు. ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రవిప్రసాద్, ఈవోపీఆర్డీ రవికుమార్, ఏఈ వి.రాంబాబు, ఏపీఎం శ్రీనివాస్‌బాబు పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

వృద్ధులకు పండ్లు పంపిణీ

తాడేపల్లిగూడెం రూరల్ : మదర్ థెరిస్సా సేవా జీవితాన్ని స్మరించుకుంటూ నేటి యువత ఆ మార్గంలో నడవాలని భాష్యం లిటిల్ చాంప్స్ ప్రిన్సిపాల్ ఆర్.రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. పడాల వృద్ధాశ్రమంలో మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా సోమవారం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.రమేష్‌బాబు, ఆర్.రాజ్యలక్ష్మి వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు ఈనాం రైతులతో మంత్రి సమావేశం

పెంటపాడు : పెంటపాడు వెలమ సంఘం మేడవద్ద మంగళవారం సాయంత్రం 4 గంటలకు పెంటపాడు, ఉమామహేశ్వరం గ్రామాలకు చెందిన ఈనాం భూముల రైతులతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సమావేశాన్ని నిర్వహించనున్నారని మంత్రికార్యాలయ పీఆర్వో రాంబాబు తెలిపారు. రైతులందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

రైతులకు అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శాలిరాజు

తాడేపల్లిగూడెం రూరల్ : క్షేత్ర స్థాయిలో వ్యవసాయ ఉద్యోగులు రైతులకు అధునాతన పద్ధతిలో వ్యవసాయం చేయడంపై అవగాహన కల్పించాలని వెంకట్రామన్నగూడెం శాస్త్రవేత్త జి.శాలిరాజు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద తాడేపల్లిగూడెం డివిజన్ స్థాయి ఎంపీహెచ్‌ఈవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌ఈవోలు చేయాల్సిన పనులను వివరించారు. ఈ సందర్భంగా ఏడీఏ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తోందని దాన్ని సద్వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించేలా ఎంపీహెచ్‌ఈవోలు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏవో బి.రాజారావు, సిబ్బంది పాల్గొన్నారు.



పబ్లిక్ సర్వెంట్



అర్హులందరికీ ఉపాధి సోపానంలో రుణాలు

పి.రెడ్డియ్య, ఎంపీడీవో, ఉండి

ప్రభుత్వం పేదప్రజలను దృష్టిలో పెట్టుకుని వారికి రుణాలను అందిస్తోంది. అందులో భాగంగానే ఉపాది సోపానం పథకం ద్వారా అర్హులైన వారికి రుణాలు మంజూరు చేస్తున్నాం. ఈ రుణాలు అన్ని వర్గాలవారికి అందిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్ వర్గాల వారికి వీరితో పాటు కాపులకు కూడా రుణాలు అందిస్తున్నాం. ఈ రుణాలు పొందిన వారు స్వశక్తితో నిలబడి ఆర్థికంగా నిలబడే అవకాశం వుంది. వారు వీటిని సద్వినియోగం చేసుకుంటే వారి కుటుంబం కూడా ఆర్థికంగా మెరుగైన ఫలితాలు పొందవచ్చు. ఇప్పటికే ఆయా గ్రామాల వారికి ఇంటర్వ్యూలు నిర్వహించాం. ఈనెల 29, 30 తేదీలలో ఉండికి సంబంధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపికచేసి రుణాలు అందజేస్తాం.

● కాళ్ళ

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	అర్జున్ రెడ్డి
వెంకటలక్ష్మి	ఆనందోబ్రహ్మ
సంగీత	వి.ఐ.పి
శ్రీవెంకట గంగారత్నం	ఫిదా

వర్షాలకు దిగబడుతున్న రహదారులు

పాలకోడేరు : ఏ గ్రామంలో చూసినా రహదారులు ప్రమాదకరంగా మారాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా వాహనాలు నడిపినా ప్రమాదాల బారిన పడవలసిందే. ఎక్కడ గొయ్యి ఉంటుందో తెలియదు. ఎక్కడ దిగబడుతుందో తెలియదు అన్నట్లుగా ఆర్ అండ్ బీ రహదారుల పరిస్థితి ఉంది. గొల్లలకోడేరు నుంచి భీమవం వైపు వెళుతున్న రహదారి పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. గొల్లలకోడేరు వద్ద రహదారి దిగబడి వాలుగా మారిపోయింది. పెద్దపెద్ద వాహనాలు ప్రయాణించేటప్పుడు వాహనాలు సైతం వాలిపోయి ప్రమాణాలు సాగిస్తున్నాయి. రాత్రి సమయాల్లో అయితే రహదారి దిగబడిందని తెలియక ప్రయాణికులు పడిపోయి గాయాలపాలవుతున్నారు. అదే విధంగా రహదారి పొడవునా గోతులమయంగా ఉంది. అసలే ఈ రహదారి వెంబడి ఎటు వంటి విద్యుత్ లైట్లు ఉండవు. చీకట్లో వాహనాల లైట్ల వెలుతురులోనే ప్రయాణాలు సాగించాలి. ఏదైనా ఎదురుగా వాహనం వస్తే రహదారి కనపడక గోతుల్లో పడి గాయాల పాలవుతున్నారు. తూతూ మంత్రంగా నల్ల మెటల్, ఎర్రకంకరతో గోతులు పూడ్చినప్పటికీ వర్షాలతో మళ్ళీ యథాస్థితిలోకి వచ్చింది. ఆర్ అండ్ బీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.



గొల్లలకోడేరు వద్ద దిగబడి ప్రమాదకరంగా మారిన రహదారి



దొడ్డనపూడిలో టీడీపీ నేతల విజయోత్సవాలు



పాలకోడేరులో స్వీట్లు పంచుకుంటున్న టీడీపీ నాయకులు

నంద్యాలలో విజయంపై టీడీపీ శ్రేణుల హర్షం

కాళ్ళ : నంద్యాల ఉపఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డి ఘనవిజయం సాధించడం పట్ల కాళ్ళ మండల తెలుగుదేశం నాయకులు సోమవారం ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. దొడ్డనపూడి గ్రామంలో కాళ్ళ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు నేతలు పాల్గొన్నారు.

వైసీపీ నేతలకు ఇది కనువిప్పు కావాలి

పాలకోడేరు : నంద్యాలలో తెలుగుదేశం పార్టీ విజయం ఊహించినప్పటికీ వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలకు నంద్యాల ప్రజలు చక్కటి తీర్పు ఇచ్చారని తెలుగుదేశం నాయకులు దెందుకూరి ఠాగూర్‌కోటేశ్వరరాజు అన్నారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల పాలకోడేరు మండల తెలుగుదేశం నాయకులు మండల కేంద్రమైన పాలకోడేరులోని రావిచెట్టు సెంటర్‌లో మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఠాగూర్‌కోటేశ్వరరాజు మాట్లాడుతూ నంద్యాలలో జరిగిన ఎన్నిక నీతికి, అవినీతికి మధ్య జరిగిన ఎన్నిక అని, చివరికి నీతి, న్యాయమే గెలిచాయన్నారు. అనుభవజ్ఞుడైన చంద్రబాబు పాలనను ప్రతీఒక్కరూ హర్షిస్తున్నారు కాబట్టే ఆ ప్రాంతంలో టీడీపీ విజయం సాధించిందన్నారు. నంద్యాల ఉపఎన్నిక రేపు జరగబోయే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికకు ముందస్తు సూచికగా చెప్పాలన్నారు.



కుముదవల్లిలో సెల్ రేడియేషన్ ప్రభావం పై అవగాహన కల్పిస్తున్న విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు

సెల్‌ఫోన్ రేడియేషన్ ప్రభావం విద్యార్థినుల అవగాహన కార్యక్రమం

పాలకోడేరు : విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాల, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ రేడియేషన్-ప్రభావం అనే అంశంపై కుముదవల్లి గ్రామంలో అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సోమవారం వీధివీధినా విద్యార్థినులు తిరుగుతూ గ్రామంలో ఉన్న విద్యాలయాలు, ప్రాంతాలను సందర్శించి రేడియేషన్ వల్ల కలిగే దుష్పరిణామాలు, అనర్థాలను విశదీకరించి వివరించారు. మానవజాతి మనుగడ కోసం, ప్రకృతి సమతుల్యత పరిణామంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈసీఈ విభాగం ఆచార్యులు డాక్టర్ జి శ్రీనివాసరాజు, డాక్టర్ సుధీర్‌కుమార్, రవికుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ రక్షణ

కాళ్ళ : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కాళ్ళ ఎస్ఐ రాజ్‌కుమార్ అన్నారు. దొడ్డనపూడి గ్రామంలో సోమవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కాళ్ళ గ్రామంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.



గరగపర్రులో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న దళితులకు మద్దతు తెలుపుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

దళితులకు అండగా ఉంటాం

పాలకోడేరు : గరగపర్రులో సాంఘిక బహిష్కరణకు గురైన దళితులకు ప్రభుత్వం ఏమైతే హామీలు ఇచ్చిందో అవన్నీ నెరవేర్చే వరకు దళితులకు అండగా ఉంటామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు అన్నారు. గరగపర్రు గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన డిమాండ్లను తక్షణమే అమలు పరచాలంటూ సోమవారం గరగపర్రు దళితులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కె. రామకృష్ణ, బీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు గొర్ల రామకృష్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం దళితులకు హామీలు ఇచ్చి మరిచారన్నారు. అసలు వివాదానికి కారణమైన అంబేద్కర్ విగ్రహం విషయాన్ని ఇంకా తేల్చకపోవడం బాధాకరమన్నారు. మృతుడు యాకోబు కుటుంబానికి రూ.10లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి వాటిని నెరవేర్చలేదన్నారు. అదే విధంగా గ్రామంలో మిగిలిన కుటుంబాలకు నష్టపరిహారం అందించాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, సీసీ రహదారులు, డ్రైయినేజీ వ్యవస్థ, వ్యక్తిగత మరుగుదొడ్లు, గృహనిర్మాణాలు, ఇళ్లపట్టాలు వంటి సదుపాయాలన్నీ అందించాలన్నారు. అవన్నీ పరిష్కారం అయ్యే వరకు దళితులకు మద్దతుగా నిలబడతామన్నారు.

మీ కోసంలో 14ఫిర్యాదులు

పాలకోడేరు : పాలకోడేరు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీ కోసంలో మొత్తం 14 ఫిర్యాదులు అందాయని ఎంపీడీవో పి. వెంకటరత్నం తెలిపారు. ఈ ఫిర్యాదుల్లో భాగంగా తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి 10, ఎంపీడీవోకు సంబంధించి 4 ఫిర్యాదులు అందాయని, ఈ ఫిర్యాదులన్నింటిని స్వీకరించి, ఆన్‌లైన్ చేశామని ఎంపీడీవో తెలిపారు.



గొల్లలకోడేరులో వినాయకుడిని ఊరేగిస్తున్న గ్రామస్థులు

వైభవంగా సాగుతున్న ఉత్సవాలు

పాలకోడేరు : వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామాల్లో సందడి నెలకొంది. ఎక్కడ చూసినా గణపతిని ఊరేగిస్తూ యువత ఉత్సాహంగా చిందులేస్తున్నారు. పాలకోడేరు మండలంలోని 14గ్రామాల్లో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడిని నిమజ్జనం చేసే కార్యక్రమాలను స్థానిక యువత ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. వినాయకుడిని ప్రత్యేక వాహనంలో అలంకరించి ఊరేగిస్తున్నారు. మేళతాళాలు, తీన్‌మార్ డప్పులతో, బుట్టబొమ్మల వేషధారణలతో వినాయకుడిని ఘనంగా ఊరేగిస్తున్నారు. యువత, మహిళలు రంగులు చల్లుకుని గణేశ్ మహరాజ్‌కి జై అంటూ సంతోషంగా పాల్గొంటున్నారు. దీనితో ఏ గ్రామంలో చూసినా, ఎక్కడ చూసినా వినాయకుల ఊరేగింపులే కనిపిస్తున్నాయి.

కాళ్లలో అన్నసమారాధనలు

కాళ్ళ : వినాయకచవితి సందర్భంగా పలు గ్రామాల్లో సోమవారం నాడు గణేష్ నిమజ్జనోత్సవాలు, అన్నసమారాధనలు సోమవారం నిర్వహించారు. మండలంలో కాళ్ళ, దొడ్డనపూడి, పెదఅమిరం, ఏలూరుపాడు గ్రామాల్లో గణేష్ ఊరేగింపు నిర్వహించారు. తీన్‌మార్ వాయిద్యాలు, డప్పులతో బాణాసంచాతో ఊరేగింపు నిమజ్జనోత్సవాలు నిర్వహించారు.

అందరికీ వ్యాక్సిన్లు అందించాలి

పాలకోడేరు : ప్రభుత్వం ప్రతీ బిడ్డ పూర్తి ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశ్యంతో నూతనంగా ప్రవేశపెట్టిన మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెలలు నిండిన బిడ్డ నుంచి 15సంవత్సరాల్లోపు పిల్లలకు వ్యాక్సిన్ అందేలా చూడాలని డబ్ల్యూహెచ్‌వో ప్రభుత్వ అధికారి మస్తాన్‌రావు అన్నారు. పాలకోడేరు పీహెచ్‌సి పరిధిలో ఏఆర్ వ్యాక్సిన్ ఏ విధంగా పిల్లలకు అందించారు అన్నదాని పై మస్తాన్‌రావు గొల్లలకోడేరులో ఇంటింటికి తిరుగుతూ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దీనిలో భాగంగా మస్తాన్‌రావు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను, పాఠశాలలో ఉన్న విద్యార్థులను, వీధివీధిలో తిరుగుతూ కొన్ని గృహాలను తనిఖీ చేశారు.



గొల్లలకోడేరులో రుబెల్లా వ్యాక్సిన్ పిల్లలకు అందిందా లేదా అని విచారణ చేస్తున్న డబ్ల్యూహెచ్‌వో అధికారి మస్తాన్‌రావు

108 లో తరలిస్తుండగా ప్రసవం

ఉండి: ఆసుపత్రికి తరలిస్తుండగా 108లో సుఖంగా ప్రసవించి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన ఇది. ఇందుకు సంబంధించి స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉండి మండలం చిలుకూరు గ్రామానికి చెందిన బర్రె శారమ్మ(22)కు సోమవారంనాడు నొప్పులుస్తుండడంతో భర్త కిరణ్ 108కు ఫోన్ చేశారు. దాంతో 108వారు త్వరితగతిన చిలుకూరు విచ్చేసి శారమ్మను వాహనంలో యండగండి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పండంటి మగబిడ్డను ప్రసవించింది. 108 సిబ్బంది సుబ్బరాజు, మహమ్మద్ ఆలీషాలు ఆమెకు సపర్యలు చేసారు. వారిని స్థానికులు, ప్రభుత్వ ఆసుపత్రివారు అభినందించారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




		వనామి రొయ్య ధర కేజీలో	
కట్లా-బొచ్చె	రూ.104=00	30 కౌంట్	రూ.450=00
శీలావతి	రూ.102=00	40 కౌంట్	రూ.420=00
పండుగప్ప	రూ.350=00	50 కౌంట్	రూ.370=00
గడ్డిచేప	రూ. 90=00	60 కౌంట్	రూ.340=00
రూప్‌చంద్	రూ. 82=00	70 కౌంట్	రూ.310=00
బంగారుతీగ	రూ. 90=00	80 కౌంట్	రూ.280=00
వాలుగ	రూ.140=00	90 కౌంట్	రూ.270=00
కొరమీను	రూ.330=00	100 కౌంట్	రూ.250=00
ఫంగస్	రూ. 58-00		

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719



ఆకివీడులో వృద్ధ మహిళలకు దుస్తులు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు



పెదకాపవరంలో విజయోత్సవాలు జరుపుకుంటున్న తెలుగు తమ్ముళ్లు



ఉండిలో సంబరాలు నిర్వహిస్తున్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు

టీడీపీ శ్రేణుల ఆనంద హేల...

ఆకివీడు : నంద్యాలలో టీడీపీ విజయం రాష్ట్ర ప్రజల విజయమని ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధించడంతో సోమవారం స్థానిక రోజువారీ సంత దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు తమ్ముళ్ళు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధ మహిళలకు దుస్తులు అందజేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ప్రసాద్, గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి, పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి-సంక్షేమ పథకాలకు ప్రజలు పట్టం కట్టారన్నారు. జగన్ ప్రతిపక్ష నాయకుడు నంద్యాలలో పదమూడు రోజులు తిష్టవేసి ఇంటింటికీ తిరిగినా ఘోర పరాజయం పాలయ్యారన్నారు. విజ్ఞతతో వ్యవరించకుండా ముఖ్యమంత్రిని కాల్చి చంపాలి, ఉరితీయాలంటూ ప్రచారం చేయడం, మహిళా శాసనసభ్యురాలు రోజా ఇష్టానుసారంగా మాట్లాడం వలనే తమ పార్టీ విజయం సునాయాస మైందన్నారు. కులాలు-మతాలు-ప్రాంతాలను రెచ్చగొడితే ఫలితం ఇలానే ఉంటుందని వారు తెలుసుకోవాలన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టారు..

పెదకాపవరం(ఆకివీడురూరల్) : నంద్యాల ప్రజలు విజ్ఞతతో అభివృద్ధికే పట్టం కట్టారని ఆకివీడు డీసీ చైర్మన్ తోట ఏడుకొండలు అన్నారు. నంద్యాల ఎన్నికలలో టీడీపీ విజయం సాధించడంతో పెదకాపవరం గ్రామంలో మిఠాయిలు పంచి బాణా సంచి పేల్చి పార్టీ నేతలు విజయోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రజలు రాష్ట్రాభివృద్ధి కేవలం చంద్రబాబుతోనే సాధ్యమని గుర్తించారని వారన్నారు. రాష్ట్ర విభజనతో క్లిష్ట మైన పరిస్థితిలో రాష్ట్ర పగ్గాలు చేపట్టి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు వైపు ప్రజలు తామున్నామని రుజువు చేశారన్నారు. ఎమ్మెల్యే శివరామరాజు నంద్యాల ఎన్నికలలో ప్రచారం నిర్వహించి పార్టీ విజయంలో తన వంతు పాత్ర పోషించారని అన్నారు. మైనారిటీలు తాము లౌకిక పార్టీ అయిన తెలుగుదేశం వైపే ఉన్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవాన్ని జరుపుకున్నారు.

2019లో గెలిచేది తెలుగుదేశమే..

ఉండి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ విజయంతో దూసుకుపోతుందని ఉండి మార్కెట్ యార్డు చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు జుత్తుగ శ్రీను పేర్కొన్నారు. సోమవారం నంద్యాలలో టీడీపీ భారీ విజయం సాధించడంతో ఉండిలో విజయోత్సవర్యాలీ సంబరాలను జరుపుకున్నారు. తొలుత ఉండిలోని పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా, పటాసులతో హోరెత్తించారు. ఇక్కడ నుంచి ఉండి పెద్ద వంతెన సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ సాంబశివరాజు మాట్లాడుతూ ప్రజలు ఎవరికి ఓట్లువేయాలో ముందుగానే ఆలోచించుకున్నారని అందుకే విపక్షం పన్నిన కుట్రలేవీ సాగలేదన్నారు. ఈ గెలుపు 2019 ఎన్నికల ఫలితాలకు ముందస్తు సూచన వంటిందన్నారు. ఎమ్మెల్యే శివరామరాజు నంద్యాలలో వినూత్నంగా ప్రచారాన్ని చేశారన్నారు.

చంద్రబాబు పాలనకు ప్రజల తీర్పు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పాలనకు ప్రజలు మంచి తీర్పునిచ్చారని మండల టీడీపీ అద్యక్షుడు జుత్తుగ శ్రీను అన్నారు. అవినీతికి నీతికి మధ్య జరిగిన ఎన్నికలలో టీడీపీ విజయం సాధించిందన్నారు.

ఇళ్ళ పట్టాలకోసం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

నరసాపురం టౌన్: ఎన్నో ఏళ్లుగా కాల్వ పక్కన నివాసం ఉంటున్న తమకు ఇళ్ళ పట్టాలు ఇప్పించాలంటూ సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద పాలకోడేరు మండలం ఏఎస్‌ఆర్‌నగర్‌కు చెందిన కొందరు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 1986 వరదల సమయంలో తామంతా కాల్వ పక్కనే నివాసాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. అయితే ఏళ్లు గడుస్తున్నా... ప్రభుత్వాలు మారినా తమకు మాత్రం పట్టాలు ఇవ్వడం లేదన్నారు. దీని వల్ల గుడిసెల్లోనే బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామన్నారు. ఇదిగో.. ఇస్తామంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీకి అందించారు. దీన్ని పరిశీలించిన సబ్‌కలెక్టర్ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



మీకోసంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డికి సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

మీ-కోసంలో సమస్యలపై వినతి పత్రం

ఆకివీడు : గ్రామంలో సమస్యలు పేరుకుని ఉన్నాయని బీజేపీ మండల ప్రతినిధి నేరెళ్ళ పెదబాబు సోమవారం ఆకవీడులో జరిగిన మీ కోసంలో తహసీల్దార్ వి.నాగార్జునరెడ్డి, ఈవోపీఆర్డీ నరసింహరాజు, ఆర్‌అండ్ బీ ఏఈ వర్మలకు వినతిపత్రం అందజేశారు. రహదార్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని, డ్రెయిన్లు ఆక్రమణలకు గురై, పూడుకుపోయి పారుదల లేక చిన్నపాటి వర్షాలకు పొంగి పొర్లుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు, మంచినీటి చెరువుల్లో నీరు పూర్తిగా కలుషితమవడంతో పాటు పైపులైన్‌లు లీకుల కారణంగా మురుగునీరు కలిసి పంచాయతీ కుళాయిల ద్వారా సరఫరా అవుతుండడంతో ప్రజలు ఆ నీటిని తాగడం వలన అతిసార, టైఫాయిడ్, చర్మవ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఎక్కడ చూసినా చెత్తా, దుమ్ము, ధూళి, పందులు సంచారంతో పాటు దోమలు-ఈగలు-క్రిమికీటాకాలు పెచ్చరిల్లడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పెదబాబు, పట్టణ అధ్యక్షుడు యర్రా రఘు, మోరా రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలన కోరారు.

న్యాయపోరాటం చేయండి.. అండగా ఉంటా..

- **గరగపర్రు దళితులను పరామర్శించిన తిరుపతి ఎంపీ, వైసీపీ నేత వరప్రసాద్**



గరగపర్రులో దళితులతో మాట్లాడుతున్న ఎంపీ ప్రసాద్

పాలకోడేరు : పశ్చిమగోదావరి జిల్లా గరగపర్రు గ్రామంలో ఎదురైన సమస్యల పై దళితులు న్యాయ పోరాటం చేయాలని, అందుకు తాను అండగా ఉంటానని ఎవరూ అధైర్యపడవలసిన అవసరం లేదని తిరుపతి ఎంపీ, వైసీపీ నేత వెలగపల్లి వరప్రసాద్ అన్నారు. గరగపర్రు గ్రామంలో సామాజిక బహిష్కరణకు గురైన దళితులు సమస్యల పరిష్కారానికై రిలే నిరాహార దీక్షలను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ ఎంపీ వెలగపల్లి వరప్రసాద్, పార్టీ నాయకులు నక్కా రాజ్‌గోపాల్, గౌతమ్ తదితరులు వారిని పరామర్శించారు. ఎంపీ వరప్రసాద్ దళితులతో మాట్లాడుతూ డిమాండ్ల పరిష్కారానికై ఇలా ఎంతకాలం కష్టపడినా ప్రభుత్వం పట్టించుకోదని, కోర్టును ఆశ్రయించి న్యాయం పొందాలని తాను అండగా ఉంటానని గ్రామంలోని దళితులకు సూచించారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దుర్భాషలాడారు...

- **ఆకివీడు ఉపసర్పంచ్ షేక్ హుస్సేన్**

ఆకివీడు : ప్రజా సమస్యలపై సర్పంచ్ గణపతిని ప్రశ్నిస్తే తనను దుర్భాషలాడారని ఆకివీడు ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. స్థానిక శివాలయం స్కూల్ దగ్గర చెట్టు పడిపోయేలా ఉందని, విద్యార్థులు-ప్రజలు ప్రమాదం బారిన పడతారని కార్యదర్శి, సర్పంచ్‌కు తెలియజేసినా పట్టించుకోలేదన్నారు. ఉప సర్పంచ్‌గా ప్రజా సమస్యలు నిలతీయకూడదా అని ప్రశ్నించారు. నిలదీస్తే తమపై దుర్భాషలాడడమే కాకుండా తనను పదవి నుంచి తొలగించాలని పాలకవర్గంతో తీర్మానం చేయించడం హాస్యాస్పదమన్నారు. గ్రామంలోని ఇరవై వార్డులో తాగునీరు, శానిటేషన్, డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, ఇళ్ళ నిర్మాణాల ప్లాన్‌లపై అవకతవకలు గురించి ప్రశిస్తే తమపై ఇటువంటి నిందలు వేయడం దుర్మార్గమన్నారు. తాను రాజకీయాలు-కుల మతాలకు అతీతంగా పనిచేస్తున్నాను కాబట్టే ప్రజలు నాలుగైదు సార్లు బోర్డు సభ్యుడుగా గెలిపించారన్నారు. త్వరలో గ్రామంలోని సమస్యలపై శాసనసభ్యుడిను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోరా జ్యోతి, అంబటి రమేష్, పంచాయతీ బోర్డు సభ్యురాలు సాయమ్మ, కేశిరెడ్డి మురళి, జగ్గురోతు విజయ్, కోటేశ్వరబాబు, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు. దీనిపై సర్పంచ్ గొంట్లా గణపతిని ప్రశ్నించగా ఉప సర్పంచ్‌గా హుస్సేన్ ఎన్నడూ గ్రామంలో నిర్మాణాత్మక పాత్ర పోషించలేదన్నారు.

బాకీ అడిగినందుకు దౌర్జన్యం

ఆకివీడు: బాకీ చెల్లించమని అడిగినందుకు దుకాణం డోర్ గ్లాస్ ధ్వంసం చేసిన ఘటనపై ఆకివీడు పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లోని జాతీయరహదారికి అనుకుని ఉన్న ఓ వస్త్ర దుకాణానికి చెందిన యజమాని అలీమ్‌కి కేశిరెడ్డి చిన్ని అనే వ్యక్తి కొంత సొమ్ము బాకీ ఉన్నాడు. సోమవారం వస్త్ర దుకాణం పక్కనున్న మరో షాపు వద్దకు వచ్చిన నానిని.. అలీమ్ బాకీ చెల్లించమని అడిగాడు. దీంతో.. ఎక్కడపడితే అక్కడ సొమ్ము అడుగుతావా అంటూ నానీ వస్త్ర దుకాణంలోకి చొరబడి తనను తీవ్ర దుర్భాషలాడి డోర్ గ్లాస్ ధ్వంసం చేశాడని అలీమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నష్టం రూ.25వేలు పైనే ఉంటుందని తెలిపాడు. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న చవితి ఉత్సవాలు

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కైకరం ఆరుగుళ్ల సెంటర్‌లో మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం గ్రామ ఉపసర్పంచ్ యెగ్గినసీతారామ్‌కుమార్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. నారాయణపురం వర్తకసంఘం అధ్యక్షులు అడపా శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామివారికి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. ఉంగుటూరులో కోనేరుపేట వినాయకచవితి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ఊరేగింపు నిర్వహించారు.



మొయ్యేరులో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎంపీపీ లక్ష్మీ



భీమడోలు జంక్షన్‌లో స్వీట్లు పంచుతున్న టీడీపీ నాయకులు



గణపవరంలో విజయోత్సవ ర్యాలీ

నంద్యాలలో విజయాన్ని హర్షిస్తూ టీడీపీ నేతల సంబరాలు

గణపవరం: నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రకమైందని ఎంపీపీ భీమవరపులక్ష్మీ అన్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడం పట్ల గణపవరం మండలంలో ఆపార్టీ కార్యకర్తలు, నేతలు సంబరాలు జరుపుకున్నారు. మొయ్యేరులో ఎంపీపీ భీమవరపులక్ష్మీ సంబరాల్లో పాల్గొన్నారు. కార్యకర్తలు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు, సర్పంచ్ ఇంటూరి చంద్రమోహన్‌రావు, సొసైటీ అధ్యక్షులు ఇంటూరి పాపారావు చౌదరి, గ్రామ టీడీపీ అధక్షులు కానుమిల్లి వెంకటేశ్వరరావు (చంటి), టీడీపీ రాష్ట్ర బీసీ నాయకులు భీమవరపు ఏసురాజు, ఈదర వెంకట్రావు, జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నంద్యాల తీర్పు ప్రతిపక్షనేతకు కనువిప్పు అని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నంద్యాల మదన్‌మోహన్‌లచ్చిరాజు అన్నారు. నంద్యాల గెలుపుతో గణపవరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్పులతో పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు దండువెంకట్రామరాజు (రాము), మండల పరిషత్ ఉపాధ్యక్షులు సరిపల్లె శ్రీనివాసరాజు, టీడీపీ మండల ప్రచారకార్యదర్శి తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు. అప్పన్నపేట, చిలకంపాడులో కూడా ర్యాలీలు నిర్వహించారు.

నిడమర్రు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషిపై నమ్మకంతో నంద్యాల ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని మండల టీడీపీ అధ్యక్షులు అంబళ్ళ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నిడమర్రు సెంటర్‌లో మండల తెలుగుదేశంపార్టీ నాయకులు నంద్యాలలో టీడీపీ విజయంపై హర్షం వ్యక్తంచేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులు స్వీట్లు పంపిణీ చేశారు. పెదనింద్రకొలనులో జరిగిన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు వంగా రఘు విజయోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల కార్యదర్శి ముత్యాలస్వామి, ఏఎంసీ డైరెక్టర్ ఎస్.రంగారావు, నౌడు రాంబాబు, టి.భాస్కరరావు, పోసింశెట్టిరాంమూర్తి, గఫర్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

భీమడోలు :
నంద్యాల ఉప ఎన్నిక విజయం పట్ల మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భీమడోలులోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భీమడోలు జంక్షన్‌కు ర్యాలీగా తరలివచ్చి స్వీట్లు పంచుకున్నారు. ఇదే ఉత్సాహంతో 2019 ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయాన్ని కైవసం చేసుకుంటుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాముతులసమ్మ, ఏఎంసి చైర్మన్ పుల్లయ్యనాయుడు, జడ్పీటీసీ కరణం పెద్దిరాజు, గన్ని నాగగోపాలరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

పబ్లిక్ సర్వెంట్



15 నిమిషాల్లో ఈ-పాస్ పట్టాదారు పుస్తకం

దశక వంశీ, తహసీల్దార్

దరఖాస్తుదారులు భూమి వెబ్‌ల్యాండ్‌లో మ్యుటేషన్ ద్వారా పూర్వమే నమోదై ఉంటే పట్టాదారు బయోమెట్రిక్ ద్వారా హాజరు వేసి పట్టాదారుపాస్‌పుస్తకం 15నిమిషాల్లో పొందవచ్చు. వెబ్‌ల్యాండ్‌లో పట్టాదారు పేరు నమోదుకాకపోతే మీసేవలో సంబంధిత డాక్యుమెంట్లు, లింకు డాక్యుమెంట్లు మ్యుటేషన్ ఈపాస్ పుస్తకం దరఖాస్తుచేసుకున్నట్లైతే 30రోజుల్లో పాస్‌పుస్తకం పొందగలరు.

● గణపవరం

ఉపాధి ఇంటర్వ్యూలు

నిడమర్రు: నిడమర్రు మండలపరిషత్ కార్యాలయంలో స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు కొనసాగుతున్నాయి. సోమవారం గణపవరం స్టేట్‌బ్యాంక్‌ఆఫ్‌ఇండియా మంజూరు చేయబడిన యూనిట్‌లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు సుమారు 100 మంది హాజరై తమ రికార్డులు, ప్రాజెక్టు రిపోర్టులు అధికారులకు సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మలమాణిక్యాలరావు, జడ్పీటీసీ దివాకరరావు పాల్గొన్నారు.





భువనపల్లి, పెదనింద్రకొలనుల్లో పూజలందుకుంటున్న గణపతులు



భీమడోలు గణపతి సెంటర్‌లో భజనలు చేస్తున్న సత్యసాయి భక్తబృందం

నాలుగవ రోజుకు గణపతి నవరాత్రుల పూజలు

నిడమర్రు: మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గ్రామంలో వర్షాన్ని సైతం లెక్కజేయకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతీ గ్రామంలో ఉదయం పూట దంపతులు స్వామివారికి విశిష్టపూజలు చేస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. భువనపల్లి పెద్దవీధిలో ఆరు అడుగుల మట్టివినాయకుడి విగ్రహం అందరిని ఆకట్టుకుంటున్నది. పర్యావరణపరిరక్షణలో భాగంగా మట్టివినాయకుడిని రూపొందించినట్లు కమిటీసభ్యులు చెబుతున్నారు. చానమిల్లి గ్రామంలో గణపతి ఉత్సవాల సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. నిడమర్రు, భువనపల్లి గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు.

భీమడోలు : మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు 4వ రోజుకు చేరుకున్నాయి. పూళ్ళ గ్రామం గణపతి ఆలయంలో సర్పంచ్ నోచర్ల సుజాత శ్రీనివాసు పూజలు నిర్వహించారు. భీమడోలు గణపతి సెంటర్‌లో శ్రీమన్మహాగణపతికి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సత్యసాయి సేవాసమితి ఆలయ ప్రాంగణంలో భజనలు నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగిన భజన కార్యక్రమంలో సత్యసాయి సమితి జిల్లా అధ్యక్షుడు కె.శశి, సబ్‌జోన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, యలమర్తి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. భీమడోలు సెంటర్‌లో శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేస్తున్నారు.



మొయ్యేరులో మొక్కలునాటుతున్న జనసేన కార్యకర్తలు

మొక్కలు నాటిన జనసేన

గణపవరం: కాలుష్యరహిత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని జనసేన కార్యకర్తలు అన్నారు. జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా సోమవారం మొయ్యేరులో జనసేనకార్యకర్తలు మొక్కలు నాటారు.

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	ఆనందో బ్రహ్మ
కుమారి	అర్జున్

భీమడోలు :

శ్రీనివాస	జయ జానకి నాయక

గ్లాసులు, ప్లేట్‌లు పంపిణీ

నిడమర్రు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సేవలు అందించడంలో లయన్స్‌క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని లయన్స్‌క్లబ్‌ఆఫ్ గణపవరం అధ్యక్షులు కిలారి రవి అన్నారు. సోమవారం భువనపల్లి శివారు సత్యనారాయణపురం అంగన్‌వాడీకేంద్రంలో రూ.5వేలు విలువ చేసే ప్లేట్లు, గ్లాసులు, వాటర్‌డ్రమ్ములను పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ రీజియన్ చైర్మన్ వెల్లంకి నరేష్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ గణపవరం ప్రభుత్వపాఠశాలల్లో సౌకర్యాలు కలగజేస్తోందని, ప్రతీనెల వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు రావూరి నాగరాజు, రామకృష్ణ, నారాయణ, బాలాజీ, వి.సత్యనారాయణ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీకేంద్రంలో ప్లేట్‌లు, గ్లాసులు అందిస్తున్న లయన్స్ సభ్యులు



కాకర్లమూడిలో గాలికుంటువ్యాధికి టీకాలు వేస్తున్నదృశ్యం

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం బొమ్మిడి పశువైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలతో పాటు పలు వ్యాధుల టీకాలను వేశారు. ఈసందర్భంగా 220 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్లు జూనియర్ వెటర్నరీ అధికారి చిన్నబాబురావు తెలిపారు.

మునమర్రులో కొటాలపర్రును కలపరూ..!

పెనుగొండ : సోమరాజుచెరువు కొంత కొటాలపర్రులో, మరికొంత మునమర్రులో ఉందని, పరిపాలనా సౌలభ్యం కోసం మునమర్రు పంచాయతీలో సోమరాజు చెరువును విలీనం చేయాలని సోమరాజు చెరువుకు చెందిన దంపన బోయిన బాలకృష్ణ మీకోసంలో అధికారులకు దరఖాస్తు అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో తొమ్మిది దరఖాస్తులు అందాయని మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ శింగంశెట్టి రమేష్ తెలిపారు. పెనుగొండ పంచాయతీ అత్యవసర సమావేశం నిర్వహించాలని కందికట్ల మోహన రావు దరఖాస్తు చేశారు. ఇంటి స్థలం కోసం మూడు, రేషన్ కార్డు కోసం రెండు, వృద్ధాప్య పెన్షన్ కోసం రెండు దరఖాస్తులు అందాయి.

ఎనీ టైం నో మనీ

● అలంకారప్రాయంగా ఏటీఎంలు ● ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు

ఆచంట: కేంద్ర ప్రభుత్వం పాత పెద్ద నోట్లు రద్దు చేసి దాదాపు తొమ్మిది నెలలు గడుస్తున్నా నేటికీ ఖాతాదారులు నగదు కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తూనే ఉన్నారు. ఇప్పటికీ బ్యాం కులు పూర్తిస్థాయిలో నగదు పంపిణీ చేయని కారణంగా ఖాతాదారుడు నేటికీ కరెన్సీ కష్టాలు పడుతున్నాడు. చాలా బ్యాంకులు రూ.5 వేలు నుంచి రూ.10వేలు మధ్య నగదు ఇస్తుండటంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. నోట్లు రద్దు కాక ముందు ఖాతాదారులు డబ్బును బ్యాంకుల్లో డిపాజిట్ చేసేవారు. అనంతరం నగదు కోసం ఇబ్బందులు చూసిన ప్రజలు డిపాజిట్ చేయ డమే మానేశారు. బ్యాంకుల్లో పూర్తిస్థాయిలో నగదు లేకపోవడం, ఏటీఎంలలో నగదు పెట్టకపోవడంతో అవి ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయి. ఎప్పుడు చూసినా ఏటీఎం షెట్టర్లు దించేసి ఉంటున్నాయి. కనీసం ఎంతో కొంత నగదు ఏటీఎంలో పెడితే ఖాతాదారులకు ఇబ్బందులు ఉండవని పలువురు కోరుతున్నారు.



ఆచంటలో మూతపడ్డ ఏటీఎం

పబ్లిక్ సర్వెంట్



స్వయం సోపానం ఇంటర్వ్యూలు పూర్తి కావచ్చాయి

బొలిశెట్టి రాంప్రసాద్, ఎంపీడీవో, పెనుమంత్ర మండలం

మండలంలో స్వయం ఉపాధి సోపానం పథకంలో 2017-18 సంవత్సరానికి వివిధ కార్పొరేషన్లు మంజూరు చేసే రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు పూర్తి కావచ్చాయి. తొమ్మిది బ్యాంకుల పరిధిలో ఇంటర్యూలు పూర్తి కాగా పొలమూరు గ్రామీణ బ్యాంకు పరిధిలో దరఖాస్తుదారులకు ఈ నెల 30న ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. ఇంటర్వ్యూలు నిర్వహించే రోజునే లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేస్తాం. గ్రామాలలో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

● పెనుగొండ

అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలు

మార్టేరు (పెనుమంత్ర): నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంపై టీడీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాలుస్తూ తెలుగుదేశం జెండాలతో నినాదాలు చేస్తూ చిందులు వేశారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంచారు. పెనుగొండ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, తేతలి బులిరెడ్డి, టి.రాజారెడ్డి జి.నాగేశ్వరరావు, యస్.బాలాజీ రెడ్డి వీరారెడ్డి, భాస్కరరావు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

వేమవరం(ఆచంట): నంద్యాల విజయం సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల మండలంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు చేసుకున్నారు. మండలంలోని ఎ.వేమవరంలో సోమవారం టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు జిందాబాద్, తెలుగుదేశం జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బేసే కోట సత్యనారాయణ(బీకే), దొంగ నాగార్జున, రుద్రాక్షుల నాగరాజు, నెక్కంటి సత్తిబాబు, గెద్దాడ మంగారావు, గుడాల శ్రీను, కోరం సాల్మన్ రాజు, రమేష్, బొబ్బా చినగోపాలకృష్ణ, అందే గంగాధరుడు, వీరమల్లు భాస్కరరావు, గెద్దాడ శ్రీను పాల్గొన్నారు.


ఆచంట వేమవరంలో సంబరాలు చేసుకుంటున్న నాయకులు

పెనుగొండ : నంద్యాల గెలుపు తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్సాహానిచ్చింది. ప్రచారంలో మంత్రి పితాని సత్యనారాయణ చేసిన కృషి ఫలించిందని, ఇక కాకినాడలో సైతం దేశం గెలుపు ఖాయమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల చినపుల్లారావు, జడ్పీటీసీ రొంగల రవికుమార్ ఆనందం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల సమరంలో చంద్రబాబుకు ఎదురు లేదని వారు అన్నారు. పెనుగొండ, వడలి, సిద్ధాంతం, నడుపూడి గ్రామాల్లో టీడీపీ శ్రేణుల్లో ఆనందపు జల్లులు కురిశాయి. కార్యక్రమాల్లో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేతా సత్యనారాయణ, మండల కమిటీ అధ్యక్షుడు వెలిచేటి బాబూ రాజేంద్రప్రసాద్, గుత్తుల లోకేశ్వరరావు, సర్పంచ్ పీతల మంజుల, ఎంపీటీసీల ఛాంబర్ అధ్యక్షుడు పోడూరి సత్యనారాయణ, మన్నే లక్ష్మీనారాయణ చౌదరి, చలుమూరి చంద్రశేఖర్, ఉప్పలపాటి చంటి, కోరాడ నాగభద్రం, కొల్లి పెదబాబు, మండ ప్రసాద్, గణపతినీడి బుల్లియ్య, గణపతినీడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పోడూరు : చంద్రబాబు సమర్థతకు నంద్యాల ప్రజలు పట్టం కట్టారని పోడూరు జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు అన్నారు. వేడంగి గ్రామంలో సోమవారం నంద్యాలలో టీడీపీ గెలుపుపై తన ఆనందాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నంద్యాల గెలుపు వైఎస్సార్ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుని అసభ్యకరంగా మాట్లాడిన జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.

శ్రీవల్లిదేవి సేవలు మరువలేనివి

ఆచంట: సిద్ధాంతం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తమ్మినీడి ప్రసాద్ సతీమణి మాజీ వైస్ ఎంపీపీ శ్రీవల్లిదేవి ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రుద్రదరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్), సీపీఐ రాష్ట్ర నాయ కుడు నెక్కంటి సుబ్బారావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకా ప్రభాకర్, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాస్, జడ్పీటీసీ బండి రామారావు, ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్ బాబు, బీరా నర్సింహామూర్తి, ఆచంట, పెనుమంత్ర, పెనుగొండ మండల టీడీపీ అధ్యక్షుడు కేతా మీరయ్య, తమనంపూడి శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో ఎంకె.ప్రసన్న, బ్యాంక్ అధికారులు

మద్యం షాపు ఏర్పాటు చేయొద్దు

పెనుమంత్ర: మండలంలోని పొలమూరులో కేపీఆర్ వర్మ కాలనీలో కృష్ణంరాజు పాక వెనుక స్థలం వద్ద బ్రాందీ షాపు ఏర్పాటు చేయడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ కాలనీలో నివసించే వారంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యవసాయ కూలీలని, ఇక్కడ బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం వలన కాలనీలో కుటుంబాల ఆర్థిక పరిస్థితి దిగజారుతుందన్నారు. ఈ ప్రాంతంలో సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం ఉన్నదని, కాలనీ వద్ద ఉన్న బస్సు షెల్టరుకు కాలేజీలకు వెళ్లడానికి విద్యార్థిని, విద్యార్థులు వస్తుంటారని, బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం వలన వారికి ఇబ్బంది కలుగుతుందన్నారు. కాలనీకి సమీపంలో ఉన్న అట్టల ఫ్యాక్టరీలో పని చేయడానికి వెళ్లే మహిళలు ఇబ్బంది పడవలసి వస్తుందని వారు తెలిపారు. బ్రాందీ షాపు ఏర్పాటు చేస్తున్న ప్రాంతానికి దగ్గర్లో చర్చి ఉన్నదని, అధికారులు వీటన్నింటినీ పరిశీలించి బ్రాందీ షాపు ఏర్పాటును నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్‌కు మీకోసంలో వినతి పత్రం ఇచ్చామని వారు తెలిపారు. సమావేశంలో పాల వెంకటలక్ష్మి, పేర్ని కనకదుర్గ, తాట జ్యోతి, సత్యవతి, సురేఖ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి రుణాలుపై ఇంటర్వ్యూలు

పోడూరు : గుమ్మలూరు ఎస్‌బీఐ పరిధిలోని వద్దిపర్రు, గుమ్మలూరు, రావిపాడు, జిన్నూరు ఇండియన్ బ్యాంక్ పరిధిలో గల జిన్నూరు, వేడంగి గ్రామాల్లోని స్వయం ఉపాధి సోపానం సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం ఎంపీడీవో ఎంకె.ప్రసన్న, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు పెన్మెత్స రామభద్రరాజు పర్యవేక్షణలో ఆయా శాఖల బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఐదు గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్‌లకు సంబంధించి 520 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచులు దాసరి మిస్సమ్మ, ఎన్.సుబ్బరాజు, గెద్దాడ భవాని, వాసా కోటగౌ తమేశ్వరుడు, ఎంపీటీసీ శీలం శ్రీనివాసరావు(వాసు), జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

పెదమల్లం(ఆచంట): మండలంలో పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంఈవో షేక్ సాగన్‌సాహెబ్ కొనియాడారు. పెదమల్లం గ్రామానికి దాత యడ్ల మారియ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం షూస్(బూట్లు)ను పంపిణీ చేశారు. పెదమల్లంలో యూపీ పాఠశాల, పెదమల్లం లంక, మదనవారిపాలెం పాఠశాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు బూట్లు అందజేశారు. యడ్ల మారియ్య విశాఖపట్నంలో ఉద్యోగం చేస్తూ పుట్టిన ఊరును మరచిపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో రెండు సంవత్సరాలు నుంచి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తు న్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాత యడ్ల మారియ్యను ఎంఈవో షేక్ సాగన్‌సాహెబ్, పాఠశాల సిబ్బంది, పలువురు గ్రామస్థులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు


విద్యార్థులకు బూట్లు అందజేస్తున్న ఎంఈవో సాగన్‌సాహెబ్, దాత యడ్ల మారియ్య

నేడు పంచాయతీ అత్యవసర సమావేశం

పెనుగొండ : పెనుగొండ పంచాయతీ అత్యవసర సమావేశాన్ని సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి అధ్యక్షతన మంగళవారం నిర్వహిస్తున్నామని కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం చంద్రరావు విజ్ఞప్తి మేరకు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

పోడూరు మండల పంచాయతీల ఫోన్ నంబర్లు

పోడూరు	08814-257142
కవిటం	08814-257961
పి పోలవరం	08814-233063
కొమ్ముచిక్కాల	08814-233754
వేడంగి	08814-224638
జిన్నూరు	08814-242121
మట్టపర్రు	08814-221265
పెనుమదం	08814-259105
గుమ్మలూరు	08814-250324
రావిపాడు	08814-259124
వద్దిపర్రు	08814 252755
మినిమించిలిపాడు	08814-257176
పండితవిల్లూరు	08819-246268
తూర్పుపాలెం	08819-235705

సినిమా గైడ్

ఆచంట :

కళ్యాణ చక్రవర్తి	లై

వల్లూరు :

విజయకృష్ణ	జయ జానకి నాయక

పెనుగొండ :

వినర్వా	డీజే